ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

3-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 244, పేజీలు : 12 వెల : 6.50



రాజస్థాన్, కేరళ, గుజరాత్‌లో మహిళల ఆయుర్దాయం ఎక్కువ 5వ పేజీ

కొంపముంచిన గూగుల్ మ్యాప్: ఇద్దరు డాక్టర్లు మృతి


# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్



## 'కొవిడ్' వ్యాక్సిన్‌ల పరిశోధనలో విశిష్ట కృషి చేసిన హంగరీ, అమెరికా సైంటిస్టులకు ప్రపంచ పురస్కారం

## కాటలిన్ కరికో, డ్రూవెయిస్‌మన్‌కు నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 2:** వైద్య శాస్త్రంలో విశేష కృషి చేసినందుకు కాటలిన్ కరికో, డ్రూ వెయిస్‌మన్‌ను ఈ యేడాది అత్యంత ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం -2023 వరించింది. న్యూక్లియోసైడ్ బేస్ మాడిఫికేషన్లలో వీరు చేసిన ఆవిష్కరణలు కొవిడ్-19ను ఎదుర్కొనేందుకు సమర్ధవంతమైన ఎంఆర్‌ఎన్ఎ వ్యాక్సిన్ల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినందుకు గాను వీరికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రకటించారు. ఈ మేరకు స్వీడన్‌లోని స్టాక్‌హోంలో ఉన్న కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లోని నోబెల్ బృందం సోమవారం ప్రక టిం చింది. హంగేరికి చెందిన కాటలిన్ కరికో, అమెరికాకు చెంది ≫2



సోమవారం గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద మహాత్మునికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# మాజీ మంత్రి బండారు అరెస్టు

## ముఖ్యమంత్రిని దూషించిన కేసు

**అనకాపల్లి,అక్టోబర్ 2,ప్రభాతవార్త:** మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తిని గుంటూరు పోలీసులు అరెస్టు చేసారు. గాంధీ జయంతి రోజున ఉదయం నుంచి విశాఖపట్నంలో గల పరవాడలో బండారు సత్యనారాయణమూర్తి ఇంటి వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సిఎం వైఎస్‌జగన్మోహనరెడ్డి, మంత్రి రోజాను అసభ్య పదజాలంతో దూషించారనే కేసులో గుంటూరు పోలీసులు బండారును అరెస్టు చేసి రెండు కేసులు నమోదు చేసారు. ఉదయం ఆయన ఇంటికి పోలీసులు చేరుకున్నారనే సమాచారం రాగానే టిడిపి నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని పోలీసులను నిలువరించారు. ఈక్రమంలో ఉదయం నుంచి ఉద్రిక్తలు నెలకొన్నాయి. అంతకుముందు మాజీ ≫2

# ప్రతి కార్మికునికి బీమా



## కార్మిక భద్రతా చర్యలు పాటించని పరిశ్రమలపై కఠిన చర్యలు

## ప్రమాదాల్లో మరణించిన వారికి రూ.50లక్షలు ఇచ్చేట్లుగా పారిశ్రామిక భద్రతా చట్టం: సీఎం జగన్

**విజయవాడ, అక్టోబరు2 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని వివిధ పరిశ్రమల్లో పని చేసే కార్మికులకు పూర్తి స్థాయి భద్రతను కల్పించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వం కార్యచరణలోకి తీసుకుని వచ్చిన కార్మిక భద్రత చట్టం అమలు చేయని ఇండస్ట్రీస్‌పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ నిర్ణయించింది. అనేక సంస్కరణలతో అమలు చేస్తున్న సేఫ్టీ విధానాలను అనుసరించని పరిశ్రమలను సీజ్ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈ నిర్ణయాలను అమలు చేస్తోంది. ఇందుకు వీలుగా ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ప్రతి కార్మికునికి విధిగా బీమా సౌకర్యం కల్పించే దిశలో ఆదేశాలను ప్రభుత్వం జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రతి పరి శ్రమలో సేఫ్టీ మేథడ్స్‌ను అమలు చేస్తోంది. ఇప్పటికే అన్ని పరి శ్రమలో కచ్చితంగా కార్మిక భద్రతా చర్యలు పాటించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత వ్వం కీలకాదేశాలు జారీ చేసింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత వ్వ యంత్రాంగం ఈ చర్యలను చేపట్టింది. ఏపీ సమాచార, ప్రజాసంబంధాల విభాగం నుంచి లభించిన సమాచారాన్ని అనుసరించి కార్మిక సంక్షేమంపై సీఎం జగన్ అధికారులకు పలు సూచనలు చేస్తున్నారు. కార్మిక, పారిశ్రామిక విభాగాలకు చెందిన అధికార యంత్రాంగానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలక మార్గదర్శకాలు జారీ చేసారు. ఈ సందర్భంలో ఆయన రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలపై నిరంతర పర్యవేక్షణను కార్మిక శాఖ చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించిన నివేదికలను జిల్లా కలెక్టర్లు, కార్మిక శాఖలో ఉన్నతాధికారులు రాబట్టుకోవాలన్నారు. అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు. ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు. ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలు ఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ప్రభుత్వ విభాగాలు కొనుగోలు చేసే వస్తుసేవల్లో కనీసం 25శాతం సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల నుంచి కొనుగోలు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసామన్నారు. అందులోను నాలుగు శాతం ఎస్సీ, ఎస్టీ మహిళా యాజమాన్యాలు నిర్వహిస్తున్న సంస్థల నుంచి కొనుగోలు చేస్తామన్నారు. ఇలా చేసిన కొనుగోళ్లకు చెల్లింపులు ఎప్పటికప్పుడు జరుగుతాయని స్పష్టం చేసారు. పరిశ్రమల స్థాపన ద్వారా రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధితో పాటుగా, విస్తారంగా యువ తకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పారిశ్రామికాభివృద్ధి దృక్పథంతోనే విశాఖపట్టణంలో హైఎండ్ ఐటీ స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నూతన పారి శ్రామిక విధానాన్ని ఉపాధి అవకాల కల్పన, ప్రాంతాల నడుమ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణాంశాలను దృష్టిలోఉంచుకుని రూపొందించాలన్నారు. ఇటీవల వివిధ పరిశ్రమల్లో చోటు చేసుకున్న ≫2




సోమవారం న్యూఢిల్లీలో నిరాహారదీక్షలో లోకేష్‌కు సంఘీభావం తెలిపిన ఎంపి రఘురామకృష్ణరాజు, పలువురు ప్రముఖులు

## చంద్రబాబు అరెస్టుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో

# నిరసన దీక్షలు

## న్యూఢిల్లీలో 'సత్యమేవ జయతే' దీక్ష ప్రారంభించిన లోకేష్

## సంఘీభావం ప్రకటించిన ప్రముఖులు

## రాజమండ్రిలో భువనేశ్వరి, హైదరాబాద్‌లో బాలకృష్ణ సతీమణి

## వైఎస్సార్సీ ఎంపి రఘురామ కృష్ణంరాజు సంఘీభావం, దీక్షలో పాల్గొన్న ముఖ్యనేతలు

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి అరెస్ట్‌ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు నిరాహార దీక్షలు నిర్వహించారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలోను, బాలకృష్ణ సతీమణి వసుంధర, ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి, చలసాని చాముండేశ్వరి, నారా రోహిత్ తల్లి ఇందిర, తారకరత్న సతీమణి అలేఖ్యరెడ్డి, కుమార్తె నిష్క, నందమూరి ≫2



రాజమహేంద్రవరంలో నిరసన దీక్షలో పాల్గొన్న నారా భువనేశ్వరి

# గాంధీ స్ఫూర్తితో కదులుతున్న 'జనసేన'



సోమవారం బందరులో మౌనదీక్షలో పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహార్

## ప్రభుత్వ అరాచక విధానాలకు వ్యతిరేకంగా పోరాటం

## బందరులో పవన్ కల్యాణ్ మౌనదీక్ష

**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతి, సహనాలతో ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చుననే మహాత్మగాంధీ స్ఫూర్తితోనే జనసేన ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమిస్తుందని ఆ పార్టీ వ్యవస్థాపకులు పవన్ కల్యాణ్ అన్నారు. తమ పార్టీ పోరాటం ఎప్పుడు వ్యక్తులపై కాదన్నారు. అరాచక విధానాలు, నిరంకుశ వ్యవస్థపై నేరుగా గాంధేయ మార్గంలో పోరాటం చేస్తున్నామన్నారు. వ్యక్తిగతంగా జగన్ అంటే నాకు ద్వేషం లేదు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై అవినీతిపై తాము యుద్ధం చేస్తున్నామన్నారు. జగనే సరిగ్గా ఉంటే, రాష్ట్రంలో అభివృద్ధి సజావుగా జరిగితే తాను రోడ్ల మీద వచ్చేవాడిని కానని స్పష్టం చేసారు. కృష్ణా జిల్లాలో పవన్ కల్యాణ్ వారాహి విజయయాత్ర కొనసాగుతుంది. రెండవ రోజు ఈ యాత్రలో భాగంగా మచిలీపట్టణం సువర్ణ కల్యాణ మండపంలో గాంధీ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెండుగంటల పాటు పవన్ మౌనదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ మచిలీపట్టణం జనసేన ఆధ్వర్యంలో జరుగుతున్న మహాత్ముని జయంతిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పోరాటాల, పౌరుషాల పురిటి గడ్డలో తనకు ఈ ఉత్సవాల్లో పాల్గొనే ఈ అవకాశం దక్కడం సంతోషంగా ఉందన్నారు. జనసేన ప్రభుత్వం వచ్చిన తరువాత మళ్ళీ బందరులో గాంధీజయంతిని జరుపుకుందామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దోపిడీ, అవినీతికి అడ్డుకట్ట వేయాలన్నారు. జగన్‌పై నాకెందుకు వ్యక్తిగత శత్రుత్వం ఉంటుందన్నారు. ఆయన అనుసరిస్తున్న విధానాలను నిలదీస్తున్నానన్నారు. రాజకీయాల్లో అభిప్రాయ బేదాలు ఉండటం సహజమన్నారు. జగన్ మాదిరిగా కేసులు పెట్టి, జైళ్ళకు పంపే ఆలోచన సరికాదన్నారు. జగన్ ఆలోచనా, పాలన నిర్ణయాలను వ్యతిరేకిస్తున్నా అన్నారు. గ్రామ స్వరాజ్యాన్ని జగన్ ప్రభుత్వం చంపేసిందన్నారు.. రాజకీయాల్లో బురద పడుతుందని తెలుసునన్నారు. తాను వాటిని తట్టుకునే దిశలోనే ఆలోచన చేస్తానన్నారు. అటువంటి పరిస్థితులు ఇబ్బంది కలిగించినా, ముందుకు సాగుతానన్నారు. భారతీయ సనాతన ధర్మం చాలా గొప్పది, అన్ని ధర్మాలను, అన్ని మతాలను గుండెల్లో పెట్టుకుంది ఈ నెల అన్నారు. రఘుపతి రాఘవ రాజారామ్, ఈశ్వర్ అల్లా తేరేనామ్ అన్న జాతిపిత గీతంలో మన సంస్కృతి, నమ్మకం, మన ధర్మం స్పష్టంగా ఉన్నాయన్నారు. అన్ని ధర్మాలను కలిపేది సనాతన ధర్మం అన్నారు. శ్రీరాముని పాటను మహాత్మాగాంధీ మార్చి ఈశ్వర్ అల్లాతేరేనామ్ ≫2

## చంద్రబాబు అరెస్టుకు నిరసన

# హైదరాబాద్‌లో ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల దీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** టిడిపి అధినేత చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్ట్ చేశారంటూ హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్‌లో ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ఎన్టీఆర్ కుమార్తె గారపాటి లోకేశ్వరి, నందమూరి బాలకృష్ణ సతీమణి వసుంధర, గారపాటి శ్రీనివాస్, చలసాని చాముండేశ్వరి, నారా రోహిత్ తల్లి ఇందిర, తారకరత్న సతీమణి అలేఖ్యరెడ్డి, నందమూరి జయశ్రీ, సుధ, శిల్ప, దీక్షిత, రాహుల్, తారకరత్న కుమార్తె నిష్క తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో పాటు ఇతర ముఖ్యనేతలు, కార్యకర్తలు దీక్షకు కూర్చున్నారు. సాయంత్రం 5 గంటల వరకు టిడిపి నేతల దీక్ష కొనసాగనుంది. మరోవైపు ఎన్టీఆర్ ఘాట్‌లో ≫2

# మహాత్ముని స్ఫూర్తితో పల్లెల సమగ్రాభివృద్ధి

## గాంధీజీ ఆశించిన గ్రామ స్వరాజ్యాన్ని అమలు చేస్తున్నాం, శాస్త్రీజీ ఆశించినరీతిలో వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నాం: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబర్2, ప్రభాతవార్త ప్రతినిధి :** జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తితో రాష్ట్రంలో సమగ్ర గ్రామీణాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. గ్రామాల్లో నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందుబాటులోకకి తీసుకుని వచ్చామన్నారు. పల్లెలో ప్రతి సౌకర్యం ఇప్పుడు అందుబాటులోకి వచ్చిందన్నారు. విద్యా, వైద్యరంగాల్లో పల్లెలుకు మంచి సదుపాయాలు కల్పించామన్నారు. ఎటువంటి సంక్లిష్టమైన పరిస్థితులైనా శాంతియుతంగా, సహనంతో పరిష్కరించుకునే శక్తిని మనకు మహాత్మాగాంధీ అందించారని వ్యాఖ్యానించారు. ప్రజలంతా అభ్యున్నతి సాధించినప్పుడే మంచి సమాజ నిర్మాణం జరుగుతుందనే సందేశమిచ్చారన్నారు. మాటలకన్నా చేతలు ముఖ్యమన్న మహాత్ముని స్ఫూర్తితో ప్రజలంతా ముందుకు నడవాలనా న్నరు. జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహాదూర్ శాస్త్రిల జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహనరెడ్డి సోమవారం ఆయన క్యాంపు కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ గాంధీ కలలను సాకారం చేసే రీతిలో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ ఆశించిన గ్రామీణ స్వరాజ్యస్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. దేశ, జాతీయ ఆర్థిక పరిపుష్టికి వ్యవసాయరంగం దోహదం చేస్తుందన్నారు. ఆ వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే రైతు క్షేమంగా ఉండాలని దివంగత ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రి ఆశించారన్నారు, ఆయనను ఆదర్శంగా తీసుకుని వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా కేంద్రాలు వ్యవసాయరంగంలో సంస్కరణలకు నాంది పలికాయన్నారు. ఆయన ఇచ్చిన నినాదం జైకిసాన్, జైజవాన్ చెవుల్లో మారుగాంధీజీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తీసుకు వచ్చామని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఏర్పాటు చేసిన గ్రామసచివాలయ వ్యవస్థ, గ్రామ/వార్డు వాలంటరీ వ్యవస్థ అనుహ్య పాలనా మార్పులు తీసుకుని వచ్చిందన్నారు. వాలంటీర్ల వ్యవస్థ స్థాపించి అక్టోబర్ 2, గాంధీజయంతికి నాలుగేళ్ళు పూర్తయిందన్నారు. ప్రతి సచివాలయంలో 10మంది వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు అందుబాటులో ఉంటారన్నారు. సచివాలయాలు ద్వారా పూర్తి పౌరసేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యాలయాల్లో. అర్జీలు అందించిన 72గంటల్లో పూర్తయ్యే 10 సేవలను మొదట ఈ సచివాలయాల ద్వారా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సచివాలయాలను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించిన క్రమంలో అవినీతికి ఆస్కారం లేకుండా ఈ కార్యాలయాల ద్వారా సేవలు అందుతాయని విషయాన్ని అది . కారులు నిరూపిస్తున్నారు. ప్రతి గ్రామంలో, వార్డుల్లో జనభాను అనుసరించి సచివాలయాలను ఏర్పాటు చేయటం జరిగిందని వివరించారు. గ్రామాల రూపే రేఖలు మారుతున్నాయన్నారు. గ్రామాలనుంచి కూడా వర్క్ ఫ్రంను నిర్వహించుకునే అవకాశం తీసుకుని వచ్చామన్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్, ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యక్రమాల పర్యవేక్షకుడు, ఎంఎల్‌సి తలశిల రఘురామ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

## మావోయిస్టు పార్టీకి నిధులు చేరవేస్తున్నారనే ఆరోపణలపై హక్కుల నేతల ఇళ్లలో తనిఖీలు

**హైదరాబాద్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ, ఆ పార్టీ నేతలకు నిధుల చేరవేస్తున్నారనే ఆరోపణలపై తెలుగు రాష్ట్రాలలో పౌరహక్కుల సంఘాల నేతలు, న్యాయవాదులు, మహిళా సంఘాల నేతల ఇళ్లపై జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ) అధికారులు సోమవారం నాడు 60 చోట్ల సోదాలు నిర్వహించారు. సాయుధ పోలీసుల పహారా మధ్య ఈ తనిఖీలు జరగడం ఆయా ప్రాంతాలలో కలకలం రేపాయి. ఇంతకు ముందు ఎపిలో ఓ నర్సును మావోయిస్టు పార్టీలో బలవంతంగా చేర్పించారనే ఆరోపణలపై ఎన్ఐఎ అధికారులు ఏడాదిన్నర క్రితం పలుమార్లు ఎపి, తెలంగాణలో న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మావోయిస్టు పార్టీ మాజీ సభ్యుల ఇళ్లలో సోదాలు జరపడం తెలిసిందే. ఈ సందర్భంగా కొందరిని ఎన్ఐఎ అధికారులు అప్పట్లో అరెస్టు చేశారు. ఆ ఘటనలు మరువక ముందే సోమవారం హైదరాబాద్, వరంగల్, నెల్లూరు, తిరుపతి, గుంటూరు, శ్రీకాకుళం, అనంతపురం, రాజమండ్రి సహా మరికొన్ని ప్రాంతాలలో ఉదయం ఆరుగంటల నుంచి ఎన్ఐఎ అధికారులు సోదాలు చేబట్టారు. హైదరాబాద్‌లో అమరుల బంధుమిత్రుల సంఘం నేత భవాని, న్యాయవాది సురేష్ ఇళ్లలో నాలుగు గంటల పాటు సోదాలు నిర్వహించారు. వరంగల్ లోని హంటర్ రోడ్డులో చైతన్య మహిళా మండలి సభ్యులు, అనిత, శాంతమ్మ ఇళ్లలో తనిఖీలు చేబట్టారు. ఈ సందర్భంగా సాయుధ ≫2

## తెలంగాణలో జనసేన

# 32 చోట్ల బరిలోకి!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్2:** వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేసేందుకు సిద్దమవుతున్నట్లు జనసేన పార్టీ ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణలోని 32 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నట్లు ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్ష నెరవేర్చడమే లక్ష్యంగా మహిళలు, యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేస్తున్నట్లు మహేందర్‌రెడ్డి తెలిపారు. పోటీ విషయమై ఐదురోజుల కిందట తమ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ≫2



మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళి అర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# మెడిసిన్‌లో ఇద్దరికి నోబెల్

న డ్రూ వెయిస్‌మన్.. యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియాలో కలిసి పరిశోధనలు చేశారు. ఈ క్రమంలోనే ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్లను కణాల్లోకి పంపినప్పుడు.. అవి ప్రతిచర్యను అడ్డుకోవడంతోపాటు, శరీరంలోని ప్రొటీన్ ఉత్పత్తిని పెంచుతాయని వీరు తమ పరిశోధనలో గుర్తించారు. దీనిపై 2005లో వీరు ఓ సిద్ధాంత పత్రాన్ని కూడా ప్రచురించారు. అప్పట్లో అది అంతగా గుర్తింపు పొందనప్పటికీ.. కొవిడ్ మహమ్మారి సమయంలో వ్యాక్సిన్ల అభివృద్ధిలో వీరి పరిశోధనలు కీలక పాత్ర పోషించాయి. వీరి పరిశోధనల కారణంగానే 2020 చివరలో రెండు ఎంఆర్ఎన్ఎ వ్యాక్సిన్లకు వైరస్ వ్యాప్తిని నిరోధించడమేకాక.. కోట్లాది మంది ప్రాణాలను కాపాడగలిగాయి అని నోబెల్ బృందం వెల్లడించింది.

వైద్య విభాగంతో మొదలైన నోబెల్ పురస్కారాల ప్రదానం వారంపాటు కొనసాగనుంది. మంగళ వారం భౌతికశాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం విభాగాల్లో గ్రహీతల పేర్లను ప్రకటిస్తారు. శుక్రవారం నాడు 2023 శాంతి బహుమతి, ఈ నెల 9న అర్థశాస్త్రంలో నోబెల్ పురస్కార గ్రహీతల పేర్లను వెల్లడిస్తారు.

**పెరిగిన నగదు బహుమతి:** నోబెల్ పురస్కారాల గ్రహీతలకు ఇచ్చే నగదు బహుమతిని ఈ యేడాది కొంత పెంచారు. గతేడాది గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్ల నగదు అందజేయగా.. ఈసారి దాన్ని 11 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లకు పెంచారు. స్వీడిష్ కరెన్సీ విలువ పడిపోతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ పురస్కారాలను ఏ యేడాది డిసెంబరు 10న గ్రహీతలకు అందజేయనున్నారు. స్వీడన్‌కు చెందిన శాస్త్రవేత్త, ఇంజినీర్, వ్యాపారవేత్తగా పేరుగాంచిన ఆల్‌ఫ్రెడ్ నోబెల్ పేరిట ప్రపంచంలో వివిధ రంగాల్లో విశేష సేవలందించిన వారికి ఈ అవార్డును ప్రదానం చేస్తోన్న విషయం విదితమే. 1896లో ఆల్‌ఫ్రెడ్ నోబెల్ మరణించగా 1901 నుంచి ఆయన ట్రస్ట్ ద్వారా ఈ అవార్డులను యేటా ప్రదానం చేస్తున్నారు.

# ప్రతి కార్మికునికి బీమా

పరిణామాలను అధ్యయనం చేసి ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని అమలుచేయని పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది, ఆయా పరిశ్రమలను మూసివేయాల్సిన సందర్భాలో అక్కడ పనిచేసే కార్మికులకు ప్రత్యామ్నాయం కల్పించే దిశలో ప్రణాళికను రూపొందించాలని నిర్ణయించింది. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు. ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు. కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు. పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సివుందన్నారు. ప్రమాదాల నివారణ, కార్మికులకు భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పలు సంస్కరణలను చేపట్టిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన ప్రభుత్వం ఎంత గుణాత్మకంగా వ్యవహరిస్తోందో, అదే దిశలో కార్మికుల సంక్షేమం, భద్రత కోసం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించాయమన్నారు. ప్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం, థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత, పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి, నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు, ఖనిజాలు, రసాయనాల నిల్వచేసి, తయారు చేసేవి, రక్షణ రంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ, తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుందన్నారు.



సోమవారం లాల్‌బహుదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా లోక్‌సభలోని ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, మల్లిఖార్జున ఖర్గే తదితరులు

# గాంధీ స్ఫూర్తితో కదులుతున్న 'జనసేన'

అని జాతిపిత పాడితే మొత్తం దేశం అంగీకరించిందన్నారు. కులాల కుంపట్లు పెట్టి బాగుపడాలనుకునే వారికి చరిత్ర గట్టి బుద్ధి చెబుతుందన్నారు. బందరులోని ఆంధ్ర జాతీయ కళాశాల స్వరాజ్య నినాదాలు జోరందుకుంటున్న దశలో నిర్మించారన్నారు. జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, విశ్వనాధ సత్యనారాయణ, అడవి బాపిరాజు, నోరీ దత్తాత్రేయుడు, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి అనేకమంది జాతిరత్నాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ కళాశాల ప్రభావితులన్నారు. ఇప్పుడు శిధిలావస్థకకు చేరుకుంటున్న నేషనల్ కాలేజీని అభివృద్ధి చేయాలన్నారు. ఇందుకు అందరి భాగస్వామ్య అవసరం అన్నారు. ప్రభుత్వం ఈ కళాశాలకు పూర్వ ప్రగతిని తీసుకుని వచ్చే దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. బురద నుంచి కమలం ఎలా పూడుతుందో, ఏపీలో ఉన్న కలుషిత రాజకీయాల నుంచి నిస్వార్ధ రాజకీయాలకు చిహ్నంగా జనసేన అనే కమలం రావాలన్నారు. జనసేన ప్రజలకు స్వచ్ఛమైన రాజకీయాలతో ఉపశమనం ఇస్తుందన్నారు. రాష్ట్రంలో హక్కుల కోసం ఉద్యమిస్తే అణచివేయాలని చూస్తున్నారన్నారు. ఆ పరిస్థితి భవిష్యత్తులో ఉండదన్నారు. వచ్చే ఎన్నికలతో అరాచక శక్తులు అంతమవుతాయన్నారు. వచ్చే ఎన్నికల తరువాత రాష్ట్రంలో సీఎం జగన్ ప్రభుత్వం ఉండదన్నారు. మనం అన్ని పరిస్థితులను ఎదుర్కొనే స్థితిలో స్థిరంగా ఉండాలన్నారు. ప్రజలు జనసేన చెప్పింది నమ్ముతున్నారన్నారు. సీఎం జగన్ ప్రభుత్వ అవినీతిమయంగా మారిందన్నారు, మనం ఆయన పార్టీని సునాయాసంగా ఎదుర్కోగలమన్నారు. అయితే పకడ్బందిగా అడుగులు వేయాలన్నారు, పదేళ్ళగా మనం చేస్తున్న రాజకీయ పోరాటాన్ని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మన చిత్తశుద్ధిని నమ్ముతున్నారన్నారు. అధికారం ముఖ్యంగా మనం ఉద్యమించడం లేదు. ప్రజలు అధికారపార్టీ ట్రిక్కులకు, జిమిక్కులకు నష్టపోకుండా ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలు మన వాదన వింటున్నారు. తొలి విడుత వారాహి యాత్ర సార్వత్రిక ఎన్నికల్లో గట్టి ముద్రవేస్తుందన్నారు. వారాహి యాత్ర కోసం పడిన కష్టం వృథా కాదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన అదికార పార్టీ గట్టి ప్రతిఘటనను ఇస్తుందన్నారు.

మనంఎంత బలంగా ముందుకెళ్ళే, రాష్ట్రానికి అంతమేలు జరుగుతుందన్నారు. జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ నాదెండ్ల మనోహర్, జనసేన ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ. మచిలీపట్టణం నియోజకవర్గం ఇన్‌చార్జీ బండిరామకృష్ణ ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండుగంటల పాటు మౌనదీక్ష అనంతరం వారాహి విజయయాత్రను తిరిగి పవన్ కల్యాణ్ కొనసాగించారు. ఆయన నాలుగవ విడుత రెండవ రోజు వారాహి విజయయాత్రకు మంచి స్పందన లభించింది. పలు కూడళ్ళు గ్రామాలో జనసేన, టీడీపీ కార్యకర్తలు ఆయనకు భారీ నీరాజనాలు పలికారు, వీరమహిళలు ఆయనకు హారతులు పట్టారు. ఆయా సభలో ఆయన వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వం అడ్రసు గల్లంతవుతుందన్నారు. టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. వివిధ ప్రజాసంఘాలు, నిరుద్యోగ ఉపాధ్యాయుల నుంచి ఆయన వినతి పత్రాలు స్వీకరించారు.



సోమవారం హైదరాబాద్‌లో నిరసన దీక్షలో పాల్గొన్న ఎన్టీఆర్ కుటుంబ సభ్యులు

# మాజీ మంత్రి బండారు అరెస్టు

మంత్రి బండారుకు 41ఎ, 42బి కింద పోలీసులు నోటీసులు అందజేసారు. సత్యనారాయణమూర్తి తన ఇంటి తలుపులు తెరవలేదు. టిడిపి నేతలు వాగ్వాదానికి దిగడంతో తమకు ఇష్టం వచ్చిన రీతిలో వారిని చెదరగొట్టారు. చివరకు ఇంటి తలుపులు బద్దలుకొట్టి నోటీసులు అందజేసారు. 41ఎ, 41బి సెక్షన్ల కింద నోటీసులు అందజేసినట్టు పోలీసులు వెల్లడించారు.

**బండారుకు నారా లోకేష్ ఫోన్:** ఉద్రిక్త వేళ బండారు సత్యనారాయణమూర్తికి టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేశ్ ఢిల్లీ నుంచి ఫోన్‌చేసారు. ధైర్యంగా ఉండాలని, పోరాటాన్ని కొనసాగించాలని లోకేశ్ ఆయనకు చెప్పారు. అక్రమ కేసులు పెట్టే పోలీసులు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని లోకేశ్ హెచ్చరించారు. వైఎస్ఆర్‌సిపి తొత్తుల్లా వ్యవహరించే ప్రతి అధికారి వివరాలు నమోదు చేయాలని బండారుసత్యనారాయణమూర్తికి లోకేష్ సూచించారు.

# తెలుగు రాష్ట్రాల్లో ఎన్ఐఎ సోదాలు

పోలీసులు వారి ఇళ్ల బయట పహారా కాయగా పరిసర ప్రాంతాలలో ఎవరినీ రానివ్వలేదు. ఇదే సమయంలో ఎన్ఐఎ అధికారులు సోదాల సమయంలో కొన్ని పత్రాలతో పాటు మావోయిస్టు పార్టీకి సంబంధించిన సాహిత్యం, ఇంకొన్ని పత్రాలను జప్తు చేశారు. ఏపిలోని నెల్లూరులోని ఉస్మాన్ సాహెబ్‌పేటలో హక్కుల సంఘం నాయకుడు ఎల్లంకి వెంకటేశ్వర్లు, డాక్టర్ రాజారావు, తిరుపతిలోని క్రాంతి చైతన్య అనే హక్కుల సంఘం నాయకుడు ఇళ్లలో ఎన్ఐఏ అధికారులు తనిఖీలు చేపట్టారు. తిరుపతిలోని పిల్లకూరు మండలంలో కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కావలి బాలయ్య ఇంట్లో కూడా సోదాలు జరిగాయి. గతంలో బాంబు పేలుళ్ల కేసులో బాలయ్య కుమార్తె పద్మ, అల్లుడు శేఖర్ నిందితులుగా వున్నారు. దీంతో పాటు ప్రకాశం జిల్లా చీమకుర్తిలో కుల నిర్మూలన పోరాట సమితి నాయకుడు దుడ్డు వెంకట్రావు, సంత మాగులూరులో ఓరు శ్రీనివాసరావు, రాజమహేంద్రవరంలో బొమ్మూరులో పౌరహక్కుల సంఘం నేత నాజర్, హార్లిక్స్ ఫ్యాక్టరీ ఉద్యోగి కోనాల లాజర్, శ్రీకాకుళం పట్టణంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మిస్కా కృష్ణయ్య ఇంట్లోనూ సోదాలు జరిగాయి. దీంతో పాటు అనంతపురంలో ఉపాధ్యాయుడు శ్రీరాములు ఇంట్లోనూ ఎన్ఐఎ అధికారులు తనిఖీలు చేపట్టారు. గుంటూరు జిల్లా కొండపాటూరులో తమలపాకుల సుబ్బారావు ఇంట్లోనూ సోదాలు జరిగాయి. సోదాల సందర్భంగా ఎన్ఐఎ అధికారులు న్యాయవాదులు, హక్కుల సంఘాల నేతలు, మహిళాసంఘాల నేతల ఇళ్లలో కొన్ని పత్రాలను జప్తు చేశారు. కొందరి వాంగ్మూలం తీసుకున్నట్లు సమాచారం. వీరంతా మావోయిస్టు పార్టీకి అనేక మార్గాలలో నిధులు చేరవేస్తున్నట్లు ఎన్ఐఎ అధికారులకు పత్రాలు లభించాయని తెలిసింది. దీనిపై విస్తృతంగా విచారించిన తరువాత ఈ తనిఖీలు చేబట్టినట్లు సమాచారం. కాగా ఈ తనఖీల తరువాత మరోదఫా సోదాలు వుండే వీలుందని తెలుస్తోంది. రెండవ దఫా తనిఖీల తరువాత కొందరిని అరెస్టుచేసే వీలుందని వార్తలు వినవస్తున్నాయి.

# తెలంగాణలో జనసేన 32 చోట్ల బరిలోకి!

నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి తొమ్మిదేళ్లలో జనసేన పార్టీ తెలంగాణలో అంచెలంచెలుగా ఎదుగుతూ వస్తోందని మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిహెచ్ఎంసీ ఎన్నికల్లో బిజెపికి మద్దతు ప్రకటించి జనసేన పార్టీ తమ బలాన్ని చాటుకుందని తెలిపారు. యితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేశారు. ఏ పార్టీతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశంతో కలిసి వచ్చే ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు పవన్ కళ్యాణ్ ఇటీవలే ప్రకటించారు. అయితే తెలంగాణలో మాత్రం ఒంటిరిగానే పోటీ చేస్తామని పార్టీ తెలంగాణ ఉపాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి వెల్లడించారు. మూడు నెలల ముందు నుంచే 32 నియోజకవర్గాలకు బాధ్యులను నియమించి పార్టీ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న స్థానాలు. జిహెచ్ఎంసీ పరిధిలోని మల్కాజిగిరి, కూకట్‌పల్లి, ఎల్బీనగర్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, సనత్‌నగర్, ఉప్పల్ నియోజకవర్గాలతో పాటు నాగర్‌కర్నూల్, వైరా, ఖమ్మం, మునుగోడు, కొత్తగూడెం, అశ్వారావుపేట, పాలకుర్తి, నర్సంపేట, స్టేషన్‌ఘన్‌పూర్, హుస్నాబాద్, వరంగల్ ఈస్ట్, ఖానాపూర్, మేడ్చల్, పాలేరు, ఇల్లెందు, మధిర నియోజకవర్గాల్లో జనసేన పోటీ చేయనున్నట్లు మహేందర్‌రెడ్డి ప్రకటించారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన అభ్యర్థులను త్వరలోనే ఖరారు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి మార్పులంటే పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సూచిస్తారని తెలిపారు. త్వరలోనే తెలంగాణలో పవన్ కళ్యాణ్ వారాహి యాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆ యాత్ర కృష్ణా జిల్లా అవనిగడ్డలో జరుగుతోంది.

## చంద్రబాబు అరెస్టుకు నిరసన

నందమూరి హరికృష్ణ కుమార్తె సుహాసిని దీక్ష చేపట్టారు. ఆమెతో పాటు కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని ఈ సందర్భంగా కార్యకర్తలు డిమాండ్ చేశారు. 'సైకో పోవాలి... సైకిల్ రావాలి' అంటూ నినాదాలు చేశారు.

## నాబార్డు రుణాల్లో 7వ స్థానంలో తెలంగాణ

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు) రుణాలు తీసుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ 7వ స్థానంలో నిలిచింది. దేశవ్యాప్తంగా రాష్ట్రాల్లో ఏ మేరకు రైతులకు బ్యాంకుల్లో అప్పులు ఉన్నాయో అనే వివరాలను నాబార్డు గణాంకాలు వెల్లడించాయి. ఈ రుణాల్లో ఆంధ్రప్రదేశ్‌ది రెండో స్థానం కాగా, తెలంగాణ 7వ స్థానంలో ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
చవితి ఉ.6.12, కృత్తిక సా.6.03,
వ.ఉ.6.13-7.48, దు.ఉ.8.21-9.09,
2) రా.10.44-11.32
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. ప్రయాణాలు సానుకూల పడతాయి.

**వృషభం :** మీ వ్యూహాలు ఫలిస్తాయి. ఎవరినీ లెక్క చేయకుండా మొండి వైఖరిని అవలంభిస్తారు.

**మిథునం :** గృహావసర ఖర్చులు అధికంగా ఉంటాయి. మీకు దక్కిన అధికారపత్రం ద్వారా లాభపడతారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**సింహం :** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. విదేశీ అవకాశాలు కలిసి వస్తాయి.

**కన్య :** మీ పై వచ్చిన నిందల బరువును దించుకోగలుగుతారు. ధనాదాయ మార్గాలు కలిసివస్తాయి.

**తుల :** సంఘంలో మీ స్థాయి గౌరవం పెంపొందుతాయి. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

**వృశ్చికం :** మనస్సును కదిల్చి వేసే విధంగా కొన్ని సంఘటనలు చోటు చేసుకుంటాయి.

**ధనుస్సు :** వృత్తి, ఉద్యోగ వ్యాపారాలలో అధిక శ్రమను కలిగి ఉంటారు. వస్తులాభం.

**మకరం :** పెద్దగా అనుభవం లేని అంశాలపట్ల ఈ రోజు దృష్టిని సారిస్తారు. ధనలాభ సూచన.

**కుంభం :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మీనం :** సర్వసాధారణమైన విషయాలకు భావోద్వేగం కలిగి ఉంటారు. పొదుపు అవసరం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చంద్రబాబు అరెస్టుపై రెండు తెలుగు రాష్ట్రాల్లో నిరసన దీక్షలు

జయశ్రీ, సుధ శిల్ప, పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తదితరులు నిరాహార దీక్ష చేపట్టారు. తెదేపా జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ దేశ రాజధాని ఢిల్లీలో సోమవారం నిరాహారదీక్ష చేపట్టారు. న్యూఢిల్లీలోని లోథి రోడ్డులో ఏర్పాటుచేసిన శిబిరం వద్ద సోమవారం ఉదయం మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన లోకేష్ 'సత్యమేవ జయతే' పేరుతో దీక్ష ప్రారంభించారు.. ఎపి నుంచి తరలివచ్చి నాయకులు, కార్యకర్తలు సేవ్ డెమొక్రసీ, సేవ్‌ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలతోహోరెత్తించారు. లోకేష్ చేపట్టిన దీక్షకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి, ఆంధ్రప్రదేశ్ మేధావుల సంఘం నాయకుడు చలసాని శ్రీనివాస్, పామర్రు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సిపి నాయకుడు డివై దాస్, వివిధ రంగాల ప్రముఖులు సంఘీభావం తెలిపారు.. ఢిల్లీలో నివసిస్తున్న తెలుగు ప్రజలు, మహిళలు, యువత పెద్దఎత్తున నిరశన దీక్షలో పాల్గొనాననరు.. హిందూ, ముస్లీం, సంఘాల పెద్దలు, ఢిల్లీ తెలుగు పాస్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు దీక్షా శిబిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి సంఘీభావం తెలిపార. లోకేష్‌కు మద్దతుగా దీక్షలో ఎంపిలు కనకమేడల రవీంద్రకుమార్, కేశినేని నాని, రామ్మోహన్‌నాయుడు, రఘురామకృష్ణరాజు, మాజీఎంపి కంభంపాటి రామ్మోహన్‌రావు, మాజీ మంత్రి కోండ్రు మురళీ, మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, పార్టీ ముఖ్యనేతలు దామచర్ల సత్య, ముళ్లపూడి బాపిరాజు, దూండీ రాజేష్, భూమా జగత్ విఖ్యాతరెడ్డి, కురుబ సవిత, బ్రహ్మం చౌదరి, మన్నె శివనాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. వైసీపీ ఎంపి రఘురామకృష్ణంరాజు లోకేష్ నిరాహారదీక్షకు మద్దతు పలికారు. న్యూఢిల్లీలో నిరాహారదీక్షను విరమించిన తరువాత నారాలోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన సాగుతోందని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. స్కిల్ డెవలప్‌మెంటు వ్యవస్థను ప్రవేశపెట్టి లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపినందుకు చంద్రబాబునాయుడిని అన్యాయంగా జగన్‌మోహన్‌రెడ్డి అరెస్ట్ చేసి జైలుకు పంపించారని అన్నారు. ఎపిలో సైకోలా వ్యహరిస్తున్న జగన్ ఫ్యాక్షన్ పాలన సాగిస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని కాలరాసి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. 45ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవతంలో ఏ తప్పూచేయని చంద్రబాబును అక్రమ కేసులో ఇరికించి 23 రోజులుగా జైలులో నిర్బంధించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితులు ఎమర్జెన్సీని తలపిస్తున్నాయని, జగన్ ప్రభుత్వ అరాచకపాలనకు నిరసనగా దీక్ష చేపట్టినట్టు తెలిపారు.

చంద్రబాబునాయుడు అహర్నిశలు శ్రమిస్తే ఏపీకి పెట్టుబడులు వచ్చాయని. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిశ్రమలు తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమీ లేని కేసులో చంద్రబాబుపై దొంగకేసులు పెట్టి జైలుకు పంపించారని అన్నారు. అరెస్ట్ నిరసనగా మోతమోగిద్దాం కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పార్టీ సానుభూతిపరులు, ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అమ్మ భువనేశ్వరి ఇచ్చిన పిలుపుమేరకు దీక్షలు చేశామని, దీనికి రెండు రాష్ట్రాలతో పాటు వివిధ ప్రాంతాల్లో దీక్షా శిబిరాలు విజయవంతంగా జరిగాయని అన్నారు. తనపై మూడు కేసులు నమోదు చేశారని, కొందరు వైసీపీ మంత్రులు తనను జైలుకు పంపిస్తామని చెబుతున్నారని చెప్పారు. ఎన్ని కేసులు పెట్టినా తగేది లేదని, పోరాటం సాగిస్తామని ఆయన అన్నారు.



సోమవారం మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలవద్ద పూలు చల్లి నివాళులర్పిస్తున్న జనసేన అధినేత పవన్‌కళ్యాణ్



సోమవారం అమృత్‌సర్‌లోని స్వర్ణాలయంలో సేవలో భాగంగా పాత్రలను శుభ్రపరుస్తున్న రాహుల్

## స్వర్ణదేవాలయంలో పాత్రలను శుభ్రం చేసిన రాహుల్‌గాంధీ

**అమృత్‌సర్, అక్టోబర్ 2:** సిక్కుల పవిత్ర క్షేత్రమైన పంజాబ్ అమృత్‌సర్‌లోని స్వర్ణదేవాలయాన్ని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపి రాహుల్‌గాంధీ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అక్కడ అకల్ టక్త్‌ను సందర్శించారు. అనంతరం సేవలో పాల్గొని భక్తులు ఉపయోగించిన గిన్నెలను శుభ్రం చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.



సోమవారం 'సత్యమేవ జయతే' దీక్షలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, టిడిపి నేతలు



## పద్మనాభం ఘటనపై తీవ్రంగా స్పందించిన సిపి రవిశంకర్

### ఎస్ఐ మల్లేశ్వరావుతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్ల సస్పెన్షన్

### అధికార దుర్వినియోగానికి పాల్పడితే చర్యలంటూ హెచ్చరికలు

**విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త:** విశాఖలోని పద్మనాభం పోలీసుల ఘటనపై పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ తీవ్రంగా స్పందించారు. ఒక దొంగ తనం కేసులో ముద్దాయిని ఈనెల ఒకటవ తేదీన స్టేషన్‌కు పిలిచి విచారణ పేరుతో ముద్దాయి కాలు విరగొట్టారని ప్రాథమిక విచారణలో తేలడంతో సదరు ఇద్దరు స్టేషన్ కానిస్టేబుళ్లతో పాటు ఎస్ఐ ఆర్.మల్లేశ్వరరావు,కానిస్టేబుల్స్ కె.శ్రీనివాసరావు, కె.సతీష్‌లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేశారు. పోలీసు శాఖలో పనిచేసే అధికారులు, సిబ్బంది పూర్తి పారదర్శకంగా తమ విధులు నిర్వర్తించాలని, విధులతో ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అధికార దుర్వినియోగానికి పాల్పడినా, విధులలో అలసత్వం ప్రదర్శించినా తక్షణమే వారిపై కఠిన చర్యలు ఉంటాయనీ, ఎట్టి పరిస్థితులలోనూ ఇటువంటి సంఘటనలు పునరావృతం కారాదని ఈ సందర్భంగా సీపీ హెచ్చరించారు.

## కానిస్టేబుల్ నరేంద్ర కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుంది: ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి



నరేంద్ర(ఫైల్)

**ఎ కొండూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త:** పోలీస్ శాఖ విధి నిర్వహణలో నీతి నిజాయితీగా అంకి తభావంతో పనిచేస్తున్న ఏలూరు జిల్లా ఆగిరిపల్లి పోలీస్ కానిస్టేబుల్ గంధం నరేంద్ర-30పై వినాయక నిమజ్జనం ఊరేగింపులో కొందరు సంఘ విద్రోహులు దాడిచేసి హత్యకు పాల్పడడం పట్ల ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలి గడ్డ రక్షణనిధి సోమవారం పోలిశెట్టిపాడులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు. ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నరేంద్ర ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబంలో పుట్టి కష్టపడి డిగ్రీవరకు చదువుకొని సుమారు 5 సంవత్సరాల క్రితం పోలీస్ శాఖ ఉద్యోగంలో చేరి గంపలగూడెం స్టేషన్ అనంతరం ఆగిరిపల్లి స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కానిస్టేబుల్ నరేంద్రపై వినాయక నిమజ్జనం ఊరేగింపులో కొందరు దాడి చేయడం తీవ్రంగా గాయపడిన కానిస్టేబుల్‌ను మెరుగైన వైద్య సౌకర్యం కోసం హైదరాబాద్ అపోలో ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ చిన్నవయస్సులో మృతి చెందడం చాలా బాధాకరమని ఈ దాడిలో మృతి చెందిన కానిస్టేబుల్ నరేంద్ర భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే రక్షణనిధితో పాటు విజయవాడ డిసిపి వేజెండ్ల అనిత, తిరువూరు మైలవరం సిఐలు ఆర్ బీమరాజు మోహన్‌రెడ్డి పోలీస్ సిబ్బంది సందర్శించి ఘనంగా నివాళులర్పించి మూడు రౌండ్లు గాలిలో కాల్పులు జరిపి పోలీసు వందనాలు సమర్పించి, ప్రభుత్వ లాంచనాలతో పోలిశెట్టిపాడు గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రభుత్వం నుండి పోలీస్ శాఖ నుండి మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించేవిధంగా కృషిచేస్తానని ఎమ్మెల్యే రక్షణనిధి బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. నరేంద్ర బౌతికకాయంపై పుష్పగుచ్చాలు ఉంచి ఘనంగా జోహార్లర్పించారు. కానిస్టేబుల్‌కు భార్య, ఇద్దరు సంతానం ఉన్నారు. ఈ అంత్యక్రియల్లో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్), టి.వెంకటేశ్వరరెడ్డి, వాసం రామకృష్ణ వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లాలో దారుణం

### కసాయిగా మారిన సవతి తల్లి

### రెండేళ్ల బాలికను కర్కశంగా గొంతు నులిమి హతమార్చిన వైనం

### సరియాపల్లి గ్రామంలో అమానవీయ ఘటన

### నిందితురాలిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన ఎస్ఐ కె.రవీంద్ర

**ముంచంగిపుట్టు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో దారుణం జరిగింది. రెండేళ్ల చిన్నారిని సవతి తల్లి అతి కిరాతకంగా చంపిన ఘటన ముంచంగిపుట్టు మండలం, బంగారుమెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై కె. రవీంద్ర వెల్లడించిన కథనం ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట పంచాయితీ సరియాపల్లి గ్రామానికి చెందిన వంతల భాస్కరరావు పెదబయలు మండలం అరడకోట పంచాయితీ నిమ్మగుంట గ్రామానికి చెందిన పాంగి శాంతితో 2011 సంలో వివాహం అయ్యిందని, వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె అను ఇద్దరు సంతానంతో వంతల భాస్కరరావు తాపీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా పాప జన్మించి మూడునెలల తర్వాత మొదటి భార్య అయిన పాంగి శాంతి అనారోగ్యంతో మృతి చెందిందని, అయితే కొంత కాలం పాటు మృతురాలి ఇద్దరు పిల్లలను భాస్కర్‌రావు తల్లి చూసుకుంటూ ఉండేదని, ఈ తరుణంలో 2021లో పెదబయలు మండలం కుడుముసార పంచాయితీ కరకపల్లి గ్రామానికి చెందిన నిమ్మలమ్మను భాస్కరరావు రెండవ వివాహం చేసుకున్నాడని, ఆమెకు ఒక పాప జన్మించిందని,అయితే మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూసుకునేది కాదని, నిత్యం మొదటి భార్య పిల్లలను కొట్టడం తిట్టడం చూస్తూ ఉండేదని,భర్త పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. అయితే ఈ విషయమై తాను తన తల్లి పలుమార్లు నిమ్మలమ్మను మందలించే వాళ్లమని అయినా పట్టించుకోకుండా మొదటి భార్య పిల్లలు నాకు వద్దని ఎలగైనా వదిలించుకుందామని నిత్యం తనతో గొడవ పడుతూ ఉండేదని, తాను తాపీ పనులకు ప్రతి రోజు ఉదయం వెళ్లి సాయంత్రం వస్తూ ఉండేవాడని, తన మొదటి భార్య పిల్లలను రెండవ భార్య అయిన నిమ్మలమ్మ సక్రమంగా చూడకపోవడంతో తన కుమారుడిని అరడకోట పంచాయితీ పందిగుంట ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతిలో చేర్పించానని, రెండేళ్ల వయసున్న కుమార్తె హర్షిణిని పాఠశాలకు పంపడం వీలుకానందున తన తల్లి దగ్గరే ఉంచాలని, అయితే రెండవ భార్య అయిన నిమ్మలమ్మ తన తల్లితో మొదటి భార్య పిల్లల విషయమై తరచూ గొడవలు పడుతూ ఉండేదని, ఇదిలా ఉండగా ఆదివారం నాడు తనకు కూలి పని ఏమీ లేకపోవడంతో మధ్యాహ్నం 2 గం. ల సమయంలో సోలగంపుట్ గ్రామంలో జరిగే వాలీబాల్ ఆటను చూసేందుకు వెళ్లానని, తిరిగి సాయంత్రం మూడు గం.కు ఇంటికి వచ్చి చూసేసరికి ఇంట్లో రెండవ భార్య అయిన నిమ్మలమ్మ గాని, నా కుమార్తె హర్షిని గాని ఎవరూ లేకపోవడంతో ఇంటి చుట్టూ ప్రక్కల వారిని అడగగా నాభార్య నిమ్మలమ్మ నా కుమార్తె అయిన హర్షిణిని తీసుకుని కొండపైకి వెళ్లినట్లు చుట్టు ప్రక్కల వారు చెప్పగా నేను అంతా వెతికినా ఎక్కడా కనిపించకపోవడంతో తర్వాత పొలానికి వెళ్లి చూడగా నా భార్య నిమ్మలమ్మ తన చిన్న కుమార్తెతో ఉన్నదని, నిమ్మలమ్మను పిలిచి హర్షిణి ఎక్కడ అని ప్రశ్నించగా తనకు ఏమీ తెలియదని చెప్పడంతో తన కుటుంబ సభ్యులతో కలిసి గట్టిగా మందలించడంతో హర్షిణిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్ధేశ్యంతో హర్షిణిని చంపాలనే నిశ్చయించుకున్నానని, గ్రామ సమీప కొండ వద్దకు తీసుకుని వెళ్లి హత్య చేయాలని ఉద్ధేశ్యంతో పీకను గట్టిగా చేతులతో పిచికి చంపి వేసి చివరిగా ఒక రాయిని పీక మీద పెట్టి కాలుతో తొక్కి చంపేశానని, తర్వాత చనిపోయిందని నిర్ధారించుకుని తిరిగి వచ్చేశానని, నిందితురాలు నిమ్మలమ్మ తన కుటుంబ సభ్యుల దగ్గర అంగీకరించడంతో తామంత కలిసి కొండ వద్దకు వెళ్లి చూడగా తన కుమార్తె హర్షిణి విగతజీవిగా పడి ఉందని, తన మొదటి భార్యకు చెందిన ఇద్దరు పిల్లలు తనకు పట్టనందుకున వారిని ఎలాగైనా వదిలించుకోవాలని ఉద్దేశ్యంతో హర్షిణి హతమార్చిందని, తన కుమార్తెను చంపిన నిమ్మలమ్మపై కఠిన చర్యలు తీసుకోవాలని భర్త భాస్కరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితురాలను అదుపులోకి తీసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నామని, అదే విధంగా బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని తండ్రి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందని ముంచంగిపుట్టు ఎస్సై కె.రవీంద్ర తెలిపారు.



తమిళనాడు ముఖ్యమంత్రిచే సన్మానం పొందుతున్న షార్ డైరెక్టర్

## షార్ డైరెక్టర్ రాజరాజన్‌కు స్టాలిన్ సత్కారం

**శ్రీహరికోట (తడ), అక్టోబర్ 2 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోట డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌ను సోమవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సత్కరించారు. పలువురు అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల సమక్షంలో రాజరాజన్‌కు ఈ సత్కారం లభించింది. ఇటీవల చంద్రయాన్-3 విజయంతో పాటు ఆదిత్య ఎల్1 ప్రయోగం తర్వాత ఇస్రో శాస్త్రవేత్తలకు సర్వత్రా అభినందనలు అందుతున్నాయి. ఇందులో భాగంగా చెన్నైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఎంకె స్టాలిన్ పలువురిని సత్కరించారు. వారిలో రాజరాజన్ కూడా ఉన్నారు. మరో రెండురోజుల్లో ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో షార్ తమిళనాడులోనూ ఈ కార్యక్రమాల ఏర్పాట్లు నిర్వహిస్తోంది.

## భువనేశ్వరి బస్సుయాత్ర కాదు... హెలికాప్టర్ యాత్ర చేయవచ్చు

### దీక్షకు అర్హత ఉందో లేదో చూసుకోవాలి

### టిడిపి దీక్షలపై స్పీకర్ తమ్మినేని విమర్శలు



**తిరుపతి, అక్టోబర్ 2 ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు కాదు...ఎవరైనా దీక్ష చేయవచ్చు. అయితే దీక్ష చేసే ముందుఅర్హత ఉందో లేదో చూసుకోవాలని, తప్పుచేసి జైల్లో ఉన్న వ్యక్తి దీక్ష చేస్తే జనం నమ్మేపరిస్థితిలో లేరని రాష్ట్ర స్పీకర్ తమ్మినేని సీతారామ్ అన్నారు. ప్రజలకన్నీ తెలుసని, సమయం వచ్చినపుడు వారి కర్తవ్యాన్ని నిర్వహిస్తారని అన్నారు. తప్పుచేసి మోసం చేయాలని చూసే పరిస్థితి లేదు. తప్పుచేసిన వారికి శిక్ష తప్పదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. భువనేశ్వరి బస్సుయాత్ర కాదు హెలికాప్టర్ యాత్ర చేసుకోవచ్చని అది వారిష్టమని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పవన్‌కల్యాణ్ మాటల్ని పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. జనం జగన్‌తో ఉన్నారని, ఆరునెలలు ఆగితే పవన్‌కు,చంద్రబాబుకు ఊహించని తీర్పునిస్తారని తమ్మినేని అన్నారు. సోమవారం తిరుపతి సమీపంలోని శిల్పారామంలో జరిగిన ఓ కార్యక్రమంలో స్పీకర్ పాల్గొని టిడిపిపై వ్యాఖ్యలు చేశారు.

## నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 14న 'అంకురార్పణ'

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు శ్రీమహావిష్ణువురూపమైన తిరుమల శ్రీవేంకటేశ్వరునికి ఆ బ్రహ్మదేవుడే విచ్చేసి నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో రెండవసారి జరిగే నవరాత్రి బ్రహ్మోత్సవాలకు 14వతేదీ రాత్రి అంకురార్పణ జరగనుంది. ఆ రోజు సాయంత్రం నిత్యకైంకర్యాలన్నీ పూర్తిచేసుకున్న తరువాత రాత్రి 7గంటలకు శ్రీనివాసుడి సర్వసేనాధిపతి విశ్వక్సేనుడు ఆలయం నుంచి వెలుపలకు వచ్చి నాలుగుమాఢవీధుల్లో ఊరేగుతూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం,బీజావాహనం అత్యంత ముఖ్యమైంది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణ నిర్వహిస్తారు. భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్ను సేకరించి సుగంధద్రవ్యాలను నాటుతారు. మొలక లొచ్చేవరకు నీరుపోస్తారు. ఈ ఏడాది అధికమాసం రావడంతో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.







సోమవారం వైఎస్సార్సీ కేంద్రకార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో సజ్జల రామకృష్ణారెడ్డి, మంత్రి అంబటి, తదితరులు, మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన పార్టీ నేత శిద్దా రాఘవరావు తదితరులు

## మహాత్మా గాంధీ మార్గం ఆచరణీయం

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ చూపిన మార్గం ఆచరణీయమని, మాజీ మంత్రి వైకాపా నేత శిద్ధా రాఘవరావు అన్నారు. సోమవారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. మంత్రులు పార్టీ పెద్దలు పాల్గొన్న ఈ వేడుకల్లో శిద్ధారాఘవరావు పాల్గొని మహాత్ముని చిత్రపటానికి నివాళులర్పించారు.. మహాత్ముడి జీవితం అందరికీ ఆదర్శనీయమని, ఆయన చూపిన మార్గంలోమనందరం ప్రయాణించాలని పేర్కొన్నారు.

## అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటిన మహాత్ముడు: గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### రాజ్‌భవన్‌లో ఘనంగా గాంధీజీ, శాస్త్రీజీ జయంతి

### నేతల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, ఆవరణలో మొక్కలు నాటిన గవర్నర్

**విజయవాడ, అక్టోబరు 2, ప్రభాతవార్త ప్రతినిధి :** అహింసను మించిన ఆయుధం లేదని ప్రపంచానికి చాటి చెప్పిన మహాత్ముని జీవితం ఆచరణీయమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌అన్నారు. కేవలం భారతీయులే కాక ప్రపంచ వ్యాప్తంగా అంతర్జాతీయ అహింసా దినోత్సవం గా జరుపుకోవడం భారతీయులుగా మనకు గర్వకారణమన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 154వ జయంతి దివంగత ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి 119వ జయంతి వేడుకలు రాజ్‌భవన్‌లో ఘనంగా నిర్వహించారు. గవర్నర్ జాతిపిత గాంధీ.దివంగత ప్రధాని లాల్ బహుద్దూర్ శా స్త్రిల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ సత్యం, న్యాయం పట్ల విశ్వాసంతో యావత్ ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచారన్నారు. అహింసా మార్గంలో శాంతిని నెలకొల్పడానికి గాంధీజీ చేసిన కృషి చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించిన గొప్ప నాయకుడిని స్మరించుకోవడానికి, ఆయన కలలు కన్న భారతదేశ నిర్మాణం విషయంలో పునరంకితం కావడానికి జయంతి వేడుకలు ప్రేరణగా నిలుస్తాయన్నారు. మహాత్మాగాంధీ శాంతియుత పోరహక్కుల ఉద్యమాల్లో భాగంగా 1930 నాటి ఉప్పు పన్నుపై దండి మార్చ్, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం ఆలంబనగా బ్రిటీష్ పాలకులు భారతదేశాన్ని విడిచి వెళ్లాలన్న వత్తిడి తీసుకురాగలిగారన్నారు. స్ఫూర్తిదాయకమైన గాంధీజీ ఆలోచనల ఫలితంగానే లక్షలాది మంది ప్రజల స్వాతంత్ర్య ఉద్యమాలకు సమిధలుగా మారారన్నారు.గాంధీజీ తన చివరి శ్వాస వరకు దేశంలో సామాజిక సమస్యల నిర్మూలనకు కృషి చేశారని, కుల వ్యవస్థ, అంటరానితనం నిర్మూలన, సమానత్వం, సామాజిక న్యాయం సాధన వంటి విషయాల్లో అలుపెరుగని పోరాటం చేశారని గవర్నర్ అన్నారు. మరోవైపు లాల్ బహదూర్ శాస్త్రిజయంతిని ఈ రోజు కూడా జరుపుకుంటున్నామని, 'జైజవాన్ జై కిసాన్' అన్న శాస్త్రీజీ నినాదం మనందరి మనస్సులలో శాశ్వతంగా నిలిచిపోతుందన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి సామాన్యులతో అత్యంత సన్నిహితంగా మెలిగిన నేపథ్యంలో ప్రజా జీవితం దేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. లాల్‌బహదూర్ శాస్త్రి బలమైన నాయకునిగా దేశ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నప్పటికి వినయంతో, మృదువుగా మాట్లాడేవారని గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ వారి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్‌కుమార్ కుమార్ సింఘాల్, తదితరులు పాల్గొన్నారు.



సోమవారం మహాత్మాగాంధీ,లాల్ బహుద్దూర్ శాస్త్రి జయంతి సందర్భంగా వారి చిత్రపటాల వద్ద నివాళులు అర్పిస్తున్న ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

## పవన్ కల్యాణ్ వారాహి యాత్ర ఫ్లాప్: మంత్రి అంబటి రాంబాబు



**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజకీయాల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల పొత్తు అనైతికమని ఏపీ జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.చంద్రబాబుతో కలిస్తే జన ఆదరణ ఉండదనే విషయం పవన్ గుర్తించాలన్నారు. సోమవారం తాడేపల్లిలోని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏపీలో చంద్రబాబు పక్కా అనైతికకు నిదర్శనమన్నారు. ఆయన తరువాత అంతటి అనైతిక వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నారు.పవన్ కృష్ణాజిల్లాలో వారాహి యాత్ర ఫ్లాప్ అయిందన్నారు.యాత్ర ఫ్లాప్ కావడంతో ఇప్పుడు పవన్‌కు తన పరిస్థితి అర్థమై ఉం టుందన్నారు.కొండ నాలికకు మందేస్తే, ఉన్న నాలిక ఊడిందన్న చందాన వారాహి యాత్ర తయారైందన్నారు.చంద్రబాబుతో కలిసి వస్తున్నానని చెప్పగానే వారాహి-4 యాత్ర ఫ్లాప్ అయిందన్నారు.కాపులు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లి పవన్ సభలు పెడుతున్నారన్నారు.ఇదంతా చంద్రబాబు జిమ్మిక్కుఅన్నారు.పవన్ సభలకు వెళ్లండి అని లోకేశ్ ట్వీట్ చేసారన్నారు. సాయంత్రం ఆరుగంటలైనా జనం పవన్ సభకు రాలేదన్నారు.చంద్రబాబుతో పొత్తును ప్రజలు ఛీకొట్టారన్నారు.బీజేపీతో ఉన్నానంటారు,టీడీపీతో వెళ్తున్నానంటారు బీజేపీతో పొత్తుతో ఉంటూనే టీడీపీతో కలిసేందుకు సిగ్గులేదా? అని పవన్ అంబటిని ప్రశ్నించారు. పవన్ ఎంచెబుతారో అని ప్రజలంతా ఎదురు చూసారన్నారు. జైలుకెళ్ళి చంద్రబాబును పరామర్శించి పొత్తు పెట్టుకున్నారు. చంద్రబాబుతో పొత్తు ప్రకటన తరువాత పవన్ బాడీ లాంగ్వేజ్ మారి పోయిందన్నారు. రాజకీయాలకు పనికి రాని వ్యక్తి అన్నారు.

## ఎపిలో సిఐడి యంత్రాంగం జగన్ వ్యక్తిగత సైన్యం(జెపిఎస్)గా మారిపోయింది: సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సీఐడీ యంత్రాంగం జగన్ వ్యక్తిగత సైన్యం(జెపీఎస్)గా మారిపోయిందని సీపీఐ రాష్ట్ర సమితి కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ వ్యాఖ్యానించారు.చంద్రబాబు జైలు రిమాండ్ అనంతరం ఆందోళన చేస్తున్నవారిపై అక్రమంగా కేసులు పెట్టి,అరెస్టులు చేస్తున్నారని టీడీపీ,ఇతర విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇందుకు నిరసిస్తూ టీడీపీ.జనసేన కార్య కర్తలు నిర్వహిస్తున్నన్న 'సత్యమేవ జయతే దీక్ష'కు రామకృష్ణ సంఘీభావం తెలి పారు.ఈ సందర్భంగా ఆయన విజయవాడలో సోమవారం మీడియాతో మాట్లా డుతూ అత్యంత చట్టవిరుద్ధంగా పోలీసులు రాష్ట్రంలో విపక్షాల ఉద్యమాలను అణచివేస్తున్నారన్నారు.శాంతియుతంగా ఆందోళనలను చేపట్టినా అడ్డుకుంటున్నా రన్నారు.పూర్తిగా జగన్ ప్రభుత్వ కనుసన్నల్లో పోలీసులు ఉన్నారన్నారు.రౌడీ శక్తులను ఉద్దేశపూర్వకంగా పెంచి పోషిస్తున్నారన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ అరాచ కాలకు హద్దు లేకుండా పోయిందన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా తెలుగుదేశం అధినేత చంద్రబాబును అరెస్ట్ చేయడం దారుణమన్నారు. అరెస్ట్ చేసిన ఇన్ని రోజులకు కూడా సీఐడీ అధికారులు ఆధారాల కోసం వెతుక్కుంటున్నారని విమర్శించారు.చంద్రబాబు అరెస్ట్ వెనుక కచ్చితంగా భారతీయ జనతా పార్టీ హస్తం ఉం దన్నారు.ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షాలు ఈ వ్యవహారంలో కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపియేతర విపక్షాలు, ముఖ్యంగా టీడీపీ,జనసేనలతో కలిసి సిపిఐ వచ్చే ఎన్నికలకు వెళ్ళాలను కుంటుందన్నారు.వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో వైకాంగ్రెస్ గల్లంతు కావడం ఖాయమన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నదే తమ పార్టీ ఆలోచన అన్నారు.

## ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్న విశాఖ

### రెండెకరాల ఆసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో?

### ఉత్తమ పీడియాట్రిక్ కార్డియాక్ సెంటర్‌గా హృదయాలయంకు గుర్తింపు

### టిడిపి మూడు ముక్కలు కాబోతోంది: ఎంపీ విజయసాయి రెడ్డి



**విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** రాబోయే రోజుల్లో విశాఖపట్నం ఐటీ ఉద్యోగాలకు కేంద్రంగా మారనున్నదని, వచ్చే అయిదేళ్లలో విశాఖలో అయిదు లక్షల ఉద్యోగాలకు కల్పనకు అవకాశం ఉందని ప్రముఖ ఐటీ సంస్థ పల్సస్ గ్రూపు సర్వే నివేదికలో వెల్లడైందని రాజ్యసభ సభ్యులు వి.విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలపై ఆయన స్పందించారు. విశాఖలో ఒక్క ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ విభాగంలోనే 50 వేల ఉద్యోగాల కల్పనకు అవకాశం ఉందని , రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఐదేళ్లలో పది లక్షల ఐటీ ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉందని నివేదికలో వెల్లడించిందన్నారు. రెండు ఎకరాల అసామికి హెరిటేజ్ ఎలా వచ్చిందో ప్రజలకు బాగా తెలుసునన్నారు. మా కంపెనీలో రెండు శాతం షేర్లు అమ్మితే 400 కోట్ల రూపాయలు వస్తాయని, అవినీతికి పాల్పడే కర్మ మాకేమిటి అని చంద్రబాబు ఇప్పుడు చెబితే నమ్మే పరిస్థితిలో ఎవ్వరూ లేరన్నారు. ఎల్లో మీడియా ఫోటో షూట్ల కోసం కంచాలు పగలగొట్టడం, పుష్టిగా భోంచేసి దీక్షలు చేయడం వెగటుగా ఉందన్నారు. బల్లి శాస్త్రం ప్రకారం ముందుగా చంద్రబాబుకు దోష పరిహారం చేయించడం ఉత్తమమని సూచించారు. రౌడీయిజం చూపిస్తా, ఉరికిస్తా అంటూ శకునం చెప్పిన బల్లి కుడితి లో పడటం కర్మఫలమేనని అన్నారు. చిన్నారులకు పునర్జన్మనిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం నిరుపేదల పాలిట దేవాలయమని అటువంటి దేవాలయం ఉత్తమ పీడియాట్రిక్ కార్డ్రియాక్ సెంటర్‌గా తమిళనాడు గవర్నర్ చేతులు మీదుగా అవార్డు అందుకోవడం మిక్కిలి సంతోషకర మన్నారు. పద్మావతి చిల్డ్రన్స్ హార్ట్ సెంటర్ సీఎం జగన్ మానస పుత్రిక అని అన్నారు. త్వరలోనే టీడీపీ మూడు ముక్కలు కాబోతోందని ఆయన జోస్యం చెప్పారు. చంద్రబాబు జైలుపాలైనా నాయకులు,కార్యకర్తలు పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుతం టీడీపీ దయనీయ స్థితిలో ఉందన్నారు.40 యేళ్లుగా ఆపార్టీకి మద్ధతు ఇస్తున్న వ్యాపార వర్గాలు, బిసి వర్గాలు ఆలోచనలో పడ్డాయన్నారు.

# భోళాశంకరుని దర్శనానికి భక్తుల తహతహ

### తొక్కిసలాట, 8వేల పూజలు, పోలీసుల రంగప్రవేశం

**శ్రీకాళహస్తి,అక్టోబరు 2 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని దర్శనానికి భక్తులు తహ తహలాడుతున్నారు. వెసవి సెలవులు కావటం,వారాంతం రద్దీతో ఆలయం కిట కిట లాడుతుంది. సోమవారం ఉదయం నుంచి ఆలయంలో రద్దీ విపరీతంగా ఉండటంతో ఆలయ సిబ్బంది, పాలకమండలి గమనించి తమ వల్లకాదని భావించో ఏమో కాని పోలీసుల సహాయం కోరారు. మహాశివరాత్రి తరువాత పోలీసులు ముందుజాగ్రత్తగా రంగప్రవేశం చేయటం ఇదే మొదటి సారి. ఆలయ ప్రోటోకాల్ కానిస్టేబుల్ నరేష్‌తో ఇక్కడి ఆలయంలో సోమవారం రద్దీ ఉంటుందని అంతేకాక వరుస సెలవులతో ఆదివారం రాత్రినుంచే పట్టణంలో ఎటు చూసినా జనం జనం అన్నట్లు ఉండటంతో సిఐ అంజూ యాదవ్ డివైయస్‌పి బీమారావుతో చర్చించారు. దాంతో డివైయస్‌పి భీమారావు, సిఐ అంజూ యాదవ్,ఎస్ఐ రాఘవేంద్ర వారి సిబ్బంది అక్కడకు చేరుకున్నారు. ఒక్కొక్క అధికారి ఒక్కొక్క చోట విధులు నిర్వహించారు. రోజూ 30 నుంచి 35వేల మంది భక్తులు దర్శనానికి వస్తున్నారు.ఈ సోమవారం సుమారు 45 వేల మంది భక్తులు వచ్చిన భక్తులకు సుదర్శనం,సత్వర దర్శనం ఇఓ సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చొరవ చూపారు.

**దక్షిణకైలాసం భక్త సందోహం:** దక్షిణ భారత దేశంలో పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. సోమవారం ఆలయం భక్తులతో కిట కిటలాడింది. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పూజల కోసం దేశ విదేశాల నుంచి భక్తులు తరలి వస్తున్నారు.దాంతో రద్దీ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం ఇక్కడ నిర్వహించే రాహుకేతుదోష నివారణ పూజల కోసం భక్తులు నిరీక్షించారు.ఉదయం నుంచి ఆలయంలోనూ, పట్టణంలో భక్తుల రద్దీ చోటు చేసుకుంది.దేవస్థానం అందించిన సమాచారం మేరకు సోమవారం 45వేల మంది దర్శనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఇక వరుస సెలవులతో రద్దీ పెరుగుతుందని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వికెసాగర్‌బాబులు వివరించారు.సోమవారం ఉదయం నుంచి భక్తులు రద్దీగా కనబడ్డారు.ముఖ్యంగా ఆలయంలో నిర్వహించే అభిషేకాలకు రద్దీ చోటు చేసుకుంది.ప్రత్యేకదర్శనం టిక్కెట్లు కొనుగోలు చేసి ప్రవేశించిన వారు పదివేల మంది కాగా రాహుకేతుదోష నివారణ పూజలు ఎనిమిది వేల మంది జరిపించుకున్నారు. అభిషేకాలకు రద్దీ ఏర్పడింది. రికార్డు స్థాయిలో 273 మంది అభిషేకాలు జరిపించుకోగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రభిషేకాలు 60 జరిగాయి.అర్చనలు 110,గోపూజలకు 92 మంది దీపారాధన 39 హోమాలు 5 జరిగినట్లు అధికారులు వివరించారు.

**రాహుకేతు పూజలకు నిరీక్షణ:** సోమవారం ఉదయం నుంచి ఎండలను సైతం లెక్క చేయక రాహుకాల సమయంలో పూజలు చేయించుకొవటానికి వచ్చిన భక్తులు ఎండలను లెక్క చేయలేదు. పూజలకు హాజరయ్యారు. ఆది, సోమవారాల్లో రోజూ 40వేల మంది భక్తులు తగ్గటం లేదు.ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. మిగిలిన రోజుల్లో కనీసం 20వేలు తగ్గటం లేదు. దాంతో ఆలయ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.



ఆలయంలో దర్శనం కోసం కిటకిటలాడుతున్న భక్తజనసందోహం



టిడిపి జాతీయ కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు నివాళి అర్పిస్తున్న దృశ్యం

## టిడిపి కార్యాలయంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను తెదేపా జాతీయకార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని, వారు చూపిన మార్గంలో నేటితరం పయనించాలని అన్నారు.ఈ సందర్భంగా బాపూజీ, లాల బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు..పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి,పార్టీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ 'సత్యమేవ జయతే' దీక్ష చేపట్టారు. ఆధారాలు లేని కేసుపెట్టి ఆయన్ని అన్యాయంగా జైలుకు పంపారని నిరసన తెలిపారు. చంద్రబాబును వెంటనే డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. సాయంత్రం 5గంటలకు దీక్షను విరమించారు.

వార్త

ఎన్నడూ ప్రేమించని వ్యక్తి ఎన్నడూ జీవించనట్లే లెక్క.

-జాన్‌గే

# వాయిదా పద్దుల్లోకి 'జమిలి'

ఒకే దేశం ఒకే ఎన్నిక ఈ నినాదం సుమారుగా గడచిన నాలుగైదేళ్లుగా నలుగుతోంది. ప్రధానిగా నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఎన్డీయే ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కూడా ఈ ప్రతిపాదనలు మారుమోగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ వ్యయం దుబారా కావడం అరికట్టడంతోపాటు దేశంలో నిరంతర ఎన్నికల ప్రక్రియకు తెరదించాలన్నది మంచి ఉద్దేశ్యమే. అమలు కార్యాచరణ మాత్రం సవాళ్లతో కూడుకున్నదే. విడతల వారీగా ఎన్నికలు నిర్వహిస్తుండటంవల్ల బోలెడంత ప్రజాధనం దుబారా అయిపోతున్న దన్నది అధికార పార్టీ ఆవేదన. అంతేకాదు ఓటింగ్ మెషిన్ల వినియోగం, బ్యాలట్‌పత్రాల రవాణా, సిబ్బంది అసలు విధులు పక్కనపెట్టిఎన్నికల విధుల్లో నిమగ్నంకావడం వంటివి ఇప్పటివరకూ రాష్ట్రాల్లో ఎన్నికల తంతు కొనసాగుతూ వచ్చింది. ఇకపై ఇలాంటి దుబారా,సమయంవృధా వంటి వాటికి తెరదించేక్రమంలో ఎన్డీయేప్రభుత్వం జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెచ్చింది. జమిలిపై ముసాయిదా రూపకల్పనకు అన్నిరంగాల నుంచి అభిప్రాయసేకరణ జరిపి తుది నివేదికను అందించేందుకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ అధ్యక్షతన కమిటీఏర్పాటయింది. ఈ కమిటీ ముందు న్యాయశాఖకార్యదర్శి, లాకమిషన్‌చైర్మన్‌లు ఇప్పటికే తమతమ సిఫారసులను అందచేసారు. అయినప్పటికీ కూడా రాజ్యాంగ సవరణ అవసరం కావడంతో ఈ జమిలి ప్రస్తావన పక్కకుపోయింది. పైగా ఇందుకోసం రాష్ట్రాల అసెంబ్లీల పదవీకాలాన్ని కొన్నింటికి కుదించాల్సి వస్తుంది. మరికొన్నింటికి పొడిగించాల్సి ఉంటుంది. వీటన్నింటినీ కొనసాగించేందుకు కొంతకాలం రాష్ట్రపతిపాలన, లేదా ఆపద్ధర్మ ప్రభుత్వాలు అనివార్యం అవుతాయి. ఇపుడు లోక్‌సభతోపాటే రాష్ట్రాల అసెంబ్లీలు, మున్సిపాలిటీలు పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలనేది ప్రస్తుత పాలకుల ప్రధాన నిర్ణయం. ఇందుకోసం అనేక రకాలుగా ఏకాభిప్రాయ సాధనకు కృషిచేసినా ప్రతిపక్షాలు ససేమిరా అంటున్నాయి. ముందు ఇవిఎంల స్థానంలో బ్యాలట్ పత్రాలను తీసుకురండి అన్న నినాదాన్ని లేవనెత్తాయి. ఇప్పటికిప్పుడు సాధ్యపడదని, 2029నాటికి ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంటుందని అత్యున్నత న్యాయ సంస్థ లాకమిషన్ తనసిఫారసులు అందించింది. ఇందుకు సంబంధించి రాజ్యాంగ సవరణలు కూడా చేయాల్సి ఉంటుందని, ఆ బిల్లులను ఆమోదింపచేసుకోవడం ద్వారా చట్టరూపంలోకి మార్చుకోవాల్సి ఉంటుంది. దేశంలో జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే కొన్ని రాష్ట్రాలు విపక్షాల పాలనలోఉన్నాయి. మరికొన్ని రాష్ట్రాలు మిత్రపక్షాల పాలనలోఉన్నాయి. ఇంకొన్నింట బిజెపిమద్దతుతో గెలిచిన రాష్ట్రాలున్నాయి. దేశంలోనిమొత్తం అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ఎన్నికలు ఒకేసారి నిర్వహించడం ఈ సమయంలో కష్టం అని లాకమిషన్ నివేదించింది అక్షర సత్యమే. ఇటీవలే కొన్నిఅసెంబ్లీలకు ఎన్నికలు కూడా ముగిసాయి. 2024లో లోక్‌సభతోపాటే ఎన్నికలు నిర్వహిస్తే ఈ అసెంబ్లీలు కూడా రద్దయిపోతాయి. అందువల్ల ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకతకూడా వస్తుంది. అందువల్లనే ముందు జనాభా గణన, నియోజకవర్గాల పునర్విభజన అంశాలు తెరపైకివచ్చాయి. వీటన్నింటినేపథ్యంలో ఇపుడు లాకమిషన్ చేసే సిఫారసులే కీలకంగా నిలుస్తున్నాయి. పదవీకాలం కుదించడం,పొడిగించడం వంటివాటికి కూడా రాజ్యాంగసవరణ అవసరం అవుతుంది. అలాగే ఏకకాలంలో క్షేత్రస్థాయివరకూ ఎన్నికలునిర్వహించడం కష్టం అవుతుందని, పార్లమెంటు, అసెంబ్లీలకుఒకపర్యాయం, రెండో విడతగా మున్సిపాలిటీలుపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించుకోవచ్చనిచెపుతోంది. లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఉపయోగపడేవిధంగా ఉమ్మడి ఓటర్లజాబితాను నిర్ధారించేందుకు లాప్యానెల్ ఒకయంత్రాంగాన్ని రూపొందిస్తున్నట్లు ఇపుడు ఎన్నికలసంఘం రాష్ట్రఎన్నికల కమిషన్‌లు నిర్వహిస్తున్న దాదాపు ఒకే విధమైన కసరత్తు కోసం వ్యయాన్ని, మానవవనరులు ఉపయోగించడాన్ని కూడా తగ్గించేందుకు వీలుగా లాకమిషన్ కసరత్తులు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2029నుంచి మాత్రమే అన్నిఎన్నికలను ఒకేసారి నిర్వహించే విధంగా సిఫారసు చేస్తుందని సమాచారం. లోక్‌సభ,అసెంబ్లీ, మున్సిపాలిటీ,పంచాయతీ, సహకార సొసైటీలు, నీటిసంఘాలు ఇలా చెప్పుకుంటూ పోతే ఐదేళ్లకాలవ్యవధిలో నిరంతరం ఎన్నికలు జరుగుతూనే ఉంటాయి. ఈనిరంతర ఎన్నికల వ్యవస్థనునిర్మూలించి కేవలం రెండేరెండు అంచెల్లో ఎన్నికల ప్రక్రియను ముగించేందుకు ప్రభుత్వం సిద్ధ పడుతోంది. లోక్‌సభ, అసెంబ్లీ, స్థానికసంస్థల ఎన్నికలు అంటే పంచాయతీ, మున్సిపాలిటీలు, జిల్లాపరిషత్‌లు కలిసిఎలా నిర్వహించవచ్చో సిఫారసుచేయాల్సిన బాధ్యత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నతస్థాయి కమిటీకి ఉంది. కోవింద్ ప్యానెల్ యొక్క నిబంధనలను దృష్టిలో ఉంచుకుని జాతీయ రాష్ట్ర ఎన్నికలతోపాటు స్థానికసంస్థల ఎన్నికలను కూడా చేర్చడానికి లాకమిషన్ పరిధిని కూడా విస్తరించాల్సిన అవసరం ఉంది. మూడంచెల ఎన్నికలను ఏడాదిలో రెండుదశల్లో నిర్వహించాలి. మొదటిదశలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించగా రెండోదశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడమే సముచితమని చెపుతున్నారు. వైవిధ్యమైన వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఇదే ఆచరణాత్మక విధానంగా చెపుతున్నారు. 2018 ఆగస్టులో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలోఎన్నికలు నిర్వహించాలన్న మోడీ ప్రభుత్వ ప్రతిపాదనను గత లాకమిషన్ ఆమోదించింది. ఎన్నికల ప్యానెల్ తన ముసాయిదా నివేదికలో ప్రస్తుత రాజ్యాంగపరిధిలో ఈ కసరత్తుచేయలేమని తేల్చేసింది. ఐదేళ్లలోపు ఈ జమిలి ఎన్నికల నిర్వహణ కష్టసాధ్యమేనని కూడా తెగేసి చెప్పడంతో జమిలి ఇపుడు వాయిదాల పర్వంలోకి వెళ్లిపోయిందని చెప్పక తప్పదు.

భగవంతునికి మనమేమి సమర్పించలేం. సర్వం మనకాయన ప్రసాదించాడు.




స్వామి వివేకానంద

ఏదో ఒకటి చెప్పటానికిగాను ప్రబోధం చేయవద్దు. ఏదైనా ముఖ్యంగా చెప్పవలసింది ఉంటేనే బోధించు.



రిచర్డ్ వాట్లే

## ప్రజావాక్కు



### మణిపూర్‌ను పట్టించుకోరా?

గత ఐదు మాసాలుగా మణిపూర్‌లో హింస జరుగుతూనే ఉంది. కూకీలు, నాగాలు, మైతీస్ మధ్య హింస చెలరేగుతూనే ఉంది. ప్రత్యేకంగా కూకీలు, నాగాలకు చెందిన అనేకులు తమ గృహాలను కోల్పోయి, పక్కరాష్ట్రాల్లో తలదాచుకుంటున్నారు. మరికొంత మంది ప్రభుత్వం కల్పించిన తాత్కాలిక రిలీఫ్ క్యాంప్‌లో జీవిస్తున్నారు. మహిళలు, చిన్నపిల్లలు ఆహారం, పాలు దొరకక అల్లాడిపోతున్నారు. సరైన సదుపాయాలు లేక మణిపూర్ ప్రజలు గత ఐదుమాసాలుగా ఇబ్బందులను ఎదుర్కొంటూనే ఉన్నారు. శాంతిభద్రతలను కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వ విఫలమైంది. మహిళలపై సాయుధదళాలు, కామాంధులు లైంగిక హింసలకు పాల్పడడం సిగ్గుచేటు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే తగిన చర్యలు తీసుకుని, మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు ఉండేలా చూడాల్సిన బాధ్యత ఉంది.

- వాణి, హైదరాబాద్

### మహిళా పోలీసు అధికారుల కొరత

తెలంగాణరాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లోని స్థానిక పోలీస్‌స్టేషన్లలో మహిళా కానిస్టేబుళ్ల అధికారిణుల కొరత ఉంటోంది. అందువల్ల స్టేషన్‌కి వచ్చే మహిళలు ఇబ్బంది పడుతున్నారు. ఇంటిచుట్టుపక్కల నివాసంఉంటోన్నవారితోగాని,ఇతర వ్యక్తులతోగాని ఏవైనాగొడవలు జరిగినపుడు కొంతమంది అసభ్య కరమైన పదజాలంతో దూషిస్తూ తిడుతుంటారు. అప్పుడు వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదుచేస్తారు. అయితే గొడవ జరిగిన సందర్భంలో అనుచితంగా మాట్లాడిన మాటలను మగ పోలీస్ అధికారులతో చెప్పడానికి మహిళలు ఇబ్బందిపడుతుంటారు. కావున స్టేషన్‌లలో మహిళాకానిస్టేబుల్ అధికారులను నియమిస్తేబాగుంటుంది. మగపోలీసుఅధికారులు ఆడవారిని ముట్టుకోవడం, వారిపై చేయిజేసుకునే అధికారంలేదు. కావున ఈ నియమాన్ని పోలీస్‌అధికారులందరూ గుర్తుంచుకోవాలి.

- ఎన్.శ్వేతారెడ్డి, హైదరాబాద్

### మణిపూర్‌ను పట్టించుకోరా?

రోజురోజుకు పర్యావరణ కాలుష్యం పెరుగుతున్నది. ఇందుకు ఎవరినో నిందించడం కాదుకాని, దీన్ని పరిరక్షించు కోవాల్సిన బాధ్యత మనందరిపైఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా పలురకాల వస్తువుల అవసరం పెరిగింది. వీటిని తయారుచేయాలంటే పరిశ్రమలఅవసరం కూడా ఉంది. దీంతో పరిశ్రమలు పెరిగిపోతున్నాయి. పరిశ్రమలలో నెలకొన్న వ్యర్థాలను బయటికి వదలడం వల్ల నీటికాలుష్యం, వాతావరణ కాలుష్యం పెరిగిపోతున్నది.

- ఎ.శోభారాణి, ఉప్పల్

### అవగాహన కల్పించాలి

ప్రజల చేతప్రజల కొరకు ప్రజలే ఎన్నుకున్న ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యం అంటారు. కానీ ప్రస్తుతం ఈ విధానం కాలక్రమేణా క్రమంగా కనుమరుగవుతూ వస్తోంది. ఎన్నికల్లో గెలవడానికి రాజకీయ పార్టీలన్ని ఒకరితో మరొకరు పోటీపడి సంక్షేమ పథకాలు, ఉచిత హామీలు అని మేనిఫెస్టోలో ప్రకటించి గెలిచాక వాటిని తీర్చడానికి ప్రభుత్వ రాబడిని ఖర్చు చేస్తున్నాయి. కొన్నిసార్లు ప్రభుత్వంలోని ఖజానా సరిపోక వివిధ బ్యాకుల నుంచి వేలకోట్ల రూపాయలను అప్పుగా తెచ్చి ఖర్చు చేస్తున్నారు. ఇలా చేయడం వల్ల క్రమంగా రాష్ట్రం అప్పుల పాలవుతోంది. వీటిని తీర్చడానికి మళ్లీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రలందరి మీద వివిధ ప్రత్యక్ష, పరోక్ష పన్నుల రూపంలో టాక్స్‌లను విధిస్తోంది. ఇలా చేయడం వల్ల ఆర్థిక భారం మొత్తం చివరకు ప్రజలు మీదే పడుతోంది.

- కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

### మహిళలపై పెరుగుతున్న హింస

ఇటీవల కాలంలో భారతదేశంలో మహిళలపై లైంగిక దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పట్టపగలే ఒంటరిగా మహిళలు రోడ్డుపై నడవడం కాదు ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య జీవిస్తున్న బాలికలకు, మహిళలకు కూడా భద్రత లేదు. రౌడీమూకలు ఇండ్లలోకి జొరబడి మహిళలపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. ఇటీవల మధ్య ప్రదేశ్‌లో 12 సంవత్సరాల బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డారు. ఆ బాలిక తీవ్రమైన అనారోగ్యంతో సాయం కోసం ఇంటింటికి వెళ్లి కోరినా, ఎవరూ సాయం చేసేందుకు ముందుకు రాలేదు. మానవత్వం ఎంతగా మసకబారిపోతున్నదో దీనిబట్టి అర్థం చేసుకోవచ్చు.

- రూతు, నంద్యాల

### డెంగ్యూతో జాగ్రత్త

తెలుగురాష్ట్రాల్లో డెంగ్యూ జ్వరాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రత్యేకంగా పిల్లలు,మహిళలు ఈవ్యాధి బారినపడుతున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండని కారణంగా ఈ వ్యాధికి గురవుతున్న సంఖ్య పెరుగుతున్నది. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులు రోగులతో నిండిపోతున్నది. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్నవారు చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఎప్పటికపుడు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి. వైద్యులు సూచించిన మందులనే వేసుకోవాలి. అంతేకాక ప్రత్యేకంగా గర్భిణులు ఏరకమైన జ్వరాలకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. సీజన్ మారినప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతం వర్షాకాలం పోయి, శీతాకాలం ప్రారంభం అయ్యింది. ఈ సీజన్‌లో చంటిపిల్లల్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి. వృద్ధులు, పిల్లలు చలిబారిన పడకుండా చూసుకోవాలి.

- పి.శామ్యూల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్ల తక్షణ అమలుకు పరిష్కార మార్గాలు

ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుప గుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు.



బండారు రామ్మోహన్‌రావు

మహిళా రిజర్వేషన్ బిల్లు చట్టసభల ముందుకు వచ్చిన ప్రతిసారి అందరూ మహిళా రిజర్వేషన్ అనే అద్దంలో తమ మొహం చూసుకుందామని అనుకుంటున్నారు. అలాగే ఆ క్రెడిట్ తమఖాతాలో వేసుకోవాలని ఎవరికి వారు ప్రయత్నం చేస్తున్నారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లు అనే పిల్లి మెడలో ఎవరూ గంట కట్టడం లేదు. మొత్తానికి ఎన్డీయే ప్రభుత్వం పిల్లి మెడలో గంట కట్టింది. ప్రస్తుతం చట్టసభల్లో కేవలం ఎస్సీ, ఎస్టీ వారి జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గం డిలిమిటేషన్ జరిగిన ప్రతిసారి దేశంలో ఎస్సీ, ఎస్టీ జనాభా పెరిగినప్పుడల్లా దానికి అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. ఇక గత మూడు దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ల బిల్లుచర్చకు వచ్చినప్పుడల్లా సమాజంలోని మిగతా అన్నివర్గాల రిజర్వేషన్లు అప్పుడే జ్ఞాపకం వస్తాయి. ఇది కావాలని అధికార ప్రతిపక్షాల పార్టీలు చేసే కుట్ర. అలాంటి ఎదుటి వారి మీద నెపం మోపి వాళ్లు వద్దంటున్నారని తప్పించుకోవడానికి సాకుగా మాత్రమే ఉపయోగించుకుంటున్నారు. రిజర్వేషన్లు అమలు చేయకుండా తప్పించుకుంటున్నారు. మొత్తానికి మహిళా రిజర్వేషన్ బిల్లు ఉభయసభలో పాస్ అయినా కూడా అమలు కావడానికి మరొక దశాబ్దకాలం పట్టేటట్లు ఉంది. అలా కాకుండా వెంటనే జనాభా లెక్కలు పూర్తి చేసి డిలిమిటేషన్ కూడా చేయడానికి రేపటి 2024 ఎన్నికల్లో అమలు చేయడానికి సమయం సరిపోదు. ఇక ప్రస్తుతం ప్రభుత్వం చెప్పే ప్రాసెస్ చూస్తే 2029 ఎన్నికలలో కూడా మహిళా రిజర్వేషన్లు అమలు చేసే అవకాశం లేదు. దానికి మరో ఐదేళ్లు ఆగాలి. అంటే 2034 వరకు ఆగాల్సిందే. అంటే మనం ఎక్కాల్సిన మహిళా రిజర్వేషన్ అనే రైలు జీవిత కాలం లేటు అన్నట్లుగా మహిళా రిజర్వేషన్ల అమలుకు మరొక దశాబ్దకాలం పట్టేటట్లుగా ఉంది. డిలిమిటేషన్ అనే ప్రక్రియను అడ్డం పెట్టుకొని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అలాగే ప్రతిపక్షాలు కూడా ఆడుతున్న నాటకం బట్టబయలు చేయాలి. అదేమిటంటే ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 సీట్లను 153కి పెంచాలని ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 175 సీట్లను 225కి పెంచాలని స్పష్టంగా పేర్కొన్నారు. కానీ దానికి కూడా డిలిమిటేషన్ ప్రక్రియ 2026 దాకా మొదలు పెట్టే అవకాశం లేదని కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం సాకుగా చూపిస్తుంది. కానీ మనసుంటే మార్గం ఉంటుందని అవసరమైతే ఇవన్నీ అడ్డంకులు కావని మనకి జమ్మూకాశ్మీర్‌లో డిలిమిటేషన్ ప్రక్రియ మొదలు పెట్టి పూర్తి చేసింది కూడా జమ్మూకాశ్మీర్ అడ్డంరాని డిలిమిటేషన్ ప్రక్రియ తెలుగు రాష్ట్రాలకు అలాగే ప్రస్తుత మహిళా బిల్లుకు ఎందుకు అడ్డం వస్తుంది. ఒకే దేశం ఒకేచట్టం కదా మరి ఈ ప్రశ్న ప్రతిపక్షాలు కూడా వేయడం లేదు. అందుకే మహిళా రిజర్వేషన్ అమలు ప్రక్రియ ఎంత దూరం పోతే అంత మంచిది అని అన్ని సాంప్రదాయ పార్టీలు మహిళలను మోసం చేస్తున్నాయి. అందుకే దశాబ్ద కాలం పట్టినా సరే ప్రస్తుతం ఈ మహిళా బిల్లు పాస్ అయింది కదా అని ఎప్పుడో పెట్టే బిరియాని కోసం ఈ రోజు నుండి మహిళా ఆశావహ అభ్యర్థులు పస్తులు ఉండాల్సిందేనా. అలాకాకుండా ఇప్పటికిప్పుడు ఏమైనా పరిష్కార మార్గం ఉందా అని ఆలోచించాలి. మొదటిది జమ్మూకాశ్మీర్‌లో ఎలా ఈ డిలిమిటేషన్ అనే వైతరణి నదిని ఎలా దాటారు దాని ప్రకారం ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి. ప్రస్తుతం 2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. కనుక వాటి ప్రకారం దేశంలో ఇప్పుడున్న సీట్ల సంఖ్యలతోనే మహిళా రిజర్వేషన్లు అమలు చేయవచ్చు. ఇప్పటికే తెలంగాణ మున్సిపల్ శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా మరికొందరు మహిళల కోసం అవసరమైతే మా సీట్లనే త్యాగం చేస్తామని ఘనంగా ప్రకటిస్తున్నారు. వారు ప్రకటించినట్లుగానే 33 శాతం మహిళలకు లాటరీ ద్వారా గాని లేక ఆయా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్ల సంఖ్యను బట్టి నిర్ణయించవచ్చు. మహిళా ఓటర్ల సంఖ్యలో దేశంలోని ఏ నియోజకవర్గం తీసుకున్నా కూడా పురుషుల ఓట్లకు మహిళల ఓట్ల సంఖ్యకు వ్యత్యాసం అరశాతం లేక ఒక్క శాతం కంటే ఎక్కువ తేడా ఉండదు. కనుక ఇప్పుడు ఈ లెక్కల గొడవ ఎందుకు అనుకుంటే ఒకవేళ లెక్కలు తీసినా కూడా ఎవరైనా కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం ఉంటుంది. కనుక ప్రస్తుతం పంచాయతీరాజ్ వ్యవస్థలో చేస్తున్నట్లు లాటరీ పద్ధతిలో అవుతే దీన్ని ఎవరు కాదనరు. అలాగే రొటేషన్‌సిస్టం కూడా పెట్టుకోవచ్చు. అప్పుడు మంత్రుల మాటలకు విలువ ఉంటుంది. ఎవరి సీటుపోయినా వారు బాధపడాల్సిన అవసరం ఉండదు. ఇక ఇలా కాకుండా ఈరాజ్యాంగ సవరణ ద్వారా ఇది అమలు అయినప్పుడు అమలు అవుతుంది. ప్రజాప్రాతినిధ్య చట్టంలో ఒక చిన్న సవరణ ద్వారా ఎలాంటి రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ 1951 ప్రకారం మహిళా రిజర్వేషన్లు ఇవ్వవచ్చును. దాని గురించి లోక్‌సత్తా గత 20 ఏళ్లుగా పోరాడుతుంది. మొత్తం 1952 నుంచి ఇప్పటి వరకు అసెంబ్లీలకు పార్లమెంటుకు పోటీ చేసిన వారి మహిళల వివరాలు వారి గెలుపు శాతం కూడా గమనిస్తే పోటీ చేసే మహిళల గెలుపు శాతం పురుషుల కంటే ఎక్కువగా ఉందని అధికారిక లెక్కలు తెలుపుతున్నాయి. ప్రజాప్రతినిధ్యం చట్టంలో చిన్న మార్పుల ద్వారా మహిళా రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు ఎలా కల్పించవచ్చో ఆధారాలతో సహా ఒక నివేదిక రూపంలో లోక్‌సత్తా ఉద్యమ సంస్థ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. ఆ ప్రతిపాదనను దేశంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలకు, ఎమ్మెల్యేల ఎంపిలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రితో సహా పార్టీలకు అతీతంగా వారికి విజ్ఞప్తి చేస్తూనే ఉన్నారు. కానీ సులభమైన మార్గాన్ని విడిచిపెట్టి కఠినమైన రాజ్యాంగసవరణ అనే ఒక 'ఇనుపగుగ్గిళ్ల'ను మనదేశ ప్రజల చేత మింగిస్తున్నారు. మహిళా రిజర్వేషన్లు ఇవ్వడానికి ఇష్టం లేని సాంప్రదాయ రాజకీయ పక్షాలు ముఖ్యంగా అధికారంలో ఉన్న పక్షాలు రాజ్యాంగ సవరణకు వస్తున్నఅడ్డంకులను ఒక అవకాశంగా వాడుకుంటున్నాయి. ఆర్పి యాక్ట్‌లో చిన్నసవరణ చేసి ప్రతి పార్టీ 33 శాతంగాని లేక అంతకంటే మించికూడా నిర్ణయించిన మేరకు రిజర్వేషన్లు మహిళలకు ఇవ్వకపోతే వారి పార్టీ గుర్తింపురద్దు చేస్తామనే ఒక కండిషన్ పెడితే సరిపోతుంది. అన్ని పార్టీలు తప్పక మహిళలకు నిర్ణయించిన శాతం మేరకు ప్రాతినిధ్యం ఇవ్వాల్సి ఉంటుంది. ఈ ప్రతిపాదన తెచ్చినప్పుడల్లా కొందరు ఇందులో వాదన కూడా ఎందుకు తెస్తారు ఆడవాళ్లు మగవాళ్లతో పోటీ చేసే గెలవగలుగుతారా అనే ప్రశ్న మనముందు ఉంచుతారు. ప్రస్తుతం ఎలాంటి మహిళా రిజర్వేషన్లు లేకుండానే ప్రస్తుత పార్లమెంటులో 82 మంది మహిళలు ఉన్నారు. వారందరూ మహిళల మీద మహిళలే పోటీ చేసి గెలిచిన వారు కాదు కదా. చాలా మంది పురుషులతో పోటీ పడి గెలిచినవారున్నారు. కానీ వారిలో కొందరు రాజకీయ కటుంబ వారసులుగా వచ్చినవారు ఉంటారు. ఉదాహరణకు సుప్రియ సులే, కనిమొని, కల్వకుంట్ల కవిత, ఇలా ఒక 20, 30 మంది పేర్లను మనం చెప్పగలుగుతాం కానీ మిగతావారు ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం నుంచి రానివారు కూడా చాలా మంది పురుషులతో పోరాడి వివిధ రాష్ట్రాల శాసనసభలకు పార్లమెంటుకు గెలిచి వచ్చినవారే. మరి ఇలా ఎందుకు ప్రయత్నం చేయకూడదంటే మహిళా రిజర్వేషన్ల చిక్కుముడి ఎన్నిరోజులు వీడకపోతే పురుషాధిక్య సమాజంలో వారికి అంత మంచిది కనుక ఇలా సులభమైన పరిష్కారాలవైపు చూడరు. ముహూర్తం ఆసన్నమైన భావాలు ముందుకు వస్తే ఎలాంటి అవరోధాలు అడ్డంకులుగా మారకుండా ఉంటాయనడానికి నేటి మహిళా బిల్లు గురించి సన్నాయినొక్కులు నొక్కుతూనే తప్పనిసరి మద్దతు ఇవ్వాల్సిన పరిస్థితి అని రాజకీయ పార్టీలకు అనివార్యమైంది. దీన్ని మనం అర్థం చేసుకోవాలి. ఇప్పటికే ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నీ మహిళల పేరు మీదుగానే ఇవ్వడానికి ప్రధాన కారణం మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికే అని వేరేగా చెప్పనవసరం లేదు. మరొకసారి మహిళా ఓటు బ్యాంకును కొల్లగొట్టడానికి అన్ని రాజకీయ పక్షాలు తప్పనిసరిగా ఇప్పుడు వచ్చిన మహిళా బిల్లును ఆహ్వానించారు. దానికి అనుగుణంగా అనుకూలంగా ఓటు వేశారు. ఈ విజయాన్ని గమనిస్తే మనకు అర్థం అవుతుంది. మహిళలు అలాగే మహిళా అభ్యున్నతి కోరుకునే పురుషులు కూడా రాజకీయ పార్టీల మీద ఒత్తిడి పెడితే తప్పక ఆకాశంలో సగం అవకాశాల్లో సగం మహిళలకు దక్కుతాయని పార్లమెంటులో పాసైనా ఇప్పటి మహిళా బిల్లు ఒక ఉదాహరణ మాత్రమే. ఎలాగూ మహిళా రిజర్వేషన్ల బిల్లు పాస్ అయింది. కనుక అందులో పేర్కొన్నట్లుగానే 33 శాతం రిజర్వేషన్లు ఆయా రాజకీయ పార్టీలు మహిళలకు ఇస్తే సరిపోతుంది. ఇలా మరో 10, 15 ఏళ్ల తర్వాత అమలు కావలసిన రిజర్వేషన్లు రేపు 2024 ఎన్నికలకే అమలు చేయవచ్చును. రాజకీయ పక్షాలు ఆవైపుగా ఆలోచించాలి.

# వాస్తవికతకు దూరమవుతున్న కెనడా

**కనుమ ఎల్లారెడ్డి**

కెనడా కళ్ళు ఉండి చూడలేని కబోధి అని తెలుస్తోంది. నిజ్జార్ హత్య ఉదంతం రెండు దేశాల మధ్య చిచ్చుపెడుతోంది. భారత్ శాంతి కాముక దేశం అని పేరు. ఎట్టి పరిస్థితులలోనూ భారత్ ఉగ్రవాదచర్యలను ప్రోత్సహించదు. ఈ విషయం కెనడాకు చెప్పినా, కెనడా అపరిపక్వతగా వ్యవహరిస్తోంది. వాస్తవాలు అంగీకరించడం లేదు, తెలుసుకోవాలన్న స్థితి కూడా కెనడాకు లేదు. నిజ్జార్ భారతీయుడు అనే ఒక నెపం తప్పా మరేమి లేదు. కెనడాలో సిక్కు మతస్తులు ఎక్కువ. వారి మద్దతు కెనడా ప్రభుత్వానికి అత్యవసరం. అది గ్రహించే కెనడా సిక్కులకు మద్దతు పలుకుతోంది. పదే, పదే నిజ్జార్ హత్య వెనుకల భారత్ ఏజెంట్లు వున్నారని ట్రూడో అంటున్నారు. దానికి భారత విదేశాంగ మంత్రి యస్.జైశంకర్ నిజ్జార్ హత్య కంటే కెనడా ప్రభుత్వం ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, ఇది కెనడాకు మంచిది కాదని హితబోధ చేశారు. అయినా కెనడా, భారత్ హస్తం ఉందని పదే పదే చెబుతుండటంతో జైశంకర్ తీవ్రంగా ఖండించారు. అమెరికా పర్యటనలో ఉన్న జైశంకర్, భారత్ ఎప్పుడూ ఉగ్రవాదం ప్రోత్సహించదని, మేం వాస్తవాలు చెబుతున్నాం అని గట్టిగా చెప్పారు. కెనడా చాలా అపరిపక్వంగా మాట్లాడుతోందని నిజా నిజాలు చూడటం లేదని చెప్పారు. నిజ్జార్ హత్య వెనకాల భారత్ హస్తమే ఉంటే మేం ఉపేక్షించడం. అందుకు తగిన చర్యలు తీసుకునేవాళ్లం. అతని ఆటలు భారత్‌లో సాగకే కెనడాకు పారిపోయి తన ప్రాబల్యం చూపిస్తూ ఒకపక్క ట్రూడో ప్రభుత్వానికి అండగా ఉంటూ తన విధానాన్ని వ్యాపింపచేశాడు. ఇంకా ఎందరో భారత్‌లో పలు నేరాలుచేసి కెనడాలోఉన్నారు. వారిని తమకు అప్పగించాలని భారత్ చేసిన విజ్ఞప్తి కెనడాపట్టించుకోలేదు. నిజ్జార్ హత్యపై ఎటువంటి వాస్తవాలు చూపకుండా అనేక నిందలు వేస్తోంది. ఇది భారత్ చాలాతీవ్రంగా పరిగణిస్తోంది. కెనడాప్రభుత్వ ఉదాసీన వైఖరే ఇందుకుకారణం. భారత్ ఎట్టిపరిస్థితుల్లోనూ అబద్ధాలు చెప్పదు. నిజ్జార్‌హత్య ఆధారాలు అడుగుతుంటే నీళ్ల నములుతోంది.అక్కడే దానివైఫల్యం కనపడుతోంది. ఇందుకు భారత్‌ను వేలెత్తిచూపడం దాని అపరిపక్వత వైఖరే కారణం. ఈ విషయంలో ఎవరు ఏమనుకున్నా, అగ్రదేశానికి మా జవాబు చెప్పాం. దీనిపై తేల్చుకోవాల్సింది ఇక కెనడాయే. భారత్ ఎవరి చట్రంలోలేదు. నిజాలు వెల్లడిచేయడమే భారత్‌కుతెలుసు. మేం నాలుగు గోడల మధ్య లేం. నిజాలు చెప్పటమే మాకు తెలుసు. ఈ విషయం కెనడా గ్రహిస్తే మంచిది. మేం మరీ మరీ చెబుతున్నాం. నిజ్జార్ హత్యతో మాకు ఎటువంటి సంబంధం లేదు.

# అప్పులు-రాజధానిపై 'కాగ్' చెప్పిందేమిటి!

**బొల్లిముంత సాంబశివరావు**

రాష్ట్ర ప్రభుత్వ అప్పులు, రాజధాని ఏర్పాటు పైన వైసిపి, టిడిపి పార్టీల మధ్య తీవ్ర వాదోపవాదాలు, విమర్శలు నిరంతరం కొనసాగుతున్నాయి. అప్పులు మీ పాలనలో ఎక్కువ అంటే, మీ పాలనలోనే ఎక్కువ అంటూ విమర్శించుకుంటున్నారు. రాజధాని ప్రకటనలో చంద్రబాబు లాబీ ఆర్థిక ప్రయోజనాలు ఇమిడి ఉన్నాయని వైసిపి, రాజధాని మార్పు విషయంలో వైసిపి లాభి ప్రయోజనాలు ఉన్నాయని టిడిపిలు వాదులాడుకుంటున్నాయి. ఈ విమర్శల, ప్రతి విమర్శల నేపథ్యంలో కాగ్ నివేదిక వీటిపై నిగ్గు తేల్చిన విషయాలు ఏమిటన్నది చూద్దాం! ఎపి ఆర్థిక స్థితిగతులపై 31-3-22న కంట్రోలర్ అండ్ ఆడిటర్ (కాగ్) సమర్పించింది. ఇందులో రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, రెవిన్యూ, రవాణా, రాజధాని తదితర అంశాలను ప్రస్తావించింది. 2021-22 సంత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు, 3,72,503 కోట్లుగా ఉందని కాగ్ నివేదిక పేర్కొంది. ఇందులో 99% మేర రుణాలు 13.99% వడ్డీతో తీసుకున్నవని చెప్పింది. 2018 నుండి 2022 వరకు అంతర్గత రుణాలు77.54% పెరిగాయని నివేదిక వెల్లడించింది. గడిచిన ఐదుసంవత్సరాల్లో తలసరి రుణం 61% పెరిగిందని, బడ్జెటేతర రుణాలు కూడా కలుపుకుంటే తలసరి రుణభారం 92,796 రూపాయలుగా పేర్కొంది. వచ్చే ఏడేళ్లలో 1,29,817 కోట్ల రుణాల్ని తీర్చాల్సి ఉందని కాగ్ వివరించింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రెవిన్యూ ఖర్చులు 4.25% పెరిగాయి. మొత్తం అప్పుల్లో టిడిపి, వైసిపి ప్రభుత్వాలు చేసిన అప్పులను కూడా నివేదిక ప్రస్తావించింది. 2014-15 నుంచి 2019 ఫిబ్రవరి వరకు చంద్రబాబు ప్రభుత్వం చేసిన అప్పులు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్ర విభజన తర్వాత అప్పుల వాటాలో ఆంధ్రప్రదేశ్‌ది 97,123.93 కోట్లుగా ప్రస్తావించింది. 2014-15లో కొత్తగా చేసిన అప్పు 21,481 కోట్లు కాగా, పాత అప్పుల చెల్లింపు 9,099 కోట్లు, నికర అప్పు 1,48,743 కోట్లు. 2015-16లో కొత్త అప్పులు 77,265 కోట్లు ఉంటే తీర్చిన అప్పు 50,859 కోట్లు, నికర అప్పు 1,73,854 కోట్లు. 2016-17లో చేసిన అప్పు 93,619 కోట్లు అయితే తీర్చిన అప్పు 61,963 కోట్లు కాగా నికర అప్పు 2,01,314 కోట్లు, 2017-18లో చేసిన కొత్త అప్పు 1,33,687 కోట్లు, తీర్చిన అప్పు 1,08,853 కోట్లు. నికర అప్పు 2,23,706 కోట్లు. 2018-19లో చేసిన అప్పు 1,36,084 కోట్లు, పాత అప్పుల తీర్చినది 97,940 కోట్లు. నికర అప్పు2,37,510 కోట్లు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన అప్పులు ఇలా ఉన్నాయి. 2019-20లో కొత్తగా చేసిన 1,57,859 కోట్లు కాగా, పాత అప్పులు తీర్చింది 1,13,197 కోట్లు. పాత అప్పుతో కలిపి నికర అప్పు 3,01,802కోట్లు. అది 2020-21లో 3,60,333 కోట్లకు, 2021-22కి 3,98,903కోట్లకు నికర అప్పు చేరుకుంది. 2023 నాటికి రాష్ట్రం మొత్తం అప్పు 4,42 లక్షల కోట్లని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రకటించారు. ఇందులో చంద్రబాబు ప్రభుత్వం చేసిన 2,37,510 కోట్లు కాగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసింది 2 లక్షల 5 వేల కోట్లు. టిడిపి వైసిపి ప్రభుత్వం చేసిన అప్పులు ఇంకా ఎక్కువగా చెబుతున్నది. టిడిపి, వైసిపి చేసిన అప్పులు అత్యధిక మొత్తం వడ్డీల చెల్లింపులకే వినియోగించటం గమనించాల్సిన అంశం. వడ్డీలభారం ఏవిధంగా ఉంది వెల్లడౌతోంది. కేంద్ర ప్రభుత్వం పంచాయితీలకు ఇచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బకాయిలకు జమ చేసిందని చెబుతున్నారు. పరిమితికి మించి అప్పులు ఉండటంవలన రాష్ట్రం అప్పుల పాలైందని, ఉద్యోగులకు సకాలంలో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని తన నివేదికలో కాగ్ పొందుపర్చింది. ఇందుకు కారణం సంక్షేమ పథకాలుగా పేర్కొంటూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి 7 నెలల్లో రాష్ట్రానికి వచ్చిన మొత్తం రాబడులు 1,25,111 కోట్లు కాగా, అందులో సగం సంక్షేమ పథకాలకు ఉపయోగించారని, మిగతా సగం పాతఅప్పుల మీద వడ్డీలు చెల్లించటానికి, సబ్సిడి బిల్లులు, ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు వినియోగించారని, కేవలం 8,739కోట్లు మాత్రమే పెట్టుబడి వ్యయం చేశారని పేర్కొంది. సంక్షేమ పథకాల వల్లే రాష్ట్రం అప్పుల పాలైందని కాగ్ చెప్పటం సరైన విశ్లేషణ కాదు. బడా పెట్టుబడిదారులకు ఇస్తున్న లక్షల కోట్ల రాయితీలను గమనిస్తే, సంక్షేమ పథకాలకు ఇచ్చేది చాలా తక్కువ. ప్రజల చేతుల్లో డబ్బులు అందటం వలన మార్కెట్‌లో ప్రజల కొనుగోలుశక్తి పెరిగిన రాష్ట్ర ఆదాయం పెరుగుతుంది. అందువల్ల సంక్షేమ పథకాలు రాష్ట్ర అప్పులకు కారణం కాదు. సంక్షేమ పథకాల అవసరం లేకుండా ప్రజల ఆర్థిక పరిస్థితి పెరిగే విధంగా భూసంస్కరణలు అమలు జరపకపోవటం, ఉపాధి అవకాశాలు కల్పించకపోవటం, పారిశ్రామిక విస్తరణకుచర్యలు తీసుకోకపోవటం వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి, పరిశ్రమాధిపతులకు రాయితీలు కారణంగా రాష్ట్రం అప్పుల పాలైంది. గత టిటిపిప్రభుత్వం, నేటి వైసిపి ప్రభుత్వం, ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలే. రెండు ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారుల, భూస్వాముల ప్రయోజనాలు కాపాడేవే. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వీరి ప్రయోజనాల కోసం ఉపయోగించటం వల్లే రాష్ట్రం అప్పుల పాలైంది. టిడిపి, వైసిపి ప్రభుత్వాలు అప్పులపై అప్పులు చేస్తూ ప్రజలపై రుణభారం మోపుతున్నాయి. ప్రజలుఉద్యమాల్లోకి రాకుండా తమ చుట్టూ తిప్పుకునేందుకే సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్నాయి. అమరావతి రాజధాని గురించి కూడా తన నివేదికలో కాగ్ పేర్కొన్నది. అమరావతిరాజధాని అనేది రాష్ట్రంపై అంతులేని ఆర్థిక భారాన్నిమోపుతుందని కాగ్ నివేదిక హెచ్చరికచేసింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు తక్షణం, బహిష్యత్తులోనూ మోయలేని ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని నివేదిక స్పష్టంచేసింది. గ్రీన్ ఫీల్డ్ రాజధాని పేరుతో నిపుణుల కమిటీసిఫార్సులకు విరుద్ధంగా ప్రభుత్వభూములు విస్తారంగా ఉండే భూముల ప్రాంతాన్ని వదిలి వేసి బయట వ్యక్తుల నుంచి చాలా ఎక్కువ భూములను పూలింగ్ పేరుతో సేకరించిందని స్పష్టంచేసింది. రాజధాని విషయంలో టిడిపి ప్రభుత్వం అనుసరించిన విధానాలను, భూసేకరణను కాగ్ తీవ్రంగాతప్పుపట్టింది. తగిన విధానం లేకుండా నామినేషన్లపై మాస్టర్ ప్లాన్ కన్సల్టెంట్ ఎంపిక, ఆర్థిక ప్రణాళికలేకుండా సిఆర్‌డిఎ 33,476కోట్ల ప్యాకేజీ ఒప్పందాలను తప్పుపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా జలవనరుల పరిధిలో అనధికారిక గ్రీవెన్స్ సెల్ నిర్మాణం చేపట్టి పనులను 2017 నుంచి 2019 వరకు ప్రారంభించలేదని వెల్లడించింది. కాంట్రాక్ట్ పనుల్లో 1,282.83 కోట్లు అడ్డగోలుగా అడ్వాన్స్‌లు ఇచ్చిందని నామినేషన్లపై కన్సల్టెన్సీలకు, కన్సల్టెట్లకు ధారపోసింది. 28.96 కోట్లుగా నివేదిక వెల్లడించింది. అంతే కాకుండా లోపభూయిష్టంగా డిపిఆర్ ఉన్నాయని, కేంద్రం వివరణ కోరినా స్పందించలేదని, అమరావతిలో పేదలకు, రైతులకు కౌలు చెల్లింపుల్లోనూ అక్రమాలు జరిగాయని నివేదిక వెల్లడించింది.

'కాగ్' నివేదిక రాజధానిగా అమరావతిని ప్రకటించటాన్ని తప్పుపట్టింది. శివరామకృష్ణ కమిషన్ సిఫార్సులకు, నిపుణుల సూచనలకు భిన్నంగా చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవటం సరికాదని, ఆ నిర్ణయంలో స్వార్థపర ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొంది. 'కాగ్' నివేదికను వైసిపి, టిడిపి పార్టీలు తమకు అనుకూలంగా ఉన్న భాగాలను తీసుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ అప్పుల గురించి కాగ్ పేర్కొన్న దాన్ని తీసుకుని తన రాజకీయ ప్రయోజనం కోసం వైసిపి ప్రభుత్వంపై టిడిపి విమర్శలకు ఉపయోగించుకుంటున్నది. రాజధాని విషయంపై టిడిపిపై విమర్శ కోసం కాగ్ పేర్కొన్న దాన్ని వైసిపి ఉపయోగిస్తున్నది. ఈ రెండు పార్టీలు కాగ్ నివేదికను తమ రాజకీయ ప్రయోజనాల కోణంలోనే చూస్తున్నాయి తప్ప అప్పులు, రాజధాని విషయంలో తమ తప్పుడు విధానాలను అంగీకరించే స్థితిలో లేవు.

## రాజస్థాన్, కేరళ, గుజరాత్, ఉత్తరాఖండ్, జమ్మూకాశ్మీర్‌లలో మహిళల ఆయుర్దాయం ఎక్కువ!

**న్యూఢిల్లీ, అక్టోబరు2:** సాధారణంగా పురుషులతో పోలిస్తే మహిళల ఆయుర్దాయం మెజారిటీ కేసుల్లో కొంచెం తక్కువగా ఉంటుంది. కానీ, మనదేశంలోని కొన్ని రాష్ట్రాల్లో మహిళల ఆయుర్దాయం పురుషులతో పోలిస్తే ఎక్కువగా ఉంటున్నట్లు యూఎన్‌పిఎ ఇండియా ఏజింగ్ రిపోర్ట్ 2023 తెలిపింది. ప్రస్తుత వృద్ధాప్య జనాభా, వృద్ధుల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై ఈ నివేదిక దృష్టి సారించింది. రాజస్థాన్, హర్యానా, గుజరాత్, ఉత్తరాఖండ్, కేరళ, హిమాచల్ ప్రదేశ్, జమ్మూకాశ్మీర్‌లో 60 యేళ్ల మహిళల ఆయుర్దాయం అక్కడి నుంచి 20 ఏళ్లుగా ఉంటోంది. 60 ఏళ్ల వ్యక్తి మరో 18.3 ఏళ్లు సగటున జీవించవచ్చు. విడిగా మహిళల్లో అయితే 19 ఏళ్లు ఉంటే, పురుషుల్లో ఇది 17.5 ఏళ్లుగానే ఉంది అని ఈ నివేదిక తెలిపింది. ఇక ఇక్కడ చెప్పుకున్న రాష్ట్రాల్లో అయితే 60 ఏళ్ల మహిళలు, ఇంకా 20 ఏళ్లకు పైనే జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. 2050 నాటికి మనదేశంలో వృద్ధాప్య జనాభా రెట్టింపై, మొత్తం జనాభాలో 20 శాతానికి చేరుకుంటుందని ఈ నివేదిక అంచనావేసింది. 2022 నాటికి 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు 14.9 కోట్ల మంది ఉన్నారు. దేశ జనాభాలో ఇది 10.5 శాతానికి సమానం. 2050 నాటికి వీరి సంఖ్య 20.8 శాతానికి చేరుకుంటుంది. అంటే సంఖ్యా పరంగా 34.7 కోట్ల మంది వృద్ధ జనాభా పెరుగుతుందన్న మాట.



గాంధీజయంతి సందర్భంగా న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా



సోమవారం జమ్మూలో స్కూలు పిల్లలు మహాత్మాగాంధీకి నివాళులర్పించిన దృశ్యం

## ప్రజల వాక్స్వాతంత్ర్యాన్ని హరించివేస్తున్న ట్రూడో

### 'స్పేస్ ఎక్స్' సిఇఒ ఎలాన్ మస్క్ విమర్శ

**ఒట్టావా, అక్టోబరు 2:** కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడోపై స్పేస్‌ఎక్స్ వ్యవస్థాపకుడు , సిఇఒ ఎలాన్ మస్క్ విరుచుకుపడ్డారు. వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేస్తున్నారని దుయ్యబట్టారు. ఇది సిగ్గుచేటు చర్య అని విమర్శించారు. ఆన్‌లైన్ స్ట్రీమింగ్ కంపెనీలు ఖచ్చితంగా ప్రభుత్వం వద్ద రిజిస్టర్ చేసుకోవాలని ఇటీవల ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీన్ని ప్రముఖ జర్నలిస్ట్ గ్లెన్ గ్రీన్‌వాల్డ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. దీనికి స్పందిస్తూ మస్క్‌పై వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో అత్యంత అణచివేతతో కూడిన



ఆన్‌లైన్ సెన్సార్‌షిప్ నిబంధనలు కెనడాలో ఉన్నాయని గ్లెన్ తన పోస్టులో రాసుకొచ్చారు. పాడ్‌కాస్ట్‌లను అందించే స్ట్రీమింగ్ సంస్థలపై నియంత్రణ కోసం ట్రూడో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా కంపెనీలు ప్రభుత్వం వద్ద అధికారికంగా నమోదు చేసుకోవాలని ఆదేశించినట్లు వెల్లడించారు. దీనిపై మస్క్ స్పందిస్తూ కెనడాలో వాక్ స్వేచ్ఛను అణచివేసేందుకు ట్రూడో ప్రయత్నిస్తున్నారు. సిగ్గుచేటు అని రాసుకొచ్చారు. ఇలా వాక్ స్వేచ్ఛపై ట్రూడో ప్రభుత్వం దాడి చేస్తోందంటూ గతంలోనూ విమర్శలున్నాయి. కొవిడ్ వ్యాక్సిన్లను తప్పనిసరి చేస్తూ 2022 ఫిబ్రవరిలో కెనడా ప్రభుత్వం తీసుకొచ్చిన ఆదేశాలను అక్కడి ట్రక్కు డ్రైవర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. వీరిని అణచివేసేందుకు కెనడా చరిత్రలోనే ట్రూడో తొలిసారి ఎమర్జెన్సీ అధికారాలను అమలు చేశారు. మరోవైపు భారత్, కెనడా మధ్య దౌత్యసంబంధాలు రోజురోజుకీ దిగజారుతున్న విషయం తెలిసిందే. ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల హస్తం ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలు ఇరు దేశాల మధ్య నిప్పు రాజేశాయి. వీటిని తీవ్రంగా ఖండించిన భారత్ ఆధారాలు చూపించాలని బలంగా డిమాండ్ చేస్తోంది.

ఈ క్రమంలో భారత్ ఇప్పటికే ఆ దేశవాసులకు వీసా సేవలను నిలిపివేసింది. మరోవైపు భారత్‌లోని కెనడా సీనియర్ దౌత్యాధికారిని తిప్పి పంపింది. ఇక్కడ కెనడా దౌత్య సిబ్బంది సంఖ్యను తగ్గించుకోవాలని సూచించింది.

# మహాత్మునికి దేశ ప్రజల నివాళులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** జాతిపిత మహాత్మాగాంధీ 154వ జయంతి సందర్భంగా యావద్దేశం ఆయనను స్మరించుకుంటోంది. రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీ తదితరులు సోమవారం ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌కు చేరుకుని గాంధీజీ స్మారకస్థలి వద్ద అంజలి ఘటించారు. భారతీయులతోపాటు పలువురు విదేశీ నేతలు, ప్రతినిధులు కూడా మహాత్ముడి సేవలను గుర్తుచేసుకుని సామాజిక మాధ్యమాల్లో ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ సిద్ధాంతాలు కేవలం ఆలోచనల్లో నుంచి వచ్చినవి కాదని, నిరంతర అభ్యాస ఫలితాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము అన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రకారం.. జీవితానికి ఉపయోగపడని తత్వం.. 'ధూళి వంటి నిర్జీవమైనదే'. మహాత్ముడి మాటలు, చేతలు, ఆలోచనల్లో ఐకమత్యమే స్ఫురించేదని, అందుకే ప్రస్తుతానికి కూడా ఆయన ఆలోచనలు మనకు ఉపయోగపడుతున్నాయని ముర్ము అన్నారు.

### జాతిపిత బోధనలు.. మన మార్గాన్ని వెలిగించాయి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నివాళులర్పిస్తూ.. గాంధీ జయంతి సందర్భంగా ఆ మహాత్ముడికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నా, ఆయన బోధనలు మన మార్గాన్ని ఎల్లప్పుడూ ప్రకాశింపజేస్తూనే ఉంటాయని అన్నారు. యావత్ ప్రపంచంపై ఆయన చెరగని ముద్ర వేశారన్నారు. ఐకమత్య స్ఫూర్తి, దయ వంటి సుగుణాలను మరింతగా వ్యాప్తి చేసేలా ఆయన ప్రేరేపించారని అన్నారు. మహాత్ముడి కలలను సాకారం చేసేందుకు మనమంతా కృషి చేద్దాం.. గాంధీ సిద్ధాంతాలను అనుసరిస్తూ మన మధ్య ఐకమత్యాన్ని, సామరస్యాన్ని పెంచుకుందామని, అలాగే యువతరం స్వప్నాలను నెరవేరుద్దామని ప్రధాని అన్నారు. సత్యం, అహింస, సామరస్యంతో భారత్‌ను ఏకం చేసే మార్గాన్ని మహాత్ముడు మనకు చూపించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. బాపు జయంతి సందర్భంగా ఆయన శతికోటి వందనాలంటూ ఆయన నివాళులర్పించారు. చిరస్థాయిగా నిలిచిన మహాత్మాగాంధీ జీవితం మనలను కదిలిస్తుందని భారత్‌లోని అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి గాంధీజీకి నివాళులర్పించారు.ఆయన అహింసా సందేశం.. ప్రపంచవ్యాప్తంగా సమానత్వం, న్యాయం కోసం ఓ ఆశాజ్యోతిని గాంధీజీ వెలిగించారన్నారు. మార్టిన్ లూథర్‌కింగ్, అమెరికా పౌర హక్కుల ఉద్యమంపై గాంధీజీ పెనుప్రభావం చూపించారని, ఆయన ఆదర్శాలకు ఎంతశక్తిఉందో చెప్పేందుకు ఇదే నిదర్శనమన్నారు.

## కొంపముంచిన గూగుల్ మ్యాప్ ఇద్దరు డాక్టర్లు మృతి

**తిరువంతపురం, అక్టోబరు 2:** కేరళలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. గూగుల్ మ్యాప్‌ను అనుసరిస్తున్న కారు ఎడమవైపుకు వెళ్లాల్సి ఉండగా పొరపాటున నేరుగా వెళ్లడంతో కారు పెరియార్



నదిలో మునిగిపోయింది. ఈ ప్రమాదంలో ఇద్దరు డాక్టర్లు మృతి చెందగా మరో ముగ్గురు మాత్రం సురక్షితంగా బయటపడ్డారని పోలీసులు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు డాక్టర్లతో పాటు మరో ముగ్గురు కలిసి హోరువానలో కారులో వెళుతున్నారు. వీరు కొచ్చిన్ నుంచి కొండగల్లూర్ గూగుల్ మ్యాప్ ఆధారంగా తిరిగి వెళుతుండగా వర్షం మరింత జోరుగా కురిసింది. మధ్యలో వారు ఎడమవైపు వెళ్లాలని మ్యాప్ సూచించగా వారు పొరపాటున నేరుగా వెళ్లిపోయారు. ఎదురుగా మొత్తం నీరు కనిపిస్తున్నప్పటికీ అక్కడ రోడ్డు నీటిలో మునిగి ఉంటుందని భావించి కారును అలాగే ముందుకు పోనిచ్చారు. కారు నీటిలోకి వెళ్లిన క్షణాల వ్యవధిలోనే ఒదులోకి జారుకుని పూర్తిగా మునిగిపోయింది. కారు మునిగిపోవడాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు ఫోన్ చేయగా, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వారిలో ముగ్గురు మాత్రం చిన్న చిన్న గాయాలతో బయటపడ్డారని, వారిని స్థానిక ఆసుపత్రికి తరలించామన్నారు. మిగిలిన ఇద్దరు మాత్రం ఆ నీటిలో గల్లంతయ్యారన్నారు. గజ ఈతగాళ్లు రంగంలోకి దిగి నదిలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టగా వారిద్దరు అప్పటికే మృతిచెందడంతో మృతదేహాలను మాత్రం వెలికితీశారు. మృతులు అద్వైత్ (29), అజ్మల్ (29) ఇద్దరూ కొచ్చిన్‌లో ఒకే ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లుగా పనిచేస్తున్నారని పోలీసులు తెలిపారు.

## ఢిల్లీ పోలీసుల అదుపులో కరుడుగట్టిన ఐసిస్ ఉగ్రవాది

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు కీలక ముందడుగు వేశారు. కరుడుగట్టిన ఐఎస్ఐఎస్ ఉగ్రవాది షానవాజ్ అలియాస్ షఫీ ఉజామా(32)ను అరెస్టు చేశారు.



అతడిని మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాదిగా జాతీయ దర్యాప్తు సంస్థ లోగడే ప్రకటించింది. అతడి తలపై రూ.3 లక్షల రివార్డు ఉంది. పుణె ఐసిస్ మాడ్యూల్ కేసులో ఎన్ఐఎ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్నాడు. పుణె పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడి కోసం ఎప్పటి నుంచో వేట కొనసాగుతోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరిని కూడా ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఢిల్లీకి చెందిన షఫీ ఉజామా వృత్తిరీత్యా ఇంజనీర్, పుణె కేసులో పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకున్న అతడు ఢిల్లీలో తలదాచుకుంటున్నాడు. విదేశాల్లోని వారి ఆదేశాలకు అనుగుణంగా ఉత్తరాదిన ఉగ్రదాడులకు పన్నాగం పన్నినట్లు పోలీసులు తెలుసుకున్నారు. ఐఇడిల తయారీలో వినియోగించే పేలుడు పదార్థాలను అతడి నుంచి స్వాధీనం చేసుకున్నారు. షఫీ ఉజామా, మరో ఇద్దరిని పుణె మాడ్యూల్ కేసులో కొత్రూడ్ పోలీసులు జులై 18న అరెస్ట్ చేశారు. పోలీసు వాహనం నుంచి షఫీ కిందకు దూకేసి తప్పించుకోగా, ఇన్నాళ్లకు మళ్లీ చిక్కాడు.

## నేడు సిద్దిపేటలో పట్టాలెక్కనున్న రైలు

### ప్రారంభానికి సర్వం సిద్ధం - రోజుకు రెండు మార్లు రాకపోకలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట ప్రజలు దశాబ్దాల కాలంగా ఎదురు చూస్తున్న రైలు కల నేటితో సాకారం కానుంది. మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి రైల్వే మార్గంలో భాగంగా సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలు ఈనెల 3న ప్రారంభం కానుంది. రైల్వే ట్రాక్, స్టేషన్ల నిర్మాణం పూర్తి కావడంతో సిద్దిపేటకు పుష్-పుల్ డీజిల్ రైలు పట్టాలెక్కనుంది. దశాబ్దాల కాలంగా సిద్దిపేటకు రైలు కూత ఎన్నికల నినాదం మిగిలిపోవడంతో బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి రాగానే సిఎం కెసిఆర్, మంత్రి తన్నీరు హరీష్‌రావులు ప్రత్యేక చొరవ ఫలితంగా పనులు ముమ్మరంగా సాగాయి. సుమారు 1160 కోట్ల అంచనా వ్యయంతో రైల్వే లైన్ పనులు చేపట్టి పూర్తి చేశారు. సిద్దిపేట నుంచి హైదారాబాద్ 116 కిలో మీటర్ల మేర రైలు ప్రయాణించనుంది. సిద్దిపేట నుంచి ప్రారంభమయ్యే రైలు దుద్దెడ, లకుడారం, కొడకండ్ల, గజ్వేల్, బేగంపేట, పోచారం, మనోహరాబాద్, మేడ్చల్, గుండ్లపోచంపల్లి, బొల్లారం, మల్కాజిగిరి స్టేషన్ల మీదుగా కాచిగూడకు చేరుకుంటుంది. సిద్దిపేటకు రైలు కూత వస్తుండడంతో ఈ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు రైలును ప్రారంభించడానికి సంబంధితశాఖ అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. సిద్దిపేట నుంచి ప్రతి రోజు ఉదయం 6-45 గంటలకు, సాయంత్రం 5-45 గంటలకు బయలు దేరి హైదారాబాద్ వెళ్తుంది. ప్రస్తుతం డీజిల్ రైలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రయాణ సమయం 3 గంటలు పడుతుందని సంబంధిత అధికారులు తెలిపారు. కాగా సిద్దిపేట నుంచి రైలును ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిజామాబాద్ నుంచి మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్‌గా ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. సిద్దిపేట నుంచి కాచిగూడ వరకు త్వరలోనే రూ.150 కోట్లతో



ఎలక్ట్రిఫికేషన్ పనులు ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఎలక్ట్రిఫికేషన్ పనులు పూర్తి అయితే సిద్దిపేట నుంచి గంటన్నరలోపే రైలు ప్రయాణంలో హైదారాబాద్‌కు చేరుకుంటారని వివరించారు.

త్వరలో సిద్దిపేట నుంచి బెంగూళురు, తిరుపతికి రైలే నడిచే విధంగా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. దశాబ్ధాల కాలంగా ఎన్నికల నినాదాలకే పరిమితమైన సిద్దిపేట రైలు కల నెరవేరడంతో మంత్రి హరీష్‌రావు సంతోషం వ్యక్తం చేశారు.





## దేశంలో కరోనా తాజా కేసులు -36

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, అక్టోబర్2:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 36 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,98,874కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,66,411మంది కోలుకోగా 431మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,32,032కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.82 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,71,616కి చేరగా, 80,22, 919మంది వరకు కోలుకున్నారు. 1,48,561 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,07,308కి చేరింది. అందులో 68,35, 244మంది కోలుకున్నారు. 72,043మంది మరణించారు.

## విమాన ప్రమాదంలో భారతీయ బిలియనీర్ సహా ఆరుగురు దుర్మరణం

**హరారే, అక్టోబరు 2:** జింబ్వాలో ఘోర విమాన ప్రమాదం చోటు చేసుకున్నది. ఈ ఘటనలో భారత సంతతికి చెందిన బిలియనీర్, ఆయన తనయుడితో పాటు మరో నలుగురు దుర్మరణం చెందారు. భారత్‌కు చెందిన హర్పాల్‌సింగ్ రంధావా రియోజిమ్ పేరుతో మైనింగ్ కంపెనీని నిర్వహిస్తున్నారు. అలాగే నికెల్, రాగి తదితర లోహాలను శుద్ధి చేస్తుంటారు. జింబాబ్వే రాజధాని హరారే నుంచి మురోవా వజ్రాల గనికి వెళుతుండగా ప్రైవేట్ జెట్‌లో వెళుతున్న సమయంలో మషావా ప్రాంతంలో విమానం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో విమానంలో ఉన్న ఆరుగురు మరణించారు. ఈ ఘటనకు గురైన విమానాన్ని సెసెనా 206గా గుర్తించారు. ఈ సింగిల్ ఇంజిన్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు, సాంకేతిక లోపంతో విమానం గాల్లో ఉన్న సమయంలోనే పేలిపోయినట్లు తెలుస్తున్నది. ఈ ఘటనలో హర్పాల్‌తో పాటు ఆయన తనయుడు, మరో





నలుగురు మృతి చెందారని రంధావా స్నేహితుడు, సినీనిర్మాతల హోప్‌వెల్ చినోనో తెలిపారు. అలాగే కంపెనీ సైతం ఓ ప్రకటన విడుదల చేసింది. విమాన ప్రమాదానికి కారణాలను తెలుసుకుంటున్నట్లు పేర్కొంది.



## యుఎస్‌లోని డెట్రాయిట్‌లో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం చంద్రబాబు అరెస్టును నిరసిస్తూసోమవారం వివిధ దేశాల్లో పార్టీ నాయకులు, చంద్రబాబు అభిమానులు నిరసన దీక్ష చేపట్టారు.. యుఎస్ఎలోని ఫిలాన్‌డెల్ ఫియాలో' నారీ ఫర్‌నారా' కార్యక్రమం చేపట్టారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొని చంద్రబాబుకు దీక్షకు మద్దతుగా సంఘీభావం ప్రకటించారు. అదేవిధంగా డెట్రాయిట్‌లో తెలుగు శ్రేణులు, తెలుగువారు ప్రదర్శన నిర్వహించి చంద్రబాబు కుటుంబానికి తోడుగా మేం ఉన్నామంటూ నినాదాలు చేశారు. చంద్రబాబుకు వెంటనే విడుదల చేయాలని కోరారు. యుకెలోని బ్రిస్టాల్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో చంద్రబాబుకు మద్దతుగా ప్రదర్శన చేశారు. లండన్ పార్లమెంట్ ఎదురుగా ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 'సత్యమేవ జయతే' దీక్షను చేపట్టారు.. అక్రమంగా అరెస్టయిన చంద్రబాబు రాజమహేంద్రవరం జైలులో చేసిన దీక్షకు సంఘీభావం తెలుపుతున్నామని ప్రకటించారు.. ఈ సందర్భంగా లండన్‌ను ఆందోళన చేసిన తెలుగువారిని కలిసినవారిలో యుకెలో భారత రాయబారి దొరైస్వామి, స్థానిక భారత సంతతి ఎంపి వీరేంద్ర శర్మ తదితరులు ఉన్నారు. జర్మనీ సెంట్రల్ లోకేషన్‌లో ప్రతిభ అనే తెలుగు ఉద్యోగి చంద్రబాబు నాయుడు దౌర్జన్యంగా అన్యాయంగా జైలులో పెట్టారని అన్నారు.

## బిసి రిజర్వేషన్ బిల్లుకోసం ఉద్యమిస్తాం

### సామాజిక న్యాయ జెఎసి అధ్యక్షుడు ప్రొ.ప్రభంజన్‌యాదవ్

**హైదరాబాద్, అక్టోబరు 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ మెడలు వంచైనా సరే చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు చర్యలు చేపట్టేందుకు దేశవ్యాప్తంగా బీసీలంతా ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని సామాజిక న్యాయజేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 2023-2024లోపు



శాసనసభ, పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు రిజర్వేషన్‌లు సాధించాలనే సంకల్పంతో 101 మంది మేధావులు, సామాజిక-రాజకీయ ముఖ్యులతో రౌండ్‌టేబుల్ సమావేశం సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో పలు డిమాండ్లను ఆమోదించారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను చేపట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని, అన్ని విశ్వవిద్యాలయాల్లో, జిల్లా ప్రధాన కేంద్రాలలలో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించాలని, రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ర్యాలీలు నిర్వహించాలని, మహిళా రిజర్వేషన్ బిల్లులో బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలకు కూడా రిజర్వేషన్‌లను కల్పించాలని, కులగణన వెంటనే చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. బీసీ రిజర్వేషన్‌లు సాధించుకునేందుకు ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లోని 33 జిల్లాల్లోను డిమాండ్ల సాధన కోసం వివిధ రూపాల్లో ఆందోళన చేపడుతామని సమావేశం హెచ్చరించింది. ఈ సమావేశంలో వంగా రాములు గౌడ్, మేకపోతుల నరేందర్‌గౌడ్, బత్తుల సిద్దేశ్వర్, పిట్ల నాగేశ్‌ముదిరాజ్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, వెన్నెపూజ పరుశురాజ్, సోగరా బేగం, దాసోజు లలిత, రోజా నేతా, ఆకుల పద్మ,నాగుల శ్రీనివాస్‌యాదవ్, ఎలిచాల దత్తాత్రేయ, నిమ్మల వీరన్న, బాలాజీ నాయక్, మేడి రమణ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

## చర్చిపైకప్పు కూలి 10 మంది మృతి - 60 మందికిపైగా గాయాలు



**మెక్సికో, అక్టోబరు 2:** మెక్సికోలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ చర్చి పైకప్పు కూలి పది మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మందది తీవ్రగాయాలపాలయ్యారు. తామౌలిపాస్ రాష్ట్రం సియుడాడ్ మదెరో నగరంలో ఈ ఘటన చోటు చేసుకుంది. స్థానిక శాంటాక్రూజ్ చర్చి లో 100 మందికి పైగా స్థానికులు ప్రత్యేక ప్రార్థనలోన్ల పాల్గొన్నారు. ఆ సమయంలో చర్చి పైకప్పు ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ముగ్గురు చిన్నారులు సహా మొత్తం 10 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 60 మంది తతీవ్రంగా గాయపడ్డారు. మరో 30 మంది శిథిలాల కింద చిక్కుకున్నారు. రంగంలోకి దిగిన సహాయ బృందాలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## బీహార్‌లో ఒబిసి, ఇబిసిలే 63 శాతం - కులగణన సర్వేలో వెల్లడి

**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లో కులగణన సర్వే నివేదికను ప్రభుత్వం విడుదల చేసింది. ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిపి రాష్ట్ర జనాభాలో 63 శాతంగా ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. ఈ రిపోర్టును రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిషనర్ వివేక్ సింగ్ సోమవారం విడుదల చేశారు. తాజా నివేదిక ప్రకారం బీహార్ రాష్ట్ర జనాభా దాదాపు 13.07 కోట్లు. వీరిలో అత్యంత వెనుకబడిన తరగతుల వారు 36 శాతంగా ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల వారి వాటా 27.13 శాతంగా తేలింది. కులాలవారీగా చూస్తే ఒబిసి వర్గానికి చెందిన యాదవుల జనాభా అత్యధికంగా ఉందని నివేదిక తెలిపింది. మొత్తం రాష్ట్ర జనాభాలో వీరి వాటా 14.27 శాతంగా ఉన్నట్లు పేర్కొంది. షెడ్యూల్డ్ కులాల జనాభా 19.7 శాతం. షెడ్యూల్డ్ తెగల జనాభా 1.7 శాతంగా నమోదైంది. జనరల్ కేటగిరీకి చెందిన వారి జనాభా 15.5 శాతంగా ఉన్నట్లు తేలింది. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడం వీలుకాదని కేంద్ర ప్రభుత్వం తేల్చి చెప్పిన విషయం తెలిసిందే. దీంతో తమ రాష్ట్రంలో ఈ ప్రక్రియ చేపడతామని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ గత ఏడాది జూన్‌లో ప్రకటించారు. ఈ యేడాది జనవరిలో కులాలవారీగా జనాభా లెక్కల సేకరణ ప్రారంభమైంది.



రాష్ట్రంలోని 38 జిల్లాల్లో, రెండు దశల్లో ఈ ప్రక్రియ పూర్తి చేశారు. అయితే, కులగణను వ్యతిరేకిస్తూ పాట్నా హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. న్యాయస్థానం వాటిని కొట్టివేస్తూ సర్వేకు అనుమతించింది. దీంతో ఈ విషయం సుప్రీంకోర్టుకు వెళ్లింది. ప్రస్తుతం ఈ అంశం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలో ఉంది. కులగణన నివేదిక నేపథ్యంలో అధికార కూటమిలోని భాగస్వామ్య పక్షాలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు నితీశ్‌కుమార్ సోమవారం మీడియాతో అన్నారు.

# ఏపీ మిస్టర్స్ ఇండియా టైటిల్ విన్నర్ గాయత్రీ

## ఢిల్లీలో జరిగిన మిస్టర్స్ ఇండియా పోటీలో పాల్గొన్న గాయత్రీ

**గోకవరం,అక్టోబర్ 2ప్రభాత వార్త**



ఢిల్లీ స్థాయిలో జరిగిన పోటీలో ప్రతిభ చూపారు.. ఇద్దరు పిల్లలు తల్లిగా, గృహిణిగా ఉంటూ ఏపీ మిస్టర్స్ ఇండియా టైటిల్ గెలుచుకున్నారు.. తన రచనల ద్వారా సమాజ సేవలో ముందడుగు వేస్తూనే, ఇప్పుడు మరో మెట్టుకు పైకి ఎక్కారు.. ఏపీ మిస్టర్స్ ఇండియా టైటిల్ విన్నర్ గాయత్రి మీడియాకు చెప్పిన వివరాలు... గోకవరం గ్రామానికి చెందిన గాయత్రీ శ్రీధర్ స్వతహాగా వివిధ పుస్తకాలు రాస్తూ రచయితగా పేరు ఉంది. వీటిలో సమాజ సేవకు నాలుగు అవార్డులు తీసుకోవడం జరిగింది. మరో పక్క ఇద్దరు పిల్లలకు తల్లిగా, గృహిణిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తమ పిల్లలు ఫ్యాషన్ రంగంలో రాణిస్తుండడంతో తాను కూడా అటువైపు అడుగులు వేశారు. భర్త ప్రొఫెసర్, గవర్నర్ అవార్డ్ గ్రహీత శ్రీధర్ ఇచ్చిన శిక్షణ తీసుకున్నారు. అతి తక్కువ సమయంలో ర్యాంప్ వాక్, ఇంగ్లీషు, హిందీ భాషలు మాట్లాడటం చక్కగా నేర్చుకున్నారు. పోటీల్లో పాల్గొనడానికి అవసరమైన శిక్షణ పొందారు. తన పిల్లలతో సమానంగా పోటీ పడటానికి సిద్ధ పడ్డారు.. ఢిల్లీలో జరుగుతున్న ఏపీ మిస్టర్స్ ఇండియా టైటిల్ కోసం వివిధ రాష్ట్రాల నుండి భారీగా పార్టిసిపెంట్స్ రావడం జరిగింది. మూడు రోజుల పాటు ఢిల్లీలో ఉండి, అక్కడ పోటీల్లో పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పోటీదారులతో పోటీ పడి, చివరకు విజేతగా నిలిచారు. అవార్డుకు ఎంపిక అయిన వెంటనే ఎంతో ఆనందం వేసిందని, స్టేజ్ పై ర్యాంప్ వాక్ చేస్తున్నప్పుడు కొంచెము టెన్షన్ పడ్డానని గాయత్రీ చెప్పారు. ప్రస్తుతం స్టేట్ లెవెల్ లో విన్నర్ అయ్యానని, నేషనల్ స్థాయిలో పోటీకి రెడీ అవుతున్నట్లు తెలిపారు. వివిధ స్టేట్ ల నుండి ఎంతోమంది పోటీలకు వచ్చారని చెప్పారు. ఇది కేవలం పెళ్లి అయి పిల్లలు ఉన్న వారికి కేటాయించిన కేటగిరి అని గాయత్రీ చెప్పారు. తనకు అన్ని విధాలా సపోర్ట్ ఇచ్చిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు - ఘన నివాళులు

**అమలాపురం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త.**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భముగా అమలాపురం పట్టణంలో కుల,మత, పార్టీ, ప్రాంతాలకు అతీతంగా మహానుభావుడు మహాత్మాగాంధీ కి ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ అమలాపురం గడియార ఈ స్తంభం సెంటర్లో వున్న గాంధీ విగ్రహానికి పుష్పాలంకరణ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రి వెంట తనయుడు శ్రీకాంత్, మున్సిపల్ చైర్మన్ నాగేంద్ర మణి, పందిరి శ్రీహరి, సంసాని నాని, తదితరులు పాల్గొన్నారు, తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్ఛార్జి అయితాబత్తుల అనందరావు, రాష్ట్ర నాయకులు మెట్ల రమణ బాబు ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తో కలసి అమలాపురం గడియారం స్తంభం సెంటర్ లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహనికి ఆయన పుట్టిన రోజును పురస్కరించుకుని పులమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే జనసేన నాయకులు డి ఎం ఆర్ శేఖర్, ఏడిద శ్రీను, యాళ్ల సతీష్, లింగోలు పండు, జనసైనికులు, వీర మహిళలు మహాత్మాగాంధీ జయంతి ఘన నివాళులు అర్పించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, బిజెపి పార్టీ నాయకులు ఆర్వి నాయుడు, మోకా సుబ్బారావు, నాయకులు,కార్యకర్తలు తో కలసి మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ రావు, పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబీల అధ్యక్షతన జాతిపిత మహాత్మాగాంధీ కి ఘన నివాళులర్పించారు.



# మహాత్మా గాంధీ,అమరజీవి పొట్టి శ్రీరాముల విగ్రహాలు ఆవిష్కరణ

**గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**

మండల కేంద్రమైన గండేపల్లి గ్రామ సచివాలయంలో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో వి 210 ఎ జిల్లా గవర్నర్ వాసవియన్ సిల్వర్ స్టార్ కె సి జి ఎఫ్ కాకి మణికంత కుమార్ మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని కాళ్ళకూరి నాగబాబు ఇచ్చిన మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలను వాసవి జిల్లా గవర్నర్ చేతులమీదుగా ప్రారంభించారు. అనంతరం స్వీట్స్,నోట్ బుక్స్ పంచిపెట్టారు. గ్రామంలో నాలుగు సిమెంట్ బెంచీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కాకి మణికంత కుమార్, డిస్టిక్ ఇంచార్జి గ్రంధి లక్ష్మీ నాగేశ్వరరావు, రీజియన్ చైర్మన్ మానేపల్లి బంగార్రాజు ,జోన్ చైర్మన్ మాంతంశెట్టి సురేష్,డిస్టిక్ పోగ్రామ్ కో ఆర్డినేటర్ మండవిల్లి సుబ్బారావు,డి పి ఓ వాకచర్ల నాగేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు సత్యవరపు దుర్గా ప్రసాద్,కొత్త లక్ష్మీ నారాయణ వీర గుప్తా,సెక్రటరీ మాతంశెట్టి రాము,ట్రెజరర్ కటకం రాంబాబు,గండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘము ట్రెజరర్ మామిడిపాక వెంకటరత్నం, గండేపల్లి ఆర్యవైశ్య సంఘము అధ్యక్షులు వాకచర్ల విష్ణుమూర్తి,వాకచర్ల విష్ణు మోహన్ తదితరులు హాజరయ్యారు



# చంద్రబాబును అరెస్టు చేయడం దారుణం.. మాజీ సర్పంచి సత్యవతి..

**అంబాజీపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త..**

టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయడం దారుణమని మాచవరం గ్రామ మాజీ సర్పంచి బొంతు సత్యవతి అన్నారు. వైసిపి ప్రభుత్వం చర్యలను ఖండిస్తూ అంబాజీపేటలో తన స్వగృహం వద్ద సోమవారం రాత్రి కొవ్వొత్తుల వెలుగులో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగున్నరేళ్ళుగా వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగిస్తుందని, అధికారం ఎల్లకాలం ఎవరికీ శాశ్వతం కాదని హితబోధ చేశారు. రాష్ట్ర ప్రజలు అందించిన గెలుపును వైసిపి ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి వినియోగిస్తుందని విమర్శించారు. తక్షణమే చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోవాలని వైసిపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆమెతోపాటు ఆమె కుమారులు అంబాజీపేట మండల జడ్పిటిసి మాజీ సభ్యులు బొంతు గంగాధర రావు ( పెదబాబు), బొంతు కృష్ణ లు పాల్గొన్నారు.



# ఘనంగా గాంధీ,లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు -ఖైదీల సంక్షేమ దినోత్సవం

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**

రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జన్మ దిన వేడుకల్లో, ఖైదీల సంక్షేమ దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత, జిల్లా ప్రధాన న్యాయమూర్తి,గంధం సునీత,10వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎమ్.నాగేశ్వర రావు, సీనియర్ సివిల్ జడ్జి - డి ఎల్ ఎస్ ఎ కార్యదర్శి కె. ప్రత్యూష కుమారి, సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ ఎస్. రాహుల్, జిజిహెచ్ సూపరింటెండెంట్ ఎం. లక్ష్మి సూర్య ప్రభ తదితరులు పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తొలుత కేంద్ర కారాగారం లో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జన్మ దిన వేడుకల్లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి, అనంతరం ఆ మహనీయులకు పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అంతకు ముందు జైల్ ప్రాంగణంలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహిళా జైల్ ను సందర్శించి అక్కడి ఖైదీలతో ఖైదీ ల సంక్షేమ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తదుపరి పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉమెన్ ప్రిజన్ కు మైక్ సిస్టమ్ ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత మాట్లాడుతూ, ఖైదీలకు ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా న్యాయ సహాయం అందించడం జరుగుతుందన్నారు. మీరు సత్ప్రవర్తన కలిగి విడుదల కావాలని కోరారు. ఖైదీలు శారీరక ఆరోగ్యం తో పాటుగా మానసిక పటుత్వం, పరిపక్వతను పెంచుకోవాలని పేర్కొన్నారు. ఎలాంటి సమస్య వచ్చినా డి ఎల్ ఎస్ ఏ పరంగా ఖైదీలకు సత్వర న్యాయం కోసం ఎప్పుడు అందుబాటులో ఉంటామని తెలియ చేశారు. న్యాయ సేవలలో భాగంగా ఖైదీలకు సంక్షేమం కోసం ఎన్నో

కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకుని ప్రతి ఏడాది అక్టోబర్ 2 న ఖైదీల సంక్షేమ దినోత్సవం జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించే పోటీల్లో ఖైదిలు ఎంతో




ఆసక్తిగా పాల్గొని వారి ప్రతిభను చాటడం అభినందనీయం అన్నారు. జిల్లా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, మీలో కొందరు అనుకొని పరిస్థితుల్లో నేరం చేసి ఖైదీ కావించబడ్డం జరిగిందన్నారు. మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తూ ఉంటారని మరవరాదని పేర్కొన్నారు. ఖైదీ పడ్డ వారు ఎలాంటి ప్రవర్తన ద్వారా, మంచి నడవడిక ద్వారా ప్రజా జీవన శైలిలోకి రావొచ్చు వివరించడం జరిగిందన్నారు. మీకు న్యాయ పరంగా ఎటువంటి సహాయ సహకరల్ని అందిస్తున్నారు న్యాయ మూర్తులు వివరించడం జరిగిందని పేర్కొన్నారు. మీ సంక్షేమం కోసం మీ తండ్రిలా జైల్ సూపరింటెండెంట్ , ఇక్కడి సిబ్బంది అహర్నిశలు మీ సంక్షేమం కోసమే పని చేస్తున్నారని ఖైదీల సంక్షేమ దినోత్సవం సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఖైదీల సమక్షంలో వేడుకలను నిర్వహించారు..

# ఘనంగా గాంధీజీ జయంతి వేడుక

**గోపాలపురం అక్టోబర్ 02, (ప్రభాతవార్త):**

భారతదేశాన్ని విదేశీ దాస్య శృంకలాల నుంచి అహింస మార్గంలో పోరాడి స్వాతంత్ర్యం తీసుకోచ్చిన మహాత్మా గాంధీ జయంతిని గోపాలపురం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద గాంధీజీ చిత్రపటానికి ఎంపీపీ ఉండవల్లి సత్యానారయణ, జడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలితశ్రీనివాస్, కార్యాలయ పరిపాలనాధికారి రాజ్మనోహర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీపీ ఉండవల్లి మాట్లాడుతూ.. దేశ స్వతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు మరువరానివని కొనియాడారు. ఆయన చూపిన యువత నడుచుకోవాలని సూచించారు.



# చిలుకూరికి గాంధీజీ సద్భావన పురస్కారం

**కడియం అక్టోబర్ 2 ప్రభాతవార్త:-**

కడియం గ్రామానికి చెందిన కవి పర్యావరణమిత్ర, సేవా శీలి చిలుకూరి శ్రీనివాసరావు గాంధీజీ సద్భావనఅవార్డునుఅందుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా విజయవాడలో సోమవారం జరిగిన కార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం అధ్యక్షులు పి విజయబాబు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మీడియా అకాడమీ అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాస్ చేతుల మీదుగా శ్రీనివాస్ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ పి గౌతం రెడ్డి, మీడియా అకాడమీ కార్యదర్శి బాలగంగాధర తిలక్, పిల్లా అంతరపిక్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజయోన, శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షులు కత్తిమండ ప్రతాప్, డ్రీమ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులుమేదర సురేష్ తదితరులు పాల్గొని శ్రీనివాస్ సేవలను ప్రశంసించారు.



# పోస్టాఫీసులకు 500 మొక్కలు పంపిణీ

**అమలాపురం,అక్టోబరు2,ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అమలాపురం పోస్టల్ డివిజన్ కార్యాలయం మరియు హెడ్ పోస్ట్ ఆఫీస్ నందు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి పోస్టల్ సూపరింటెండెంట్ ఎస్ శ్రీధర్ ఘన నివాళులు అర్పించారు. అనంతరం హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. పోస్టల్ ఉన్నతాధికారుల సూచనల మేరకు అమలాపురం డివిజన్ లోని అన్ని పోస్ట్ ఆఫీస్ లకు సుమారు 500 మొక్కలను సరఫరా చేసి ప్రతి తపాల కార్యాలయం వద్ద మొక్కలు నాటే విధంగా కార్యాచరణ రూపొందించారు. అమలాపురం ప్రధాన తపాల కార్యాలయం వద్ద సూపరిండెంట్ ఎస్ శ్రీధర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించిన అనంతరం మిగత పోస్టల్ సిబ్బంది సైతం మొక్కల్ని నాటారు. పోస్ట్ ఆఫీస్ పరిసరాలను స్వచ్ఛత హే రక్ష కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో హెడ్ పోస్ట్ మాస్టర్ సాయికృష్ణ, ఏకాంబరం,రవి కృష్ణ,సురేష్, సూర్యవతి,పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



# గోకవరం లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గోకవరం, అక్టోబర్ 2ప్రభాత వార్త**

స్వాతంత్ర్య పోరాటం చేసిన మహనీయుల అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని ప్రభుత్వ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గోకవరంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు వరసాల ప్రసాద్ జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్ర్య పోరాటంలో ఎంతోమంది అశువులు బాసిన విషయాన్ని గుర్తు చేశారు. అటువంటి మహనీయులు బాటలో అందరు నడవాలని సూచించారు.



# ఆత్రేయపురం మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**ఆత్రేయపురం, అక్టోబర్ 2( ప్రభాతవార్త )**




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వివిధ గ్రామాలలో ప్రజలు,నాయకులుఘనంగా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. మండలంలో ప్రధానంగా ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో ప్రముఖులు మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆత్రేయపురం ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఎన్ఎస్ఎస్ విజయం, ఆర్యవైశ్య నాయకులు ఆత్రేయపురం శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపం వద్ద స్థానిక ప్రముఖులచే మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేయించారు. స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రముఖులు చిలువూ రి రామకృష్ణంరాజు, పి ఎస్ రాజు,( ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్ ) ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు యలమర్తి వెంకటేశ్వరరావు, వాసవి క్లబ్ యలమర్తి గోపాల కృష్ణమూర్తి, అధ్యక్షులు పేరూరి నాగేశ్వరరావు, కార్యదర్శి పట్నాల నాగరాజు, కోశాధికారి వెచ్చ నాగ వెంకట సుబ్రహ్మణ్యం, యలమర్తి నాగబాబు , ఎంఎం, కుసుమంచి శ్రీను, తాడేపల్లి నరసింహమూర్తి, చిట్టూరి వెంకట రామారావుతదితరులు పాల్గొన్నారు. అలాగే ఆత్రేయపురం మహాత్మా గాంధీ కళాశాల వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి మహాత్మా గాంధీ విద్యాసంస్థల కరస్పాండెంట్ సెక్రెటరీ పిఎస్ రాజు పూ లమాలలు వేసి నివాళులర్పించారు . అలాగే మండలం వివిధ గ్రామాలలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు.

# లైన్స్ సేవా కార్యక్రమాలు

**అమలాపురం,అక్టోబరు2,ప్రభాతవార్త.**

గాంధీ జయంతి సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ జివిఎస్ మల్లిఖార్జున స్వామి అధ్వర్యంలో అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న సుందరపల్లి సత్యనారాయణ కి వీల్ సైకిల్ బహూకరించారు.అలాగే అనాథలకు దుప్పట్లు పంచిపెట్టారు. ముందుగా స్థానిక గడియారం స్తంభం సెంటర్లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమాని కి డాక్టర్ పి ఎస్ శర్మ ముఖ్యఅతిథిగా విచ్చేచేయగా సెక్రటరీ చిక్కాల సతీష్,కాళ్ళకూరి సత్యనారాయణ,సప్పా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.అలాగే విద్యుత్ నగర్ ప్రవేశ ద్వారం వద్ద గాంధీ జయంతి సందర్భముగా విద్యుత్ నగర్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు సత్తి శ్రీరంగ గాంధీ విగ్రహానికి పుష్పమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రానికి ప్రత్యేక ఆహ్వానితులుగా కౌన్సిలర్ సి.రామకృష్ణ ,సొసైటీ డైరెక్టర్లు డా.సి.విష్ణుమూర్తి,జి.గోపాలరావు,గుత్తుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సమనస పంచాయితీలో సర్పంచుల చిత్రపటాలు...

**అమలాపురం రూరల్ ,అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**



1956 నుండి ఇప్పటి వరకు అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామాభివృద్ధికి నిస్వార్థంగా విశిష్ట సేవలు అందించిన సర్పంచుల చిత్రపటాలను ఆ గ్రామ పంచాయితీలో ఆవిష్కరించేందుకు శ్రీకారం చుట్టారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని సమనస గ్రామపంచాయితీలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ సర్పంచులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. అంతేకాకుండా మాజీ సర్పంచుల చిత్రపటాలను ఆవిష్కరించారు. వారి వారసుల చేతుల మీదుగా ఈ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నడింపల్లి ఉదయబాబు, తోట బాబ్జి, జలదాని కాశీ విశ్వేశ్వరరావు, మాజీ ఎంపీపీ యెరుబండి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ ఉడుము రామకృష్ణ, ఉప సర్పంచ్ మామిళ్ళపల్లి దొరబాబు, మామిళ్ళపల్లి వెంకటరత్నం, కరెళ్ళ సూర్య భాస్కరరావు, కరెళ్ళ సూరిబాబు, కార్యదర్శి పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ మార్గమే మనందరికీ ఆచరణీయం ఎంపిడిఓ శివరామకృష్ణయ్య

**శంఖవరం అక్టోబర్ 2 ప్రభాతవార్త**

గాంధీ మార్గమే అందరికీ ఆచరణీయం ఆదర్శవంతమని మండల అభివృద్ధి అధికారి శివరామకృష్ణయ్య పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారుఈ సందర్భంగా శివరామకృష్ణయ్య మాట్లాడుతూ భారత దేశంలో శాంతియుతంగా బ్రిటిష్ వారిపై పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో తనదైన పాత్రను మహాత్మా గాంధీ పోషించారని.అహింస,సత్యం, సత్యమేవ జయితి అనే సిద్ధాంతాలపై మహాత్మాగాంధీ శాంతియుతంగా పోరాడి రవి అస్తమించని సామ్రాజ్యమైన బ్రిటిష్ వారిని భారతదేశం నుంచి వెళ్లగొట్టారని వలస పాలనకు స్వస్తి చెప్పి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చి మన భారతదేశానికి మహాత్మా గాంధీ బాపూజీ అంటే తండ్రి అయ్యిరు. గ్రామాలే భారతదేశానికి పట్టుకొమ్మలని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం,స్త్రీ స్వేచ్ఛ కోసం మహాత్మగాంధీ ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బుర్ర లచ్చిబాబు వైద్యాధికారి రాజీవ్ మండల ఏపిఎం అల్లూరి వెంకటరమణ, కార్యదర్శి శ్రీరామచంద్రమూర్తి అధికారులు పాల్గొన్నారు



# 4న లైవ్ స్టాక్ మిషన్ అవగాహన సదస్సు : జె.సి. నూపూర్

**అమలాపురం,అక్టోబరు2,ప్రభాతవార్త**

జాతీయ లైవ్ స్టాక్ మిషన్ జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 4వతేదీ బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.నూపూర్ అజయ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తముగా గల ఔత్సాహిక రైతులను,నిరుద్యోగులను ప్రోత్సహిస్తూ ఈకార్యక్రమం తలపెట్టామన్నారు.పశు సంవర్ధక శాఖ జిల్లా మిషన్ నిధులతో గ్రామీణ స్థాయిలో పశుపోషణ ద్వారా ఆర్థిక పురోగతి సాధించుకునే దిశలో ఈ అవగాహన కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హిమాన్ శుక్లా ఆదేశాల మేరకు జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు జె.సి.నూపూర్ అజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మోటూరి సాయి,జిల్లా వ్యవసాయ సలహా మండల సభ్యులు,మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు,గొర్రెలు,మేకల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు, ఔత్సాహిక, అభ్యుదయ రైతులు భాగ్య స్వామ్యులవుతారని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కే వెంకట్రావు తెలిపారు.

# ఘనంగా మంత్రి విశ్వరూప్ జన్మదిన వేడుకలు..

## 61 సంవత్సరాల వయస్సు...

## 61 కేజీల కేక్ కటింగ్..

**అమలాపురం రూరల్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ 61వ జన్మదిన వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా జరిగాయి. అమలాపురం రూరల్ మండలం భట్నవిల్లిలోని మంత్రి స్వగృహం వద్ద ఈ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మంత్రి తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన విశ్వరూప్ జన్మదిన వేడుకలకు జిల్లా నలుమూలల నుండి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీకాంత్ టీం తయారు చేయించిన 61 కేజీల భారీ కేక్ ను మంత్రి విశ్వరూప్ కట్ చేశారు. విశ్వరూప్ కు 61 సంవత్సరాలు వయస్సు రావడంతో అందుకు తగ్గట్టుగా 61కేజీల భారీ కేక్ ను కట్ చేయించారు. మంత్రి విశ్వరూప్, బేబీ మీనాక్షి దంపతుల చేతుల మీదుగా ఈ కేక్ కటింగ్ జరిగింది. ఎంతో కోలాహలంగా జరిగిన జన్మదిన వేడుకల్లో మంత్రి విశ్వరూప్ కు శుభాకాంక్షలు తెలిపేందుకు క్యూ కట్టారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా, ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్, ఎమ్మెల్సీలు బొమ్మి ఇజ్రాయిల్, కుడిపూడి సూర్యనారాయణరావు, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు డిఆర్వో సత్తిబాబు, ఎస్పీ శ్రీధర్, అడిషనల్ ఎస్పీ ఖాదర్ బాషా, ఆర్డిఓ వసంత రాయుడు, తహశీల్దార్ పరమట శ్రీ పల్లవి, ఎంపీడీవో జె వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, మంత్రి తనయుడు పినిపే కృష్ణారెడ్డి, చెల్లుబోయిన శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, జడ్పీటీసీలు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, గెడ్డం సంపద రావు, గన్నవరపు శ్రీనివాసరావు, ఎంపీపీ కుడిపూడి భాగ్యలక్ష్మి, గంపల సత్య ప్రసాద్, చిట్టిరాజు, సర్పంచులు నక్కా అరుణ కుమారి చంద్రశేఖర్, దాసరి అరుణ డేవిడ్, చెల్లుబోయిన వెంకటేశ్వరరావు, బొంతు గోవింద్ శెట్టి, రాజులపూడి భాస్కరరావు, మొసలి స్పర్జన్ రాజు, రాజులపూడి మురళీకృష్ణ, నక్కా సంపత్ కుమార్, కార్యదర్శులు రాజా, సూరపరాజు, రెడ్డి శిరీష తదితరులు మంత్రి విశ్వరూప్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదానం, చీరల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు.



# సిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద భారీ అన్నదానం....

**కాకినాడ రూరల్, అక్టోబర్ 2(ప్రభాతవార్త)**

రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రజ్ఞా ఫంక్షన్ హాల్ ఎదురుగా శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ సర్కిల్ వారిచే ప్రతిష్టించిన శ్రీ సిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద జనసేన పార్టీ నాయకులు మాదారపు తాతాజీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాతాజీ మీడియాతో మాట్లాడుతూ 16 సంవత్సరముల నుండి వినాయక స్వామి ఆలయం వద్ద గణపతి నవరాత్రుల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, వినాయక నిమజ్జనం అనంతరం నిర్వహించే అన్నదానం లో సుమారు ఐదు వేల మంది భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేసామని తెలిపారు. జనసేన పార్టీ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కాకినాడ రూరల్ మండలం అధ్యక్షులు కరెడ్ల గోవిందు,తూము బన్ను శి రంగు శ్రీనివాస్, తాటికాయల వీరబాబు, యేసు సోమేశ్వరరావు, తుమ్మలపల్లి వీర్రాజు, ఇంద్ర, బత్తుల దొరబాబు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సత్యమేవ జయతే దీక్షలో పాల్గొన్న రౌతులపూడి మహిళలు

**రౌతులపూడి, అక్టోబర్ 2( ప్రభాతవార్త ):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమఅరెస్టుకు నిరసనగా ఆయన సతీమణి నారా భువనేశ్వరి రాజమండ్రిలో సత్యమేవ జయతే పేరుతో దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా తోపాటు రౌతులపూడి మండల తెలుగు యువత అధ్యక్షులు పైల అశోక్ఆధ్వర్యంలో తరలి వెళ్ళిన మహిళలు పాల్గొన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు పై ప్రభుత్వానికి వ్యతిరేకంగా మహిళలు నినాదాలు చేశారు. చంద్రబాబు త్వరగా జైలు నుండి బయటకు రావాలని వారు ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటుతో బుద్ధి చెప్తామని మహిళలు పేర్కొన్నారు.



# పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి....

## : తిమ్మాపురం సర్పంచ్ బెజవాడ

**కాకినాడ రూరల్, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**

రూరల్ మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ కార్యాలయం లో గాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పంచాయితీ పాలకమండలి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 35 మంది పారిశుధ్య కార్మికులకు గ్రామ సర్పంచ్ బెజవాడ వీర వెంకట సత్యనారాయణ కాళ్ళు కడిగి పూలమాలను వేసి దుస్సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మీడియాతో బెజవాడ మాట్లాడుతూ గ్రామంలోని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సచివాలయ వ్యవస్థ ద్వారా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి స్థాపించారని అన్నారు. తిమ్మాపురం గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న స్థానిక ఎమ్మెల్యే కన్నబాబుకు, పార్లమెంట్ సభ్యురాలు వంగా గీత కు కృతజ్ఞతలు తెలియజేశారు. సత్యమేవ జయతే అంటూ పిలుపునిచ్చిన గాంధీజీ ఆశయ సాధనకు యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. కరోనా విపత్కర సమయంలో గ్రామంలో ఎనలేని సేవలు అందించిన పారిశుధ్య కార్మికులను పూలదండను వేసి దుస్సాలువ తో ఘనంగా సత్కరించారు. గ్రామంలోని ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పారిశుధ్య కార్మికులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి ప్రియాంక, ఎంపిటిసి ముద్దన వెంకట రాజు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగుమళ్ల సాంబశివ, శానిటేషన్ ఇంచార్జ్ వీర్ల శ్రీను, శానిటేషన్ సూపర్వైజర్ సత్యనారాయణ మూర్తి, దొరబాబు, రత్నం, పంచాయతీ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# 'అక్రమంగా జైలుకి పంపిన పాపం ఊరికే పోదు'

**గోపాలపురం అక్టోబర్ 02, (ప్రభాతవార్త):**

గాంధీజీ కలలను సాకారం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించిన చంద్రబాబు నాయుడ్ని జైలుకి పంపిన పాపం ఊరికే పోదని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు అన్నారు. చంద్రబాబు నాయుడిని రిమాండ్ కు పంపినప్పట్నుంచి టీడీపీ శ్రేణులు నిరసన దీక్షలు చేపడుతూనే ఉన్నారు. 24వ రోజైన సోమవారం చిట్యాల గ్రామంలో నిరసన దీక్ష శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన వెంకట్రాజు.. 'జైలులో ఉన్న చంద్రబాబు' మాదిరిగా తయారు చేసిన జైలు నమునాలోకి వెంకట్రాజు నేను సైతం అంటూ వెళ్లి నిరసన తెలియజేయడంతో చంద్రబాబుకు సాదృశ్యంగా నిలిచింది. అనంతరం వెంకట్రాజు మాట్లాడుతూ.. అధికారంలో ఉండగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచి తెలుగువారి ఖ్యాతిని దశదిశల వ్యాపింపజేసిన చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన గుణపాఠం చెపుతారన్నారు. జైలు జీవితం మరల జగన్ కు తప్పదన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గద్దె హరిబాబు, మాజి ఎంపీపీ గద్దె అరుణ, ఆ గ్రామ సర్పంచ్ నూతంగి సరోజినీ, ఎంపీటీసీ మాజీ సభ్యురాలు గద్దె నిర్మల, నందిన సుబ్రహ్మణ్యం, పెనుగొండ శ్రీనివాస్, కొర్లపాటి రాము తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మామిడికుదురు. అక్టోబర్02 ప్రభాతవార్త.**

స్వాతంత్ర్య సమరయోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మామిడికుదురు మండలంలో పలు పార్టీల అధ్వర్యంలో జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక సెంటర్ సమీపంలో ఉన్న గాంధీజీ నిలువెత్తు విగ్రహానికి పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళర్పించారు.జక్కంపూడి వాసు,వర్ధినేని రాము,కడి శ్రీను,కడలి రంగా తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..., కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గెడ్డం వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో నాయకులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళర్పించారు. జాతిపిత మహాత్మా గాంధీ జీవితం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని, సత్యం, అహింసా మార్గంలో నడిచి, విజయం సాధించవచ్చని ఆయన నిరూపించిన విధానం ఎందరిలోనో స్వాతంత్ర్య కాంక్షను రగిల్చిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అప్పన శ్రీ రామ కృష్ణ,సమన్వయ కమిటీ సభ్యులు నీతిపూడి బాల సత్యనారాయణ, వాకపల్లి రాంబాబు, ఎం.రత్నం తదితరులు పాల్గొన్నారు.బీజేపీ ఆధ్వర్యంలో... మామిడికుదురు లో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి బీజేపీ నాయకులు పూల మాలలు వేసి నివాళర్పించారు.మెండా ఆదినారాయణ,వేగి వెంకటేశ్వరరావు,కటికిరెడ్డి గంగాధరం,అడపా వెంకటరత్నం, ఆకుల దొరబాబు, బైరిశెట్టి వెంకటేశ్వరరావు,జి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. జనసేన ఆధ్వర్యంలో... జనసేన పార్టీ అధ్వర్యంలో నాయకులు సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాలెం శ్రీనివాస రాజా,కొమ్ముల కొండలరావు,రుద్రా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## శెట్టి,కొప్పిశెట్టి సేవలు నేటి యువతకి ఆదర్శం..

## డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు

**కడియం అక్టోబర్ 2 ప్రభాతవార్త :-**

త్యాగదనుల సేవలు మనం ఎప్పుడు గుర్తించుకోవాలనిడిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు అన్నారు. జై జవాన్ జై కిసాన్ కమిటీ చైర్మన్ చిక్కాల ఈశ్వరరావు ఆధ్వర్యంలో గాంధీజీ, లాహల్ బహుదూర్ శాస్త్రిల జయంతి సోమవారంకడియం వినాయక గుడి సెంటర్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆకుల వీర్రాజు మాట్లాడుతూ సేవా తత్పరులను నిరంతరం గౌరవించాలని పేర్కొన్నారు. కడియంగ్రామంలోఏఉత్సవంజరిగినాతన వంతు సహకారం అందిస్తూ 80 ఏళ్ల పాటు సేవలందించిన 97 సంవత్సరాల సీనియర్ సిటిజన్ కొప్పిశెట్టి శ్రీరాములు, వన మూలికా మందులతో లక్షలాది రోగులకు దశాబ్దాల తరబడి ఉపశమనం కలిగిస్తున్న మూలికా, ఆకుమందు వైద్యులు శెట్టి సత్యనారాయణకిగ్రామస్తులంతా ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆకుల మాట్లాడుతూ రాష్ట్రాలు దాటి వీరు సేవలకు గుర్తింపు లభించడం కడియం గ్రామానికేఆదర్శం అన్నారు. ఇటువంటి వారిని సత్కరించడంఎంతో మహోన్నతమైన కార్యక్రమం అన్నారు .చిక్కాల ఈశ్వరరావు, బోణం సత్యనారాయణ లు మాట్లాడుతూ గ్రామం నుంచిమీరు చేస్తున్న సేవలు కడియం ఊరికేపేరుప్రఖ్యాతలుతెచ్చిపెడుతున్నాయన్నారు. దేశం కోసం త్యాగం చేసినఇద్దరు మహనీయుల జయంతి రోజున ఇద్దరు ఇద్దరుమహోన్నతలకు సత్కారం చేయటం ఎంతో మహోన్నతమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు తాడాల విష్ణు చక్రవర్తి, గాయత్రి బ్రాహ్మణ సంఘం కార్యదర్శి పున్నమిరాజు వీర్రాజు, భత్ సింగ్ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి ప్రసాద్, చెల్లపిల్ల వెంకట శాస్త్రి కళాసేవా సమితి అధ్యక్షులు అడపా సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు డాక్టర్ దేవరపు నీలకంఠరావు, కార్యదర్శి బోణం సత్యనారాయణ, కొప్పిశెట్టి చంటి, ఉప్పులూరు చిట్టియ్య,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసరావు, తాడాల వీరవెంకటరావు గురుస్వామి,రైతునాయకులుచిలుకూరి వెంకటేశ్వరరావు, కురుమెళ్ళ ఆంజనేయులు,దేశీయ వైద్య సంఘ ప్రతినిధి మార్ని జయశంకర్, వంగపండు వీరవెంకట సత్యనారాయణ,నవత వెంకటేశ్వరరావు, శెట్టి పోసిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రీ బాల బాలాజీ స్వామివారికి రూ.41,116 లు విరాళం.

**మామిడికుదురు.అక్టోబర్02 ప్రభాతవార్త.**

మామిడికుదురు దీప్తి విద్యా సంస్థల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ ధూలిపూడి వీర వెంకట సత్యనారాయణ,బ్రహ్మారాంబ దంపతులు వారి కుమార్తె ధూలిపూడి నాగ లక్ష్మి సాయి దీప్తి పుట్టిన రోజున ప్రతి సంవత్సరం నవంబర్ -20 వ తేదిన అన్నదానము జరిపించు నిమిత్తం రూ.41,116 లు అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి శాశ్వత నిత్య అన్నదాన ట్రస్ట్ నకు విరాళంగా ఇచ్చారు.వారికి ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారిణి జి.మాధవి,ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణధర్మకర్తల మండలి సభ్యులు చిట్టాల సత్తిబాబు, గూటం శ్రీనివాస్,ఆలయ ఉప ప్రధాన అర్చకులు మద్దాలి తిరుమల శింగరాచార్యులు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, లడ్డు ప్రసాదాలను అందించారు



## 17వ రోజుకు చేరిన మహాసంకల్పయాత్ర...

**అమలాపురం రూరల్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**

జనసేన పార్టీ అమలాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామంలో చేస్తున్న మహాసంకల్పయాత్ర సోమవారం నాటికి 17వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు తయారు చేయించిన గోడ పత్రికలను రాజబాబు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితవాడల్లో సరైన రోడ్లు గాని, డ్రైనేజీలు గాని లేవని రాజబాబు దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా మంచినీళ్ల కూడా సక్రమంగా ఇవ్వడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దాంతో రాజబాబు స్పందిస్తూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోటూరి వెంకటేశ్వరరావు,మంచిగంటి మాచర్రావు, ఉప సర్పంచ్ మామిళ్ళపల్లి దొరబాబు, పొనకల ప్రకాష్, చిక్కాల సతీష్, చిక్కం భీముడు, సందడి శ్రీను, కడిమి చినబాబు, పోతుమూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కాలుష్యం వల్లే జీవితాలు నాశనం - బాధ్యత ప్రజలదే

# జనసేన ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి...

**అమలాపురం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త .**

పర్యావరణ సమతుల్యం లేకపోవడం వల్ల మానవ మనుగడే ప్రశాంతికి పోయే రోజులు ఉత్పన్నమవుతున్నాయని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్య అన్నారు. అమలాపురంలో స్వచ్ఛ భారత్ లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన స్థానిక శుభ గృహ లో సోమవారం పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ పూర్తిగా పర్యావరణ పాడు అయిపోయింది. దీనిపై జనసేన ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుందన్నారు. ఏడాదిలో ప్రతి వ్యక్తి 100 గంటల పాటు పర్యావరణాన్ని కాపాడాలని తమ అధినాయకుడు పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారన్నారు. కాటన్ పార్కు ను బార్ గా మార్చిన అమలాపురం మున్సిపాలిటీ వ్యవహార శైలిపై సత్య మండిపడ్డారు. ఇరిగేషన్ మంత్రి అంబటి రాంబాబు కు తన శాఖపై కనీస అవగాహన లేదన్నారు. పేర్ని నాని ఏమి మాట్లాడుతున్నాడో అతనికే తెలియదు అని సత్య ఏద్దేవా చేశారు. విశాఖ దశపల్ల వద్ద వంద అడుగుల రింగురోడ్డు ఎందుకు అంటూ సత్యా ప్రశ్నించారు. ఇది ఎవరికి ప్రయోజనం అన్నది తాము తెలుస్తాం అన్నారు. జనసేన నాయకులు డిఎంఆర్ శేఖర్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన అమలాపురం గా తీర్చిదిద్దరడమే తన అభిలాష అని ఆయన అన్నారు. పర్యావరణం పై గతంలో కూడా తాను అధికారిగా ఉన్నప్పుడు పలు కార్యక్రమాలు చేపట్టానని శేఖర్ అన్నారు. కేవలం స్వచ్ఛభారత్ కార్యక్రమం కోసమే బొలిశెట్టి వచ్చారని ఇందులో రాజకీయ కోణం



ఏమీ లేదని డి ఎం ఆర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ ఛైర్మన్ యాళ్ల సతీష్, నల్లా శ్రీధర్ లింగోలు పండు, కంచిపల్లి అబ్బులు, ఏడిద శ్రీను, పరమట చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలో సమస్యలపై గళం.. పన్ను చెల్లింపుల్లో అవకతవకలు..

**అమలాపురం రూరల్, అక్టోబర్ 2, (ప్రభాతవార్త):**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకుని అమలాపురం రూరల్ మండలం సవరప్పాలెం గ్రామ సచివాలయంలో సోమవారం జరిగిన గ్రామ సభలో గ్రామ సమస్యలపై గ్రామస్తులు గళమెత్తారు. గ్రామ పరిధిలో గల ఐస్ ఫ్యాక్టరీ పన్ను చెల్లింపుల్లో అవకతవకలు జరిగాయంటూ జనసేన పార్టీ నాయకులు పరమట చిట్టిబాబు ఆరోపణ అస్త్రాలు గుప్పించారు. ఐస్ ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించిన పన్నుల రుసుము పక్కదారి పట్టిందని, దీనిపై కార్యదర్శి, గుమస్తాలపై విచారణ చేస్తే నిజాలు నిగ్గుతేలుతాయన్నారు. అసలు ఐస్ ఫ్యాక్టరీ నుండి ఎంత పన్ను వసూలు చేస్తున్నారో చెప్పాలంటూ కోరారు. అంతేకాకుండా భారీ వాహనాల మీద ప్రతీ రోజు ఐస్ తీసుకు వెళ్ళేటప్పుడు వాటికి ఎందుకు పన్నులు వసూలు చేయడం లేదంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలను తొలగించాలని, సవరప్పాలెం స్మశానం రోడ్డులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.



## ఘనంగా వినాయకుని నిమజ్జనం

**రావులపాలెం, అక్టోబరు 02 (ప్రభాతవార్త) :**

శ్రీ లక్ష్మీ గణపతి మేదరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రావులపాలెం లో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు ఆది దేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి సోమవారం నిమజ్జన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో స్వామి వారిని మేళ తాళాలతో, కళాకారుల ఆటాపాటలు, యువతీ,యువకుల నృత్యాలతో ఉత్సవంగా పురవీధుల్లో ఊరేగించారు, అనంతరం స్థానిక పంచాయితీ రేవు వద్ద స్వామి వారిని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు రొట్టా పోతురాజు, దమ్మా అమ్మిరాజు,రొట్టా దుర్గారావు, రొట్టా సతీష్, రొట్టా శ్రీను, సుబ్బు ఆర్, మహేంద్ర యూత్ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## సేవ్ జర్నలిజం డే - పాటించిన జర్నలిస్టులు

**అమలాపురం టౌన్, అక్టోబరు 2 ప్రభాతవార్త.**

ఐజేయు, ఏపీయుడబ్ల్యుజె పిలుపుమేరకు సోమవారం డాక్టర్ బిఆర్.అంబెడ్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం లో ఏపియుడబ్ల్యూజే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి సుంకర ప్రసాద్ ఆద్వర్యంలో సేవ్ జర్నలిజం డే ను పాటించిన జర్నలిస్టులు.. ఇందులో భాగంగా జర్నలిస్టుల సమస్యలపై ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు ఎంఎన్వీ ప్రసాద్, రాష్ట్ర ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులు కొర్లపాటి ప్రదీప్ కుమార్,ఏపియుడబ్ల్యూజే స్టేట్ కౌన్సిల్ సభ్యులు పులిమే సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రవితేజ, నియోజకవర్గ అధ్యక్షకార్యదర్శులు అరిగెల రుద్ర శ్రీనివాస్, దొమ్మేటి వెంకట లు వినతిపత్రాన్ని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి అందించడం జరిగింది. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు కాకిలేటి సూరిబాబు, చింతపల్లి ప్రసాద్, కదలి సాయి, సత్యప్రసాద్,కుడుపూడి సుబ్బారావు,ప్రకాష్, తదితరులు వున్నారు..



## ఘనంగా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి ల జయంతి..

**అంబాజీపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త..**

జాతిపిత మహాత్మాగాంధీ (154), మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి (119)ల జయంతి వేడుకలను అంబాజీపేట మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మాచవరం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులర్పించారు. స్థానిక బస్ స్టేషన్ సమీపంలోని శ్రీ వాసవి కళ్యాణ కళ్యాణ మండపం ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రిల జయంతిని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నెల్లి వెంకటరమణ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జిజివికె కుమార్,ఉప సర్పంచ్ సుంకర పేరయ్య నాయుడు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, యలమంచిలి బుచ్చిబాబు, కొర్లపాటి ఢిల్లీ, మట్టపర్తి వెంకటేశ్వరరావు, బచ్చు చినబాబు,ఎండి.ఇస్మాయిల్, ఆదుర్తి నారాయణమూర్తి, కొల్లి సరోజిని, హబీబ్, ఆర్యవైశ్య నాయకులు గ్రంధి సాయి, గోకవరపు సాయి,గెల్లి నాగేశ్వరరావు, అప్పన నాగేశ్వరరావు కుమ్మరగుంట్ల వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు. స్థానిక పశువుల ఆసుపత్రి సమీపంలోని శ్రీ సత్య సాయి నగర్ శ్రీ గా బాలగణపతి ఆలయ వద్ద మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు పెదమల్లు సత్యానందం,కొల్లూరి దివాకర్, పెదమల్లు గుప్త, మాలే వెంకట దుర్గాప్రసాద్, పాబోలు కృష్ణ, ఎండూరి రామారావు, బోణం పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ అశయ సాధనకు కృషి చేయాలి

## కత్తిపూడి లో ఘనంగా గాంధీ జయంతి

**శంఖవరం అక్టోబర్2 ప్రభాత వార్త**

గాంధీజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ కొల్లు వెంకట సత్యనారాయణ ఉప సర్పంచ్ గౌతు నాగు పేర్కొన్నారు . మండలంలోని కత్తిపూడి లో గల పంచాయితీ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ కో ఆప్షన్ సభ్యులు గాబు కృష్ణ లు మాట్లాడుతూ భారతదేశ స్వేచ్ఛా స్వాతంత్ర్యానికి జాతిపిత మహాత్మా గాంధీ చేసిన పోరాటం చాలా గొప్పది. ఆయన నడిచిన శాంతి, అహింస, సత్యం మార్గాలు ఎంతో ఉన్నతమైనవి. గ్రామ స్వరాజ్యం, స్వచ్ఛత ప్రాధాన్యతను గాంధీజీ చాటిచెప్పారనీ, నా జీవితమే.. నా సందేశమని గాంధీజీ అన్నారనీ,. నేటి తరం మహాత్ముని జీవితాన్ని చదివి, ఆచరించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిచి యువత జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనీ. విలువలతో కూడిన జీవన విధానాన్ని అనుసరించడం ద్వారా భవిష్యత్తు తరాలకు మార్గనిర్దేశకులుగా నిలవాలనీ. రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మకంగా ఏర్పాటుచేసిన గ్రామ, వార్డు సచివాలయాలు ప్రజల వద్దకే పాలనను అందిస్తున్నాయినీ,. మహాత్ముని ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తున్నాయనీ, హరిత, స్వచ్ఛ గ్రామాలు, నగరాలు లక్ష్యంగా స్వచ్ఛ సంకల్పం కార్యక్రమం విజయవంతంగా నడుస్తోంది. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి వీరబాబు శివరామకృష్ణ జీలకర్ర లక్ష్మణరావు దడాల బాబ్జి సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి.

**రోగులకు ఫ్రూట్స్, రొట్టెలు పంపిణీ..**

ప్రత్తిపాడు అక్టోబర్ 2 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ రైట్ ప్రొటెక్షన్ ఫారం వారి ఆధ్వర్యంలో గాంధీ జయంతిని పురస్కరించుకునీ గవర్నమెంట్ ఆసుపత్రి నందు రోగులకు రొట్టెలు పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పిల్లలకు చాక్లెట్లు బిస్కెట్లు ప్యాకెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాకినాడ జిల్లా కమిటీ చైర్మన్ నారాయణరావు, కాకినాడ జిల్లా మహిళా ప్రెసిడెంట్ కొట్టేటి శేషు కుమారి ప్రసంగిస్తూ బాపూజీ గొప్పతనాన్ని తెలియజేశారు. ఇప్పటికీ ఎన్ని తరాలు మారినా ఆయన నడిచిన మార్గాన్ని ప్రపంచం అనుసరిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు చిన్నతనం నుండే గాంధీజీ భావాలను అర్థం చేసుకొని ఆయన బాటలోనే నడవడానికి ప్రయత్నించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శరత్, యు.కొత్తపల్లి మండల ప్రెసిడెంట్ చంద్రశేఖర్ ఎంఎంవి సత్యనారాయణ, హరిబాబు తదితరులు పాల్గొన్నారు



# చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**గండేపల్లి అక్టోబర్ 2 (ప్రభాతవార్త):**

తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల్లో ఇరికించి అరెస్టు ను నిరసిస్తూ కొవ్వొత్తుల తో ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్,మండలం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు ఆదేశాలతో గండేపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యలమాటి కాశి, ఇప్పెర్ల బాబి, బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి సతీష్, పసుమర్తి సుబ్రమణ్యం,వెంపాటినాని,గారపాటి గంగాధర్ చౌదరి, దారా కాటయ్య, పల్లి సత్తిబాబు, ముంగర విష్ణుమూర్తి, పిల్లి వెంకన్నబాబు,అంబటి సుబ్బారెడ్డి తదితరులు కొవ్వొత్తుల ర్యాలీ లో పాల్గొన్నారు



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఒకే వర్ణంలో ఒకింత అందం..



అందం కోసం ఇండోర్ మొక్కలపైనే కాదు.. వాటిని ఉంచే తొట్టెలపైనా దృషిపెట్టాలంటున్నారు నిపుణులు. ఇవన్నీ ఒకే వర్ణంలో ఉంటే ఒకింత అందం పెరుగుతుంది అంటున్నారు.

**పింగాణీలో...** తొట్టెలనిప్పుడు పలు రకాల పదార్థాలతో సృజనాత్మకంగా తయారు చేస్తున్నారు. గదికి తగ్గట్టుగా వాటిని ఎంచుకుంటే ఇంటి అందాన్ని మరింత పెంచుకోవచ్చు. అయితే ఆకారం ఏదైనా భిన్న పరిణామాల్లో ఉన్న రెండు మూడింటిని ఒకే వర్ణంలో ఉన్నవి తెచ్చుకోండి. ఇంటి కళే మారిపోతుంది. పాత జాడీలు ఇంట్లో వృథాగా పడి ఉన్నాయా? వాటినీ బయటికి తీసి మొక్కలతోపాటు పూల కొమ్మలను ఉంచి డైనింగ్ లేదా రీడింగ్ టేబుల్‌పై సర్దితే చాలు. అలనాటి సంప్రదాయానికి కొత్త అందాన్ని అద్దినట్లు అనిపిస్తుంది.

**లోహాలతో...** ఇత్తడి, రాగి, కంచు వంటి లోహాల తొట్టెలు చూడముచ్చటగా ఉంటాయి కదూ! మట్టి తొట్టెతో సహా మొక్కను ఈ లోహ కుండీల్లో సర్దితే సరి. బాల్కనీ కిటికీ వద్ద, ముందు గది సోఫా పక్కగా వీటిని ఉంచితే గదికి కొత్త రూపు ఇచ్చినట్లు అవుతుంది. కొత్తవే కొనక్కర్లేదు. ఇంట్లో వృథాగా పడిఉన్న అలనాటి సంప్రదాయ పాత్రలనూ ఇలా కుండీలా మార్చేయొచ్చు.

**గాజులో..** పగులుతాయేమో అని భయపడతాం కానీ.. గాజు కుండీలూ ఇంటి అందాన్ని పెంచుతాయి. పైగా ఇప్పుడు సెల్ఫ్ వాటరింగ్‌ని ట్రెండ్ కూడా. వీటిలో ఇండోర్



మొక్కలను పెంచి ముందుగది లేదా భోజనబల్లపై అమర్చి చూడండి. లోపల నుంచి మట్టి కుండీలు పైకి పాదర్శకంగా కనిపించినా అదీ అందమే. వీటన్నింటినీ సైజులవారీగా వరసగా ఒకేచోట సర్దితే చాలు. ❑

**చెలి చిట్కా**

ఇంట్లో అల్లం, వెల్లుల్లి పేస్ట్ చేసేటప్పుడు.. అందులో చిటికెడు పసుపు, కొద్దిగా వంటనూనె, ధనియాలు కూడా చేరిస్తే ఎక్కువ కాలం సువాసనతో నిల్వ ఉంటుంది.



# కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడుస్తూ..



**సాయం చేయడానికి డబ్బులుంటే సరిపోదు.. స్పందించే గుణమూ ఉండాలని నిరూపిస్తున్నారు గోవిందు థెరిస్సా. వయసు ఏడు పదులు దాటినా.. కష్టాల్లో ఉన్నవారి కన్నీళ్లు తుడవడానికి వయోభారాన్ని సైతం లెక్క చేయకుండా శ్రమిస్తున్నారు. స్ఫూర్తిదాయకమైన ఆవిడ ప్రయాణమిది..**

మనిషికి మరణం ఉంటుంది కానీ మానవత్వానికి కాదన్న మదర్ థెరిస్సా మాటలే తనకి స్ఫూర్తి అని చెబుతారు గోవిందు థెరిస్సా. ఆమెది యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ధర్మారం. ఉద్యోగ విరమణ తర్వాత హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నా.. సేవా కార్యక్రమాల నిర్వహణ నిమిత్తం ఎక్కువగా ఊళ్లోనే గడుపుతుంటారు. ఈ క్రమంలోనే ఆ గ్రామంతో పాటు చుట్టుపక్కల పల్లెల్లోని నిరుపేదల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తుంటారు. చిన్నప్పటి నుంచీ కూడా ఎదుటివారికి కష్టమొస్తే చలించిపోయే తత్వం నాది. అందుకే ఎవరికి ఏ అవసర ముందన్నా వెంటనే అక్కడికి వెళ్లిపోయే దాన్ని. కుటుంబం, పిల్లలు, వృత్తి బాధ్యతల్లో ఏళ్ల సమయం గడిచిపోయింది. ఖాజీపేట సికింద్రాబాద్‌లోని బాలికల పాఠశాలల్లో పనిచేశా. మా ఇద్దరమ్మాయిలూ విదేశాల్లో స్థిరపడ్డారు. మావారు రామూర్తి ఇరవై ఏళ్ల క్రితం మరణించారు. ఆ బాధనూ, ఒంటరితనాన్నీ మర్చిపోవడానికి హైదరాబాద్‌లోని దేశ జనసేనా మండలిలో కొన్నాళ్ళు పనిచేశా. అప్పుడే. నాకొచ్చే జీతాన్నీ, సమయాన్నీ సేవకోసమే అంకితం చేయానలుకున్నా' అంటారామె..

**ఉపకార వేతనాలు ఇస్తూ..** ప్రభుత్వ బడులకు వచ్చేది ఎక్కువగా పేద పిల్లలే. వీరిలో కొందరు కనీస ఖర్చులకూ డబ్బులేక మధ్యలోనే చదువుకి స్వస్తి చెబుతుండటం చూసి బాధనిపించేది. అందుకే, ప్రతిభావంతులైన పేద విద్యార్థినులను గుర్తించి ఉపకార వేతనాలు అందించడం మొదటుపెట్టా అంటారు థెరిస్సా. ఇలా ఇప్పటివరకూ సుమారు 200 మందికిపైగా విద్యార్థులకు చేయూతనిచ్చారు. ఇందుకోసం ఏటా మూడు లక్షల రూపాయలకు పైగా వెచ్చిస్తున్నారు. అలాగే ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాల్లోని మహిళలకు నైపుణ్యాల శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వాళ్లు నిలబడేలా చేస్తున్నారు. నిలువ నీడలేక అష్టకష్టాలు పడుతున్న 113 కుటుంబాల ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్ అందించి సాయపడ్డారు.

**వారందరి సాయంతో..** సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్న ఆలోచన రాగానే నా జీతం. తర్వాత పింఛను డబ్బుల్నీ ఇందుకోసమే ఖర్చు పెట్టాలని నిర్ణయించుకున్నా. నా ఆలోచనను పిల్లలకు చెబితే సంతోషించారు. తామూ కొంత సాయం చేస్తామని ముందుకొచ్చారు. నా స్నేహితులు జూలియన్, శాంతిరెడ్డితో పాటు ఇరుగుపొరుగువారూ, బంధువులు అంతా తలా ఓ చేయి వేస్తుంటారు. అని చెబుతారు థెరిస్సా. ఈ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలోకి ఆహ్వానించడమే కాదు.. ఈమెను జిల్లా డైరెక్టర్‌గానూ ఎంపిక చేశారు.

**నేత్ర పరీక్షలు...** పేదరికంతో అనారోగ్యాల్ని సైతం పట్టించుకోని వారెందరో పల్లెల్లో కనిపిస్తుంటారు. అలా ఓ ఇద్దరు మహిళలు అవసరమైన డబ్బులు లేవని అత్యవసరం శస్త్రచికిత్సలకు దూరంగా ఉండటం గమనించా. అందుకే కామినేని ఆసుపత్రుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించా. మోత్కూరు, అడ్డగూడురు మండలలాల్లోని సుమారు 30కి పైగా గ్రామాల్లో ఉచిత కంటి శస్త్ర చికిత్సల శిబిరాలు నిర్వహించి 500 మందికి కంటి ఆపరేషన్లు చేయించా. 2 వేల మందికిపైగా కంటి అద్దాలు అందించా. అంటారామె. ధర్మారం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికిరూ.3.50 లక్షలు వెచ్చించి జోరు, మోటార్‌పైపు లైను ఏర్పాటు చేయించారు.❑



# రుచికి, ఆరోగ్యానికి మేలు..



**దోసకాయ పప్పు. దోసకాయ పచ్చడి, వింటేనే నోరూరుతుంది. అల్లం దట్టించి కూర చేసినా, ఇతర కూరగాయలతో కలిపి వండినా వహ్వా అనిపిస్తుంది. ఏడాది పొడవునా దొరికే దోస రుచికి రుచి, ఆరోగ్యానికి ఆరోగ్యం. ఇదెంత మేలు చేస్తుందో చూద్దాం..**


❖ దోసలో విటమిన్లు, ప్రొటీన్లు, పీచరు, మాంగనీస్, ఐరన్ క్యాల్షియం, పొటాషియం, మెగ్నీషియంలు ఉన్నందున మంచి పోషకాహారం. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది.

❖ ఇందులో క్యాల్షియం, విటమిన్–కె అధికంగా ఉన్నందున ఎముకలు, దంతాలు దృఢంగా ఉంటాయి. అధిరశాతం నీరు ఉంటుంది. కనుక డీహైడ్రేషన్ సమస్య రాదు.

❖ యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లెవనాయిడ్స్ యాంటీక్యాన్సర్ గుణాలు ఉన్నందున క్యాన్సర్‌తో సహా అనేక రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. చర్మం మీద చేరిన మలినాలు, మృతకణాలు నశించి మెరుపు వస్తుంది.

❖ రక్తపోటును, బ్లడ్‌సుగర్‌ను నివారిస్తుంది. టాక్సిన్స్‌ను నివారిస్తుంది. పీచు పదార్థం అధి కంగా ఉన్నందున శరీరంలో చేరిన వ్యర్థాలు తొలగుతాయి. కళ్లకు చలవ చేస్తుంది. ❑

# వీకెండ్‌లో స్కిన్ కేర్ ముఖ్యం



**ట్యాన్ తగ్గాలంటే..**

❖ స్పూను కాఫీ పొడిలో స్పూను తేనె, స్పూను బంగాళదుంప రసం, స్పూను గంధం పొడివేసి చక్కగా కలిపితే డీ ట్యాన్ ప్యాక్ రెడీ. ఈ ప్యాక్‌ను ముఖం, చేతులు, మెడపైన పూతలా వేసి పది హేను నిమిషాలు అరనివ్వాలి. తరువాత తడి బట్టతో తుడిచేసి, నీటితో కడిగేయాలి.

❖వారానికి రెండు–మూడుసార్లు ఈ ప్యాక్ వేసుకుంటే నలుపుపోయి, చర్మం నిగారింపు సంతరించుకుంటుంది. ప్యాక్ వేసుకునే సమయం లేనప్పుడు..టొమాటో రసాన్ని ముఖానికి రాసుకుంటే ట్యాన్ తగ్గుతుంది.

❖ నిమ్మరసంలో బంగాళదుంప రసం కలిపి ముఖానికి పెట్టుకున్నా ట్యాన్ పోతుంది.

❖ ఈ ప్యాక్‌లు వేసుకున్నప్పటికీ రాత్రి పడుకునేముందు చేతులు, కాళ్లకు నైట్‌క్రీమ్ రాసుకుంటే ట్యాన్ తొలగి చర్మం కాంతిమంతంగా మెరుస్తుంది.

**హెయిర్ కేర్ ...**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో కొద్దిగా నీళ్లు కలిపి, తలస్నానం చేసిన జుట్టుకు కుదళ్ల నుంచి చివర్ల వరకు పట్టాంచాలి. ఇలా చేయడం వల్ల తలస్నానం చేసిన తరువాత కూడా జుట్టుకు పట్టి ఉండే జిడ్డు వదులు తుంది. వారానికి ఒకసారి ఇలా చేయాలి. ❖ఉసిరి పొడిలో నిమ్మరసం వేసి పేస్టులా కలపాలి. ఈ పేస్టుని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి క్యాప్ పెట్టుకోవాలి. గంట తరువాత మైల్డ్ షాంపూతో తల స్నానం చేయాలి.

❖. ఈ ప్యాక్‌లో విటమిన్ సి పుష్కలంగా ఉండి కురులను దృఢంగా మారుస్తుంది. జుట్టురాలడం కూడా తగ్గుతుంది. త్వరగా తెల్లబడదు. ❑

# అరటి కాయ పెరుగు పచ్చడి



**కావలసిన పదార్థాలు :** అరటికాయలు – మూడు, పెరుగు–ఒకటిన్నర కప్పు, చింతపండు– కొద్దిగ, పచ్చిమిర్చి–పది, కరివేపాకు–రెండు రెబ్బలు, ఉప్పు, నూనె–తగినంత, పోపుగింజలు – ఓ స్పూను

**తయారు చేసే విధానం :** ఒక్కో అరటికాయని మూడు ముక్క లుగా కోసం ఉడికించాలి. ఓ పాన్‌లో నూనెవేసి పచ్చిమిర్చ, పోపుగింజలు, చింతపండు వేయించి గ్రైండ్ చేసి పెరుగులో కలపాలి. ఆ తర్వా ఉప్పు జతచేయాలి. అరటికాయ ముక్కల తొక్కతీసి పెరుగులో వేసి గరిటతో బాగా కలపాలి. దీనికి జీలకర్ర, కరివేపాకు పోపు పెడితే అరటికాయ పెరుగుపచ్చడి సిద్ధం. ❑

# ఫ్రిజ్‌లో ప్రతీది పెట్టేస్తున్నారా !



**రిఫ్రిజిరేటర్‌లో ప్రతిదీ.. తోసేయకండి. సీజన్‌తో పనిలేకుండా అన్ని రకాల ఆహార పదార్థాలను రిఫ్రిజిరేటర్‌లో పెట్టేస్తుంటారు కొందరు. అయితే అన్నింటిని రిఫ్రిజిరేటర్‌లో పెట్టాల్సిన అవసరం లేదని చెబుతున్నారు నిపుణులు. ఐదురకాల ఆహారాలను రిఫ్రిజిరేటర్లో పెట్టాల్సిన అవసరం అసలు లేదు. అవేంటో చూండి.**

**ఫ్రిజ్‌లో పెట్టకూడని పదార్థాలు...**



◗ టొమాటోలను ఫ్రిడ్జ్‌లోపెట్టడదం వల్ల వాటిలోని సహజసిద్ధమైన రుచిపోతుంది. వాటిని బయట ఉంచితేనే తాజాగా రుచిగా ఉంటాయి.

◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. ◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. అరటి పండ్లు త్వరగా పండిపోతా యని రిఫ్రిజిరేటర్‌లో పెడుతుంటారు. ఇది మంచిదికాదు. అరటిపంట్లను గది ఉష్ణోగ్రత వద్ద ఉంచితేనే మంచిది.




◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజి రేటర్‌లో పెట్టాల్సిన అవసరంలేదు. మీరు తులసి లేదా రోజ్మేరీని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తే, అవి త్వరగా ఎండిపోతాయి. మీరు ఈ మూలికలను ఒక చిన్న గ్లాసులో కొద్దిగా గది ఉష్ణోగ్రత నీటిలో ఉంచవచ్చు. లేదా వంటగదిలో సూర్యకాంతి నుంచి దూరంగా ఉంచవచ్చు.



◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. కాఫీను, కాఫీ పొడర్‌ను ఫ్రిజ్‌లో ఉంచకూడదు. ఒకవేళ ఉంచితే.. అది దాని చుట్టూ ఉన్న ఆహార పదార్థాల రుచిని తీసేసుకుంటుంది.

◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. పుచ్చకాయలను కట్ చేయకుంటే వాటిని బయటే ఉంచాలంటున్నారు నిపుణులు, వాటిని ముక్కలు చేసిన తర్వాతనే ఫ్రిజ్‌లో నిల్వ చేయవచ్చని తెలిపారు. ◗ సాస్, జామ్, జెల్లీలను రిఫ్రిజిరేటర్ లో పెట్టాల్సిన అవసరంలేదు. . బ్రెడ్ స్లైసులను రిఫ్రిజిరేటర్‌లో ఉంచితే త్వరగా పాడైపోతాయి.



◗. పీచ్, ప్లమ్, బ్లాక్‌బెర్రీ, అవకాడోలు రిఫ్రిజిరేటర్‌లోకంటే బయటే ఉంచాలి. ❑

# దైవం మానుషరూపం



**అఖిలాండ కోటి** బ్రహ్మాండ నాయకుడైన భగవంతుడి బిడ్డలుగా, మానవ జన్మ ఉంటుంది. పశుపక్షా కాయలకూ. వృక్ష జాలాని కీ లేనిమాట, మనుషులకు దైవం ఇచ్చాడు. అలాగే జ్ఞానసంపదతో మసలుకుంటూ, మంచిచెడుల వివక్షలను గ్రహించే శక్తి కూడా మానవులకే సాధ్యం. పుట్టుక అనేది కర్మాను సారంగా సంభవిస్తుంది కనుక నరులుగా, జన్మించిన వారందరు ఒకేలా ఉండరు.

కులమతాలు, భోగ భాగ్యాలు, సిరిసం పదలు, ధనికపేద వర్గాలు, మనుషులు సృష్టించుకున్న మార్గా లేకాని భగవంతుడికి అందరూ సమానులే. ఎవరూ కావాలని, ఫలానా చోట, గొప్పవారిగా, అగ్రకులాలలో అందరి కంటే వచ్చేవి కావు. పూర్వజన్మ ఫలాలుగానే అవి లభిస్తాయి. అంగ వైకల్యం మానసిక దౌర్బల్యాలు, పేద రికం మానవులకు శాపాలుగా కాకుండా. సాటి మనుషుల కరుణదయ, సహాయసహకారాలు, మంచి గుణాలతో, వాటిని కనునురుగు కావించాలంటే, మనుషులతో మానవత్వం ఉంటేనే, దైవత్వం వారిలో చోటు చేసుకుని, మనిషే గోచరిస్తాడు. అన్ని జన్మలలో మానవజన్మ ఉత్తమం కనుక, తోటివారిని కూడా తమలాగే అనుకుని ఆదరాభిమానాలు, ప్రేమవంటి భావాలతో, సేవానిరతితో, మానవ జీవితం పునీతం కాగలదు. తానే అన్నిటా అధిపతిని అనుకుని, పక్కవారి పట్ల నిరాదరణ నిర్లక్ష్య ధోరణులతో, అహం కార స్వభావులైనవారికి దైవకృప లభించదు. వారెన్ని పూజలు చేసినా వ్యర్థమే. నరులను, పరాయిలుగా దూరంగా మసలే వారికి, పరమాత్ముడు కూడా దూరమే. దురదృష్టవ శాత్తు కలికాలంలో పరిస్థి తులన్నీ తారుమారయి మానవ మనుగడ అస్తవ్యస్తమై, మనుషుల మధ్య అగాధాలు పెరిగి కుటుంబ సౌఖ్యాల, సంఘ జీవనాలు స్వార్థంతో నిండిపోయి, ఒకరికి ఒకరు అకారణ వైరాలతో సంబంధ బాంధవ్యాలను విడనాడి, నిస్సార మైన నిత్యజీవితాలతో కాలం వెళ్ల దీస్తున్నారు. ఈ పరిణామాలు పరమాత్మకు రుచించవు. తన సంతానంగా, సుఖసంతోషాలతో సమిష్టిగా సమాజంలో వర్థిల్లాలనుకునే భగవంతుడికి, ఈ విచ్ఛిన్న, విభిన్న, భయకర, మానవుల ధోరణులు, వారి నాశనాన్ని వారే కొనితెచ్చుకునే వారిలా కనిపిస్తారు. అందుకే అందరూ దుష్ట స్వభావాలకు స్వస్తి చెప్పి పరోపకారం ఇదం శరీరం అనుకుంటూ, స్వంత లాభాలు కొంతైనా మానుకుంటే, ప్రతీ మనిషీ దేవుడే అయి శాంతిగా ఆనందాన్ని అందుకుంటాడు. ❑

**ఆధ్యాత్మికం**

# చదువులో ఇబ్బంది పడుతుంటే ..

**బడి నుంచి పిల్లలు ఇంటికి రాగానే హోం వర్క్‌లు, పాఠాలు చదవడం వంటి బాధ్యతలు మొదలయ్యాయి. కొంత మంది పుస్తకం తీయమంటే ఏదో వంకతో తప్పించుకు తిరుగుతుంటారు. ఇలాంటి పిల్లల మనసులోని ఇబ్బందిని తెలుసుకొని పరిష్కరించక పోతే చదువులో వెనకబడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.**



కొంత మంది కొవిడ్ ప్రభావంతో పుస్తకాలు, పరీక్షలకు దూరమైన పిల్లలకు తిరిగి పాఠాలు చదవాలంటే కాస్తంత ఇబ్బంది ఉండటం సహజమే. అయితే వారి నిరాశక్తతను అమ్మానాన్న కనిపెట్టగలగాలి. వారిని పుస్తకాల వైపు మళ్లించే ప్రయత్నం చేయాలి. చదువుకోండి అని చెప్పి ఇంకేదో పని చేసుకోకుండా.. పిల్లలతోపాటు కూర్చోవాలి. పాఠాలను పైకి చదువుతూ, వారితో చెప్పించాలి. పెద్దవాళ్ల ఉత్సాహాన్ని చూసి చిన్నారులు పాఠ్యాంశాలపై ఆసక్తిని తెచ్చుకుంటారు. సమయానికి హోం వర్క్ పూర్తిచేస్తే చిన్న చిన్న కానుకలు అందించడం, లేదా ఓ గంట ఆటలకు అనుమతించడం వంటివన్నీ చిన్నారుల్లో చదువుకోవాలనే ఆలోచనను తెస్తాయి.

**తరగతిలో...** కొందరు పిల్లలకు తరగతిలోనే సమస్య ఉంటుంది. పాఠాలు అర్థం కాకపోవడం లేదా తోటివారి వేగంతో సమానంగా పాఠ్యాంశాలను అనుసరించ లేకపోవడం కారణాలు కావొచ్చు. పిల్లల్లో చదువుపట్ల అనాసక్తి పెరుగుతున్నప్పుడు వారి ఉపాధ్యాయులను కలిసి మాట్లాడాలి. పిల్లల ప్రవర్తన, వారు తరగతిలో ఏకాగ్రతగా ఉంటూన్నరా లేదా వంటివన్నీ తెలుసుకోవాలి. అప్పుడే సరైన కారణాన్ని కనిపెట్టి, పరిష్కారాన్ని అందించవచ్చు. చదవడం, రాయడంలో సమస్య ఉందని తెలిస్తే ఇంటివద్ద సాధన చేయించాలి. వారితోపాటు కలిసి పాఠాలు చదవడం, రాయడానికి ఆసక్తిని పెంచేలా చేయడం వంటివి పిల్లలను తిరిగి చదువువైపు అడుగులేసేలా చేస్తాయి.

**వేరే మార్గంలో...** హోంవర్క్ చేయాలంటే కొందరు చిన్నారులకు కాసేపైనా ఒకచోట కూర్చోవడానికి ఇష్టపడరు. అటువంటప్పుడు కోపాన్ని ప్రదర్శించ కూడదు. చదువు మాన్పించేస్తా అంటూ బెదిరింపు మాటలతో బాధపెట్ట కూడదు. ముందు వారిలో ఏకాగ్రత పెరిగేలా చేయడానికి కృషి చేయాలి. తోటపని చేయించడం, కథలు చదివి వినిపించడం వంటివి అలవరచాలి. రోజూ తమతో కలిసి చిన్న చిన్న వ్యాయామాలు చేయాలంటూ తల్లిదండ్రులు పిల్లలతో వర్కవుట్లు చేయాంచాలి. ఆడుతూ పాడుతూ చేసేవ్యాయా మాలను అలవాటు చేయాలి. వారి ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించాలి. సరదాగా మొదలు పెట్టినా.. ఇవన్నీ వారిలో క్రమేపీ ఏకాగ్రతను పెంచుతాయి. అలా చదువుకోవడానికి ఆసక్తినీ తెచ్చుకుంటారు.❑

# మృత్యుంజయునికి కోటి దండాలు స్వామి అమ్మవార్లకు నిత్యోత్సవం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సోమవారం భక్తులతో కిట కిట లాడింది. శ్రీకాళహస్తీశ్వరాలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. కుడివైపు చూస్తే మృత్యుంజయస్వామి ప్రతిష్టిత లింగం దర్శనమిస్తుంది. ఎడమవైపు నిత్యకళ్యాణోత్స వం దర్శనమిస్తుంది. ఇక సోమవారం ఆలయంలో నిత్యోత్స వం ప్రత్యేక ఆకర్షణ. భక్తులకు పండగే పండగ అన్నట్లు ఉంటుంది.ముఖ్యంగా సోమవారం ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తులు' అభిషేకాల్లో పాల్గొనటానికి'పరుగులు తీస్తుంటారు.ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు.దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం,మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.



**మృత్యుంయస్వామికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు,గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

**నిత్యకళ్యాణం భక్తుల సంబరం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆద్మాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు. సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్యకళ్యాణోత్స వానికి విశేష స్పందన వచ్చింది.గణపతి పూజలు, నవగ్రహ పూజలు, యజోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

# కొందరి పుట్టుకే దేశానికి ప్రమాదకరం

## శ్రీ.శ్రీ.శ్రీ స్వరూపా నందేంద్ర సరస్వతి మహాస్వామి

**కాణిపాకం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** సనాతన ధర్మం పట్ల అవగాహన లేకుండా జీవిస్తున్న విషపురుగుల కన్నా నీచమైన పురుగులుగా జీవిస్తున్న వారి పుట్టకు దేశానికే ప్రమాదకరమని విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి అన్నారు. సోమవారం కాణిపాకం పర్యటనకు విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాణిపాకం దేవస్థానంలో స్వామివారి బ్రహోత్స వాలు దేదీప్యమానంగా జరుగుతున్నాయని తెలిపారు. ఇదే సనాదన ధర్మమన్నారు. అయితే సనాతన ధర్మం పట్ల అవగాహన లేకుండా కొంతమంది రాజకీయ నాయకులు విషపురుగుల కన్నా నీచమైన పురుగులుగా జీవిస్తున్నారని తెలిపారు. ఇందుకు ఉదాహరణే తమిళనాడు సీఎం స్టాలిన్ కుమారుడి వ్యాఖ్యలని అన్నారు. దేవాలయాల చుట్టూ ఎంతో మంది కులమతాలకు అతీతంగా ప్రత్యక్షంగా,పరోక్ష ంగా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. సనాతన ధర్మం ఎంతో ఉన్నతమైనదని స్వామీజీ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆలయ ఈఓ వెంకటేశు, మాజీ ఛైర్మన్ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి వారిని విశాఖ శ్రీశారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి సోమవారం దర్శించుకున్నారు. దేవస్థానం ఆహ్వానం మేరకు స్వామివారి బ్రహ్మోత్స వాల్లో పాల్గొనేందుకు స్వామీజీ సోమవారం కాణిపాకం విచ్చేశారు. ఈసందర్భంగా ఆలయంలో జరిగిన పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయనకు దేవస్థానం తరపున ముందుగా ఘనస్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న స్వామీజీకి ఆలయ ఈఓ ఎ.వెంకటేశు, మాజీ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి దర శ్న న ఏర్పాట్లు చేశారు. అనంతరం స్వామీజీ స్వామివారి సేవలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు. వీరికి స్వామివారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. అలాగే ఆలయంలో జరిగిన సంకటమర చతుర్థివ్రతంలో స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామి పాల్గొని స్వామి అమ్మవార్లకు ప్రత్యేకపూజలు చేశారు. అలాగే భక్తులకు సంకటహర చతుర్థివ్రతం మహత్యం గురించి ఆధ్యాత్మికోపన్యాసం చేశారు.అనంతరం స్వామివారికి సంకటహర చతుర్థి సందర్భంగా జరిగే స్వామివారి స్వర్ణరథోత్స వంలో పాల్గొని స్వామి,అమ్మవార్లకు ప్రత్యేపూజలు చేశారు. అనంతరం ఆలయ పుష్కరిణిలో జరిగిన కోనేరుహారతి పూజా కార్యక్రమంలో స్వామీజీ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఏఈఓలు ఎస్వీ,కృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, రవీంద్రబాబు, హేమమాలిని, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్‌లు బాబు, సురేష్, స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఎంపీటీసీ సుధీర్‌లతో పాటు ఉత్స వ ఉభయదారులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.



స్వరూపా నంద్రేంద్ర సరస్వతి మహాస్వామికి స్వాగతం పలుకుతున్న ఆలయ ఇఒ, అర్చకులు

# మహాత్ముని మార్గం సదా ఆచరణీయం

## మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిలకు నివాళులర్పించిన రైల్వే అధికారులు - ముగిసిన స్వచ్ఛ భారత్ పక్షోత్సవం

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త** జాతిపిత మహాత్మాగాంధీ, స్వాతంత్ర్య భారత రెండో ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రిలో త్యాగనిరతి, రాజనీతిలవల్లే నేడు మనం స్వేచ్ఛ, స్వాతంత్ర్యాన్ని సంపూర్ణంగా అనుభవిస్తున్నామని డిఆర్ఎం మనీష్ అగర్వాల్ పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 154వ, జైజవాన్-జైకిసాన్ నినాదం సృష్టి కర్త మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతి, స్వచ్ఛతా పక్షోత్స వం ముగింపు వేడుకలు సోమవారం జరిగాయి. రైల్వే క్రీడా మైదానంలో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీచిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రైల్వే స్టేషన్ ప్రాంగణం నుంచి సైకిల్ ర్యాలీ, డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో ప్రత్యేక రక్తదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ.. గత తొమ్మిది ఏళ్ల నుంచి ఏటా సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 02 వరకు స్వచ్ఛతా పక్షోత్స వాన్ని జరుపుకుంటున్నామన్నారు. మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిలు ఆశించిన స్వరాజ్యం, సుపరిపాలనలు అందించడమే వారికి మనమిచ్చే ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వే ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్‌పిఎఫ్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలోఅదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, సిఎంఎస్ డాక్టర్ ప్రభావతి గజలక్ష్మితోపాటు, జయశంకర్‌చౌహాన్, ప్రదీప్‌బాబు, శీతల్ బన్సల్, అక్కిరెడ్డి, మంగాచార్యులు, నవీన్‌కుమార్, రామస్వామి, టి.మురళీ కృష్ణ, రైల్వే పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధన్‌రావులతోపాటు ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు ఆర్‌పిఎఫ్ విభాగం ఐపిఎఫ్ రమేష్‌గౌడు, ఎస్ఐపిఎఫ్‌లు ఆనందప్ప, జయప్రకాష్‌రెడ్డి, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిక్షణను పాటిస్తానని రైల్వే సిబ్బందిచే ప్రతిజ్ఞచేయిస్తున్న డిఆర్ఎం మనీష్ అగర్వాల్




# గాలిగోపురం వద్ద భద్రతపై ఆకస్మిక తనిఖీలు

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు నడకమార్గాల్లో తీసుకున్న భద్రత చర్యలపై సోమవారం రాత్రి టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు చేశారు. ఇటీవల నడకమార్గాలకు ఆనుకుని వున్న అటవీప్రాంతాల్లో వన్యప్రాణులు సంచారం తగ్గడంతో భక్తుల భద్రత ఎలా ఉందనే అంశంగా ఆయన స్వయంగా తనిఖీలు చేశారు. విజిలెన్స్, గూర్ఖా, సెక్యూరిటీ సిబ్బందితొకలసి నడచి వస్తున్న భక్తులను, అక్కడి దుకాణాదారులను పలకరించి వివరాలు సేకరించారు.



# చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ 'సత్యమేవ జయతే' భువనేశ్వరి నిరాహార దీక్ష

## ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు దీక్షలో కూర్చున్న భువనేశ్వరి

## పిల్లల చేతులమీదుగా నిమ్మరసం తీసుకుని 5.10 గంటలకు దీక్ష విరమణ

## మా కుటుంబం మొత్తాన్ని జైల్లో పెట్టినా కార్యకర్తలు టిడిపిని నడిపిస్తారు

## చంద్రబాబు అరెస్టుతో చనిపోయిన 105 కుటుంబాలను స్వయంగా కలుస్తా:భువనేశ్వరి

**ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా బ్యూరో,అక్టోబర్ 2, ప్రభాతవార్త :** సత్యమేవ జయతే పేరుతో తాను చేసిన దీక్ష చంద్రబాబు నాయుడు కోసమో తన కుటుంబం కోసమో కాదని ప్రజల కోసం, అన్యాయాన్ని ప్రశ్నించడం కోసమని నారా భువనేశ్వరి అన్నారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాజమహేంద్రవరంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు భువనేశ్వరి నిరాహార దీక్ష చేశారు. రాజమహేంద్రవరంలోని కోరుకొండ రోడ్డులోని క్వారీ సెంటర్‌లో భువనేశ్వరి దీక్షలో కూర్చున్నారు. అంతకముందు విద్యానగర్‌లోని క్యాంప్ కార్యాలయం నుండి బయలు దేరిన భువనేశ్వరి కంబాల చెరువులోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి దీక్షా స్థలికి వెళ్లి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహానికి, తండ్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి దీక్షను ప్రారంభించారు. ఈ దీక్షకు వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి మద్దతు తెలిపారు. యువత, ముస్లిం మహిళలు, గృహిణిలు, ఉద్యోగస్తులు దీక్షా వేదిక వద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. చంద్రబాబు అరెస్టు అక్రమమని నినదించారు. చంద్రబాబుతోనే మేము అంటూ మద్దతు తెలిపారు. భువనేశ్వరికి చిన్నారులు నిమ్మరసం అందించి దీక్షను విరమింపజేశారు. తరలివచ్చిన మహిళలు, ప్రజలనుద్దేశించి భువనేశ్వరి ప్రసంగిస్తూ మా కుటుంబాన్ని జైల్లో పెట్టడంపైనే ప్రభుత్వ ధ్యాస ఉందని అన్నారు. అరెస్టుతో కుటుంబంలో ఉన్న నలుగురం నాలుగు దిక్కులయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును జైల్లో పెట్టాక బ్రాహ్మణి, తాను రాజమహేంద్రవరంలో ఉన్నామని, లోకేష్ న్యాయం కోసం ఢిల్లీలోనే ఉన్నాడన్నారు. తమ కుటుంబానికి ఈ పరిస్థితి ఎదురవుతుందని ఏనాడూ అనుకోలేదని బాధను వ్యక్తం చేశారు. చంద్రబాబు అరెస్టుతో రాష్ట్రంలో 105 మంది చనిపోయారని, వారి కుటుంబాలను కలిసి పలకరిస్తానన్నారు. వారి కోసం నిలబడతామని హామీ ఇచ్చారు. నిజం గెలివాలి అనేది మన నినాదం దీని కోసం నేను కూడా ప్రజల వద్దకు వస్తాను కలిసి పోరాటం చేద్దాం అని భువనేశ్వరి పిలుపు నిచ్చారు. రాష్ట్రంలో నిజం గెలవాలి.. ప్రజలు నిలవాలి.. మనకు మళ్లీ స్వాతంత్ర్యం రావాల్సి ఉంది. నేను ప్రజలతోనే ఉంటూ ప్రజల కోసమే పోరాడుతూ.. చంద్రబాబు , కుటుంబం కోసం నేను దీక్ష చేయలేదు. గాంధీ జయంతి రోజున ప్రజల కోసం అన్యాయాన్ని వెలుగెత్తి చెప్పడానికి దీక్ష చేశా. మహాత్మాగాంధీ దేశం కోసం బ్రిటీషు వాళ్లతో పోరాడి స్వాతంత్ర్యం తీసుకొచ్చారు. అలాంటి వ్యక్తికే జైలు జీవితం తప్పలేదు. జైలు నుండి గాంధీ ఎన్నోసార్లు బయటకు వచ్చారు. మళ్లీ జైలుకు వెళ్లారు. నా వెనుక మీ అందరూ ఇచ్చిన ధైర్యం ఉంది. కుటుంబానికి సమయం కేటాయించాలి అని గతంలో చంద్రబాబు పై ఒత్తిడి తెచ్చేదాన్ని. కానీ ఇప్పుడు చెప్తున్నా నా ఆయుష్షు కూడా పోసుకుని చంద్రబాబు మరిన్ని రోజులు బతకాలి. ప్రజలకు సేవలు అందించాలి. సత్యమేవ జయతే అహింసా అనే పదాలు నమ్మి దీక్షలో కూర్చున్నా. ఎన్టీఆర్ టిడిపిని ప్రజల కోసం ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ఎంతో నిజాయితీ పరులు. ఆ నీడ కిందే మా కుటుంబం ముందుకు నడిచింది. చంద్రబాబు కూడా అదే స్ఫూర్తితో పార్టీని ముందుకు నడిపారు. ఎన్టీఆర్, చంద్రబాబు సీఎంలుగా చేసినా మా కుటుంబంపై అవినీతి మచ్చ లేదు. అది ఎన్టీఆర్ మాకు నేర్పించిన క్రమశిక్షణ. ఎన్టీఆర్, చంద్రబాబు సీఎంలుగా ఉన్నా ఏనాడూ ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేయలేదు. అవినీతి చేసినట్లుగా మా కుటుంబంపై ఒక్క ఆరోపణ కూడా లేదు. మా పని మేము చేసుకుంటూ వెళ్లే వాళ్లం. ఎన్టీఆర్ స్ఫూర్తితో చంద్రబాబు పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. యువతకు మంచి చేద్దామనే చంద్రబాబు ఆలోచిస్తారు. 25 ఏళ్ల క్రితమే ఐటీ గురించి ఆలోచించారు. సైబరాబాద్‌ను చంద్రబాబు నిర్మించారు. బిల్‌గేట్స్, బిల్‌క్లింటన్ లాంటి గొప్ప వ్యక్తులు చంద్రబాబు లీడర్‌షిప్‌పై ఉన్న నమ్మకంతోనే వచ్చి పెట్టుబడులు పెట్టారు. హైదరాబాద్ అభివృద్ధి అయ్యిందంటే దాని వెనుక చంద్రబాబు హార్డ్‌వర్క్ ఉంది. రోజుకు 18 గంటలు పనిచేసే వారు. రాష్ట్ర విభజన అయ్యి సీఎం అయ్యాక అమరావతి, పోలవరం గురించే నిత్యం ఆలోచించే వారు. అమరావతి సైబరాబాద్‌ను మించిపోవాలని కల కనేవారు. రాష్ట్ర విభజనకు ముందు 9 ఏళ్లు సీఎంగా చేసినా విభజన తర్వాత 5 ఏళ్లు పాటు చంద్రబాబు పడిన కష్టం నేను ఏనాడూ చూడలేదు. విభజనతో రాష్ట్రంలో అప్పులు, రాళ్ల రప్పలు తప్ప ఏమీ లేవు. ఒక ఇల్లు కట్టాలంటే కనీసం 2 ఏళ్లు పడుతుంది. అలాంటి ఆదాయం లేని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలంటే 10 ఏళ్లు పడుతుంది. కానీ 5 ఏళ్లలోనే ఎందుకు చేయలేదని హేళన చేశారు. ప్రజలు చేసిన పొరపాటుకు ఉన్నది కూడా పోయింది. మీరంతా మళ్లీ ఆలోచించి ఓటు వేయాలి. మమ్మల్నందరినీ అరెస్టు చేసినా మా బిడ్డలైన కార్యకర్తలు టిడిపి జెండాను ఎగురవేసి ముందుకు తీసుకెళ్తారు. మేము లోపలున్నా టిడిపిని ముందుకు నడిపిస్తారు. చంద్రబాబుపై నమ్మకం ఉంచిన మీ అందరినీ చూస్తుంటే నాకు చాలా సంతోషంగా ఉంది. చంద్రబాబును అరెస్టు చేశాక మద్దతుగా ప్రజలు దీక్షలు, ర్యాలీలు చేశారు. దీన్ని నేను మర్చిపోలేను. చంద్రబాబు ఇచ్చిన వెలుగుతోనే చాలా కుటుంబాలు సవ్యంగా నడుస్తున్నాయి.

# సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం

## - విఐపి బ్రేక్, ఎస్ఎస్‌డి టోకెన్లు రద్దు

## - క్యూలైన్లలో భక్తుల సౌకర్యాలపై టిటిడి ఛైర్మన్ భూమన

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** పెరటాసి మాసం...వారాంతం,వరుస సెలవులతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి భారీగా తిరుమలకు చేరుకున్న భక్తులకు త్వరితగతిన స్వామివారి దర్శనం చేయించేందుకే తొలి ప్రాధాన్యతనిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే తిరుమల ఆలయంలో జారీచేసే విఐపి బ్రేక్ దర్శనాలు, సుపథం, ఎస్ఎస్‌డి టైమ్‌స్లాట్ టోకెన్లు జారీని రద్దుచేయడం జరిగిందన్నారు.దాదాపు ఐదుకిలోమీటర్లు మేర వెలుపల క్యూలైన్లలో భక్తులు నిరీక్షిస్తుండటం ,తగిన వసతులు కల్పించడంపై సోమవారం మధ్యాహ్నం ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి తనిఖీలు చేశారు. టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, ఆరోగ్యఅధికారిణి డాక్టర్ శ్రీదేవి, డిఎఫ్ఒ శ్రీనివాసులు, విజిఒలు గిరిధర్,బాలిరెడ్డి, సిఐలు జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్, టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి కరుణాకర్‌రెడ్డి తిరుమల వెలుపల క్యూలైన్లను తనిఖీ చేశారు. క్యూలైన్లలో నిలబడి ఉన్న భక్తులను పలకరించి అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉంటూ క్యూలైన్లలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పిస్తుండటం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అటవీశాఖ అనుమతినిస్తే తిరుమలకు కాలినడక మార్గాల్లో మధ్యాహ్నం 2గంటల తరువాత చిన్నపిల్లలను అనుమతించే విషయం పరిశీలిస్తామన్నారు. వన్యమృగాల నుండి ఎలాంటి ముప్పులేదని అటవీఅధికారులు ధృవీకరిస్తే తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.



# వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని నిర్వహించిన దక్షిణ మ ధ్యరైల్వే

**మెట్టుగూడ, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్రమోది పిలుపు మేరకు స్వచ్ఛతా హిసేవ కార్యక్రమాన్ని విశాఖపట్నం.... సికింద్రాబాద్ మధ్య నడుస్తున్న వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌లో 14 నిమిషాల పాటు స్వచ్ఛతా కార్యక్రమాన్ని దక్షిణ మధ్యరైల్వే సిబ్బంది, అధికారులు విజయవంతంగా నిర్వహించారు.రైలును పూర్తిగా శుభ్రపరిచారు. జీఎం అరుణ్‌కుమార్ జైన్ ఈ ఛాలెంజ్‌ను స్వయంగా పర్యవేక్షించారు. మెకానికల్. క్లీనింగ్ సిబ్బంది మొత్తం వంధే భారత్ 16 కోచ్‌లను కేవలం 14 నిమిషాల వ్యవధిలో శుభ్రం చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ప్రయాణికులకు ఉన్నత శ్రేణీ శుభ్రత, సౌకర్యవంతమైన రైలు అనుభవాన్ని అందించేందుకు ఈ ఛాలేంజ్‌ను తీసుకున్నామని వెల్లడించారు. ప్రపంచ స్థాయి సేవలను అందించాలనే నిబద్ధతకు ఈ సవాలు ఒక ఉదహారణ అన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని క్రమం తప్పకుండా నిర్వహిస్తామని చెప్పారు. వందే భారత్ రైళ్లలో వంద కంటే ఎక్కువ సీట్ల సామర్థ్యాన్ని నమోదు కావడం పట్ల జీఎం సంతోషాన్ని వ్యక్తం చేశారు.



# ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి చూపాలి

## - ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహకాలు అందిస్తోంది

## - రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**మడకశిర టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త** మడకశిర నియోజకవర్గంలో రసాయనిక ఎరువులు,మందులకు స్వస్తి పలుకుతూ నియోజకవర్గంలో అధిక శాతం మంది రైతులు ప్రకృతి వ్యవసాయం బాట పట్టారని, రాష్ట్ర ప్రభుత్వం వారికి అనేక ప్రోత్సా హకాలు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం శ్రీసత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోని గోవిందపురం, రొళ్ల మండలం ఆర్.వద్రహట్టి గ్రామ సమీపాన రైతులు నాగరాజు, హనుమంతరాయ, కరియమ్మలు ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు చేసిన కంది, అలసంద, ఆముదం, అనప, గోరు చిక్కుడు ఇతర అంతర పంటలను, గోవిందపురంలో అనిత లక్ష్మి 5 ఎకరాల్లో అంతర పంటలను, నీలకంఠాపురంలో మోహన్‌దాస్ మూడు ఎకరాల అంతర్ పంటలను ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ జవహర్‌రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి, జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు, సబ్ కలెక్టర్ కార్తిక్, రైతు సాధికార సంస్థ వైస్ ఛైర్మన్ విశ్రాంతి ఐఎఎస్ అధికారి విజయ్‌కుమార్, ఎస్పీ మాధవరెడ్డి, వ్యవసాయసలహా మండలి ఛైర్మన్ రమణారెడ్డి, జడ్పిటిసి అనంతరాజు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయం సాగుపై ఆరాతీశారు. రైతులు చేసిన పంటల సాగు గురించి వివరించిన అనంతరం ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం నిజంగా అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాగే మరింత మంది ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించే దిశగా ప్రకృతి వ్యవసాయాన్ని రైతులు సాగు చేసి అధిక లాభాలను అర్జించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అభివృద్ధి అధికారి సుబ్బారావు, డిపిఎం లక్ష్మానాయక్, ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్, జిల్లా అగ్రిగోల్డ్ మెంబర్ హనుమంతరెడ్డి, ప్రకృతి వ్యవసాయ పంట సాగు చేస్తున్న రైతులు నాగరాజు, కరియమ్మ, అనుమప్ప, నరసింహమూర్తి, తిమ్మరాజు, అనిత, ఎంపిపి కవిత, డ్వామా పిడి రామాంజినేయులు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, డిఎల్‌డిఒ శివారెడ్డి, డిపిఓ విజయ్‌కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.శుభదాస్, రొళ్ల ఎంపిడిఓ ఆజాద్, తహశీల్దారు హసీనా సుల్తానా, మడకశిర తహశీల్దారు ముర్షవలి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు జడ్‌పిఎన్ఎస్ రమేష్ ఇతరులు పాల్గొన్నారు.



సేంద్రీయ వ్యవసాయంలో పరిశీలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

# కనకదుర్గమ్మకు 156గ్రాముల బంగారు సూత్రాలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 2, ప్రభాతువార్త:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ కనకదుర్గమ్మకు అలంకారం నిమిత్తం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు సోదరి సికింద్రాబాదు నివాసి పి.పద్మావతి, నాగశ్రీనివాస్ దంపతులు కుటుంబ సభ్యులతో సహా 156 గ్రాముల బరువు గల బంగారు చైన్‌తో 2 సూత్రాలను ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు దర్శన ఏర్పాట్లు గావించిన అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయంలోని నిత్య ఆర్జిత సేవల్లో విశేషముగా భక్తులు పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం గావించుకున్నారు.

**- నిత్యాన్నదాన విరాళం :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై నిత్య నిరతాన్నదాన పథకమునకు విజయనగరం పూపాటి రేగ మండలంకు చెందిన పులప కాశీబాబు, నాగమణి కుటుంబ సభ్యులతో సహా రూ.1,01,116/-లు విరాళమును ఆలయాధికారులకు అందచేశారు. దాతలకు దర్శనానంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



150 గ్రాముల మంగళసూత్రాలను అందచేసున ఎమ్మెల్యే వెల్లంపల్లి సోదరి

**- గాంధీ జయంతి వేడుకలు :** ఆలయ మహామండపం 6వ అంతస్తులో గాంధీ జయంతి సందర్భంగా ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆలయ ఈఈ'లు కెవిఎస్ కోటేశ్వరరావు, లింగం రమాదేవి, వైదిక సిబ్బంది, సహాయ ఈవో, పర్యవేక్షకులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# చిక్‌జాజూర్ పాసింజర్ 20 వరకు రద్దు - బెళగావి-మణుగురు ఎక్స్‌ప్రెస్ నవంబర్ 30 వరకు

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త** అనంతపురం జిల్లా నైరుతీ రైల్వే హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-రాయదుర్గం సెక్షన్, సోమలాపురం-రాయదుర్గం స్టేషన్ల మధ్య ఇంజనీరింగ్ విభాగానికి చెందిన పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నందున గుంతకల్లు-చిక్‌జాజూర్-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07585/86 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైళ్లను నేటి (ఈ నెల 03 మంగళవారం) నుంచి ఈ నెల 20 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. అలాగే ఈ నెల 07న, హొస్పేట్- బళ్లారి-హొస్పేట్‌ల మధ్య తిరిగే నెంబర్ 07397/95, హరిహర్- బళ్లారి-హరిహర్‌ల మధ్య తిరిగే నెంబర్ 07396, బళ్లారి నుంచి హొస్పేట్ వెళ్లే నెంబర్ 07398, హొస్పేట్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 07393 బయల్దేరే ప్రత్యేక డెమో ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు బోగీల సంబంధించిన యాంత్రిక పిరియాడికల్ ఐఓ హెచ్ సర్వీసింగ్ పనుల కారణంగా రద్దు చేశారు. దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్‌లో జరుగుతున్న రైలు మార్గాం పనుల కారణంగా బెళగావి నుంచి మణుగురు వెళ్లే నెంబర్ 07335 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను నవంబర్ 30 వరకు, మణుగూరు నుంచి బెలగావి వెళ్లే నెంబర్ 07336 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను డిసెంబర్ 01 వరకు ఖాజీ పేట మణుగురుల మధ్య పాక్షికంగారద్దు చేశారు. ఈ రైళ్లు ఆయా నిర్ణీత తేదీల వరకు బెళగావి-ఖాజీ పేట-బెళగావిల మధ్య సాగుతాయి.

## పాలమూరు ప్రజాగర్జన సభ దిగ్విజయంతో

# వణుకుతున్న కెసిఆర్ ఫ్యామిలీ



సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపి డా.లక్ష్మణ్

### బిజెపి ఎంపి, ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి పాలమూరు ప్రజా గర్జనసభ దిగ్విజయం కావడంతో కెసిఆర్ అండ్ ఫ్యామిలీ వణికిపోతున్నారని బిజెపి ఒబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ అన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ రూ.13500కోట్లతో తెలంగాణలో అభివృద్ధి కారన్యరకమాలు ప్రారంభిస్తే బిఆర్ఎస్ నాయకులు రాజకీయంగా నష్టపోతామనే దురుద్దేశంతో జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. తమది కుటుంబ పార్టీయేనని చెప్పుకుంటున్న మంత్రి కెటిఆర్, తెలంగాణ ఉద్యమకారులు, రాష్ట్రంలోని నిరుద్యోగులు, పేద ప్రజలు, మహిలలు తమ కుటుంబ సభ్యులు కాదా అంటూ ప్రశ్నించారు. ప్రపంచంలో జి 20 సమావేశాలు, చంద్రయాన్ 3 విజయవంతం, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ చట్టం తీసుకుని వచ్చిన మోడికి దన్యవాదాలు తెలిపేందుకు మహిళలు, యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చిన బ్రహ్మరథం పట్టారన్నారు. మోడీ సభ విజయవంతం కావడంతో కెటిఆర్ మొదటు హరీష్‌రావు, కవిత వరకు కల్వకుంట్ల కుటుంబం మొత్తం బిత్తరపోయిం దన్నారు. తమకాళ్ల కింద భూమి కదిలిపోతున్నట్లు కెసిఆర్ అండ్ ఫ్యామిలీ వణికిపోతున్నారన్నారు. ప్రధానిపై కనీసం గౌరవం లేకుండా సోయితప్పి మతిభ్రమించి మాట్లాడుతున్నారన్నారు. దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసింది మీరే అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కాకుండా సామాన్యులు, బిసి, ఎస్సీ, ఎస్టీ వ్యక్తులు ఎవరు లేరా అన్నారు. యువతతో ఉద్యోగాలు ఇవ్వకుండా, పోడు భూముల పేరుతో అటవీ బిడ్డలపై కేసులు పెడుతున్నారన్నారు. తెలంగాణలో మద్యం ఏరులై పారుతుందన్నారు. మోడి ప్రభుత్వం తొమ్మిది లక్షల కోట్లతో తెలంగాణలో అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. కుటుంబ, అవినీతి పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్, మజ్లీస్ మేలు చేకూర్చేందుకు పనిచేస్తున్నాయన్నారు. బూటకపు మాటలతోన ప్రజలను మభ్యపెట్టేందుకు రానున్న రోజుల్లో కల్వకుంట్ల ప్రభుత్వం కూలిపోవడం ఖాయం అని, తెలంగాణ కాషాయ జెండా రెపరెపలాడం ఖాయమన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో విస్తృతంగా పర్యటించి, రాష్ట్రాన్ని కాపాడు కుంటా మన్నారు. మహాత్మాగాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. మంగళవారం జరగనున్న జనగర్జన సభకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు.



రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎస్పీ చౌడేశ్వరి

## మహాత్మా గాంధీ కలలను సాకారం చేద్దాం: రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వరాజ్యం సుపరి పాలన కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ నిబద్ధతతో, అంకిత భావంతో కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా ఎస్పీ కె.చౌడేశ్వరి అన్నారు. స్థానిక రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకల సందర్భంగా ఆమె గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఆర్ఐ రామాంజినేయులు, లైజర్ అధికారి బి.వెంకటరమణ, ఎస్ఐలు రాఘవేంద్రప్ప బాలరాజు, ఎస్పీ కార్యాలయం సిబ్బంది చిన్నరాయుడు, జిఆర్‌పి పోలీసులు పాల్గొన్నారు. అలాగే రైల్వే స్టేషన్‌లో జరిగిన కార్యక్రమాల్లో సిఐ నాగేష్‌బాబు, ఎస్ఐ మహేంద్ర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాల్లో ఆనందం

### కొల్లూర్‌లో మూడో విడత డబుల్‌బెడ్ ఇళ్ల పంపిణీ

### పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**రామచంద్రాపురం, అక్టోబరు 2, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో సంతోషంగా ఉన్నారని పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం



డబుల్‌బెడ్ ఇంటి పత్రాలను అందచేస్తున్న పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మండలంలోని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూర్ కేసిఆర్ నగర్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిహెచ్‌ఎంసి పరిధిలోని పటాన్‌చెరు, నాంపల్లి, గోషామహల్, కూకట్‌పల్లి, ఖైరతాబాద్, చార్మినార్ నియోజకవర్గాలకు చెందిన 6067 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్దిదారులకు రాండమైజేషన్ పద్ధతిలో నిర్వహించిన పంపిణి కార్యక్రమానికి మంత్రి తలసాని శ్రీనివాస్ యదవ్, పటాన్‌చెరు, ఖైరతాబాద్ శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి, దానం నాగేందర్, జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, శాసన మండలి మాజీ చైర్మన్ వి భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్ జిహెచ్‌ఎంసి కమీషనర్ రోనాల్డ్ రోస్,లు ముఖ్య అతిథులుగా హాజరై లబ్దిదారులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్బంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ డబుల్‌ఇండ్లను కట్టి పేదలకు నయా పైసా తీసుకోకుండా అందచేసిన ఘనత భారత దేశంలో ఒక్క కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. గ్రేటర్ పరిధిలో ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు ఉండాలన్న లక్ష్యంతోనే డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించి అందచేశామన్నారు. కాంగ్రెస్ నేత భట్టి విక్రమార్క జిహెచ్‌ఎంసి పరిధిలో డబుల్ ఇండ్లు ఎక్కడున్నాయని వెటకారంగా మాట్లాడారని, 9600 కోట్ల రూపాయలతో కట్టిన డబుల్ ఇండ్లను మూడు పర్యాయాలు లబ్దిదారులకు ఇండ్లు కేటాయించినా కాంగ్రెస్‌కు కానరావడం లేదా అన్ని ప్రశ్నించారు. కేసిఆర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

● ములుగులో 200 మంది అధికార పార్టీలోకి..

**ములుగు, అక్టోబరు 2, ప్రభాతవార్త :** ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు సోమవారం బిఆర్ఎస్‌లో చేరారు. ములుగు ఎంపీపీ గంగ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో ములుగు జడ్పీ చైర్మన్, బడే నాగజో ్యతి, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌ల సమక్షంలో సుమారు 200 మంది చేరినట్లు ఆ పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అలాగే పొట్లాపూర్ సర్పంచ్ కుమ్మతి లతా అంకిరెడ్డి, ఐదుగురు వార్డు సభ్యులతో పాలు పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. జగ్గన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అనుచరులకు బడే నాగజ్యోతి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ మద్ది రజిత సంపత్, ముఖ్య నాయకులు గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీకి సేవ చేస్తున్నారని, కేసిఆర్ పథకాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని తెలిపారు. రా ష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ గొల్ల కుర్మలకు గొర్రెల పంపిణీ, పేదింటి ఆడపిల్ల పెళ్లికి ఇస్తున్న కళ్యాణలక్ష్మీ, రైతు బంధు, రైతు బీమా తదితర పథకాలు పేదల అభివృద్ధికి తోడ్పడుతునా న్నయని పేర్కొన్నారు. కేసిఆర్ ములుగు నియోజకవర్గంలో నన్ను ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిపారని, ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని నాగజ్యోతి కోరారు. కాం గ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను తిరుగుతున్నారని వారి మాటలు నమ్మవద్దని ఆమే తెలిపారు. ఈ సందర్బంగా కొత్తగా కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిన వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకు తీరుతామని తెలిపారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో మద్ది రాజేందర్, కొమురవెల్లి, కోడూరి సతీష్, యువరాజ్, రమేష్, జెట్టి బిక్షపతి, గుండెబోయిన చిన్న రాజన్న, నాగరాజు, రాజన్న, నగరబోయిన సదయ్య, రమేష్, ధర్మారావు, సాంబమూర్తి, అప్పని సంతోష్, కట్టక్క, బత్తుల సుజాత, గంగ్రకోట కవిత, పండుగ సంధ్య, సమ్మయ్య, సరిత, వసంత, సరోజన, కళావతి, కావటి రాజేందర్, నూనేటి రమ, కన్నెబోయిన రాజన్న, సారయ్య, గంగ్రకోట అశోక్, ఐలయ్య తదితరులు చేరగా, బిజెపి పార్టీ నుండి జగ్గన్నపేట మాజీ సర్పంచ్ జేరిపోతుల బుచ్చయ్యను నాగజ్యోతి గులాబీ కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. అలాగే పొట్లాపూర్ గ్రామ



సర్పంచ్ కుమ్మతి లతా అంకిరెడ్డి, 1వ వార్డు సభ్యులు ధనుసరి సమ్మక్క, 3వ వార్డు సభ్యులు పాలడుగుల రాకేష్, 4వ వార్డు సభ్యులు లావుడియా యుగెందర్, 5వ వార్డు సభ్యురాలు కన్నెబోయిన సాంబలక్ష్మీ, 6వ వార్డు సభ్యులు పాలడుగు మురళిలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు అజ్మీర ధరంసింగ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, నాయకులు ఆదిరెడ్డి, బుల్లెట్ ఓదెలు, బైకాని సాగర్, సానికొమ్ము దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఎన్ఐఎ అధికారుల తనిఖీలు

**తిరుపతి,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్ఐఎ అధికారులు సోమవారం తిరుపతిలోని ఓ న్యాయవాది ఇంట్లో సోదాలు చేపట్టారు. తిరుపతిలోని క్రాంతిచైతన్య ఇంట్లో ఉదయం నుంచి సోదాలు చేయడంతో పరిసరాల్లో ప్రజలు ఒకింత ఆందోళన చెందారు. దేశరాజధాని ఢిల్లీలో ఓ ఉగ్రవాదిని ఎన్ఐఎ అధికారులు పట్టుకోవడంతో తిరుపతిలో మావోయిస్టులతో ఏవైనా సంబంధాలున్నాయా ?అనే కోణంలో ఇక్కడ సోదాలు చేయడం, ఆయన వివరాలు సేకరించడం సంచలనంగా మారింది.

## రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగమా?రాజారెడ్డి రాజ్యాంగమా? -ఎంపి రామ్మోహాన్‌నాయుడు విమర్శ

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతావార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్నఅన్యాయాలపై వైకాపా ఎమ్మెల్యేలు , మంత్రులు నోరెత్తరని, చిన్నారి భవ్యశ్రీపై జరిగిన అకృత్యంపైనా మహిళా కమిషన్ కానీ., హోంశాఖ మంత్రికానీ స్పందించరని ఎంపి రామ్మోహాన్‌నాయుడు విమర్శించారు. తెదేపా అధినేత చంద్రబాబుపై, భువనేశ్వరిపై అసెంబ్లీ సాక్షిగా వైకాపా నాయకులు ఇష్టానుసారంగా నోరు పారేసుకున్నపుడు కేసులు ఉండవని అన్నారు. బహిరంగ సభల్లోనే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు బూతులు తిట్టినా కేసులుండవని అన్నారు. పోలీసులు అధికార పార్టీకి ఒక చట్టం, ప్రతిపక్షానికి మరో చట్టం అన్నట్టుగా ప్రవర్తిస్తున్న తీరు రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యం బదులుగా రాజారెడ్డి రాజ్యాంగం అమలులో ఉందని అన్పిస్తోందన్నారు. మాజీ మంత్రి సీనియర్ మంత్రి,తెదేపా నాయకుడు బండారు సత్యనారాయణమూర్తి విషయంలో ప్రభుత్వం చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరు ముమ్మాటికీ కక్షసాధింపే అని అన్నారు.. దీన్ని తీవ్రంగా తాను ఖండిస్తున్నానని ఎంపి రామ్మోహాన్‌నాయుడు సోమవారం రాత్రి ప్రకటన చేశారు.

## 'బండారు' అరెస్టు అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 2, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా నాయకుడు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అరెస్టు అప్రజాస్వామికమని ఎపి తెదేపా అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు.. హద్దులు మీరి వ్యవహరిస్తున్న వైకాపా నేతలను కట్టడి చేయకుండా ప్రతిపక్ష నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు.. తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేసే అంత నేరం ఏం చేశారని ఆయన ప్రశ్నించారు.. వేధింపులు కక్షసాధింపులే అజెండాగా పాలన సాగిస్తున్న జగన్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం గాలికొదిలేసి ప్రతీకార రాజకీయాల్లో జగన్ మునిగితేలున్నారన్నారు. వైకాపా నేతలు ఫిర్యాదు ఇచ్చిన గంటల వ్యవధిలోనే 3 జిల్లాలు దాటి బండారు ఇంటిపై పోలీసులు దాడిచేశారన్నారు. టిడిపి నేతలు ఇచ్చిన ఫిర్యాదులపై ఎందుకు స్పందించరని ప్రశ్నించారు.. తాడేపల్లి డైరెక్షన్‌లో అక్రమ కేసులుపెడుతున్న డిజిపికి భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ప్రశ్నించే గొంతులను తొక్కుతున్న జగన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓటుతో ప్రజలే బుద్ధిచబెబుతారన్నారు.

### ఆరు గ్యారెంటీల ప్రచారానికి

## కెటిఆర్, హరీశ్, కవితలే బ్రాండ్ అంబాసిడర్లు

**అధికారంలోకి రాగానే 100 రోజుల్లో వారికి సన్మానం చేస్తాం!**

**టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపి మల్లు రవి**

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకు బ్రాండ్ అంబా సిడర్ లాగా బిఆర్ఎస్ యువనేతలు కెటిఆర్, కవిత, హరీష్‌రావులు ప్రచారం చేస్తున్నారని మేము చెప్పలేనంతగా ఎక్కువ ప్రచారం చేస్తున్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపి మల్లురవి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ అధకారంలోకి రాగానే బిఆర్ఎస్ యువత్రయంకు వందరోజుల్లోనే సన్మానం చేస్తామని మల్లు రవి ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు గ్యారెంటీలపై చర్చజరుగుతుందని అన్నారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నదని ఆయన తెలిపారు. విచిత్రమైన పరిస్థితి ఏమంటే మాకంటే ఈ పథకాలను బిఆర్ఎస్ నేతలు ఎక్కువగా ప్రజల్లోకి తీసుకొని వెళ్ళుతున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అందుకు ధన్యవాదాలు కూడా తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు దేశంలో ఎక్కడైనా అమలు చేసినామని కర్నాటకలో కూడా అమలు చేశామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. కర్నాటకలో హామీల అమలుపై మీకు ఎవరికైనా అనుమానం వుంటే బస్ ఏర్పాటు చేస్తాం వెళ్ళి చూసి రండిఅని బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్,ఐటి మంత్రి కెటిఆర్ టిపిసిసి అధ్యక్షుడిని వాడు వీడు అని నోరు పారేసుకోవడం ఆయన స్థాయికి తగదని రవిహితవు చెప్పారు. టిపిసిసి చీఫ్‌పై ఆరోపణలు అసత్యాలని ఆయన అన్నారు. కెటిఆర్ మాట్లాడే భాష విధానం బాగాలేదు అని ఆయన అన్నారు.

## 75శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలి

### తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం డిమాండ్

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థానికులకు 75శాతం ఇవ్వాలని తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మందడి యాదిరెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో స్థానికులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 75శాతం రిజర్వేషన్లు సాధించుటకు ఈవేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుట్టిన గడ్డపైన



సమావేశంలో మాట్లాడుతున్న మందడి యాదిరెడ్డి, నాగేశ్వర్ తదితరులు

తెలంగాణ బిడ్డలు నిర్లక్ష్యానికి అత్యంత దారుణమైన వివక్షకు గురవుతున్న నేపథ్యంలో 2006లో దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో టిపియుఎస్‌సభ్యులు అంత్యంత క్రియాశీలకంగా పాల్గొని పోలీస్ కేసులు ఎదుర్కొని,యాజమన్యాల బెదిరింపులకు తట్టుకుని రాస్తారోకోలు, మూనవహారాలు, ధర్నాలు, సకలజనుల సమ్మె ,మిలియన్‌మార్చ్ వంటి కార్యక్రమాల్లో భాగస్వాములైందన్నారు.

అయితే రాష్ట్ర ఏర్పాటు పూర్తయ్యాక త్యాగాల పునాదులపై నిర్మించబడ్డ స్వతంత్ర్య తెలంగాణ తిరిగి స్వార్థ పరుల చేతికే చిక్కిందని ఇప్పటివరకు ప్రైవేట్ ఉద్యోగులకు సంబంధించిన నిర్ణయాలు ప్రభుత్వమేమీ తీసుకోలేదని కావున రాష్ట్ర ప్రభుత్వానికి అనుబంధంగా కొనసాగిన టిపియూఎస్ మద్దతును విరమించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాగేశ్వర్, సోమ వెంకట్‌రెడ్డి, శ్రీనివాసులు, బొమ్మ ప్రవళిక, మహేందర్, సుదీర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములపై దళితులకు పూర్తి హక్కు దఖలు పరచాలి

### కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి నిరాహారదీక్ష

**హైదరాబాద్, అక్టోబరు 2, ప్రభాతవార్త:** అసైన్డ్ భూములు దళితులకు ప్రభుత్వం ఇచ్చి నవి తిరిగి ప్రభుత్వాలు తీసుకోకుండా పూర్తిగా హక్కు దఖలు పరచడానికి చట్టం చేయాలని కిసాన్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు కోదండరెడ్డి డిమాండ్ చేశారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా దళిత భూముల సంరక్షణ కోసం కోదండరెడ్డి ఆధ్వర్యంలో గాంధీభవన్ వద్ద గాంధీ విగ్రహం వద్ద శాంతియుతంగా ఉపవాస దీక్షను జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో దళితులకు ఇచ్చిన భూములు ఇప్పటి ప్రభుత్వం అవసరాల కోసం అంటూ బలవంతంగా లాక్కొని బడా కంపెనీలకు కట్టబెడుతుందని ఆరోపించారు. అజామబాద్ ఏరియాలో భూములు కూడా లాక్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షలో తెలంగాణ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి, మాజీ ఎంపి వి.హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, అద్దంకి దయాకర్, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు,మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, మాజీమంత్రి పుష్పలీల, కాంగ్రెస్ నాయకురాలు వరలక్ష్మీ, ఖైరతాబాద్ డిసిస రోహిన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మహాత్మాగాంధీ, శాస్త్రికు ఘననివాళి**

**టిపిసిసి రేవంత్‌రెడ్డి హాజరు**

జాతిపిత మహాత్మాగాంధీ, 154జయంతి, స్వర్గీయ ప్రధానమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రీ 119 జయంతి పురస్కరించుకొని గాంధీభవన్‌లో ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. గాంధీ,శాస్త్రీ చిత్రపటాలకు పూల మాలవేసి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటించారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు అనేకమంది హాజరై గాంధీకి నివాళ్ళు అర్పించారు.

## అత్యున్నత ప్రమాణాలతో తెలంగాణ విద్యారంగం

### విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), అక్టోబరు 2, ప్రభాతవార్త:** దేశంలోనే విద్యారంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్న రాష్ట్రం తెలంగాణ అని విద్యాశాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. సోమవారం దోమలగూడలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆవరణలో 20 కోట్లతో నిర్మించ తలపెట్టిన బాలికల విద్యార్థుల వసతి గృహ సముదాయ భవనానికి స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలసి ఆమె శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ దోమలగూడలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ఎంతో పురాతనమైనదని, ఎంతో మంది ఇక్కడ కోచింగ్ తీసుకుని అత్యున్నత స్థాయికి ఎదగటం మనకెంతో గర్వకారణమని అన్నారు. మన ముఖ్యమంత్రి దృష్టికి ఏ సమస్య తీసుకువెళ్లినా బాగా ఆలోచించి, భవిష్యత్ తరాలకు మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటారని, అందులో భాగంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ వసతి గృహ భవన నిర్మాణానికి 20 కోట్లు కేటాయించటం జరిగిందని తెలిపారు. మన ముఖ్యమంత్రి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమస్యలను పరిష్కరిస్తూ, విద్యారంగాన్ని అభివృద్ధి చేయటం అభినందనీయమని కొనియా డారు. గత తొమ్మిది సంవత్స రాలలో తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖలో పెను మార్పులు తెచ్చారని గుర్తుచేశారు.

యావత్ దేశం విద్యారంగంలో తెలంగాణ వైపు చూసే విధంగా ముఖ్యమంత్రి అహర్నిశలూ కృషి చేస్తూ, అనేక నిధులు కేటాయిస్తున్నారని, అందుకు ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు. భవన నిర్మాణానికి అదనపు నిధులు అవసరమైతే ప్రభుత్వం తరఫున అందించటానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ ఇంత మంచి వ్యాయామ కళాశాల ముషీరాబాద్ నియోజకవర్గంలో ఉండటం, ఈ కళాశాల అభివృద్ధికి ముఖ్యమంత్రి చొరవ తీసుకుని నిధులు కేటాయించటం అభినందనీయమని కొనియాడారు. ఈ కళాశాల నుండి ఎంతో మంది పోలీస్‌లు, పిఈటీలు, స్పోర్ట్స్ మెన్‌లు తయారవటం యావత్ తెలంగాణ రాష్ట్రానికే ఒక వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌ఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ రావుల శ్రీధర్‌రెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ దేవికారాణి, కమీషనర్ దేవసేన, ఎంఎల్‌సీ రఘోత్తంరెడ్డి, ఆర్‌జేడీ లింగయ్య, వైస్ ఛాన్సలర్ రాథోడ్, ప్రిన్స్‌పాల్ కే.రాంరెడ్డి, బీఆర్ఎస్ యువనాయకులు ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.





శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు





ఆసియాక్రీడలు

# కొనసాగుతున్న భారత్ పతకాల వేట

## టేబుల్ టెన్నిస్‌లో ముఖర్జీ సిస్టర్స్‌కు కాంస్యం

## రోలర్ స్కేటింగ్‌లోనూ ఇండియా జట్లకు బ్రాంజ్ మెడల్

**బీజింగ్:** ఆసియా క్రీడలు 2023 పోటల్లో భారత్ పథకాల వేట కొనసాగుతుంది. చైనాలోని హాంగ్జూ వేదికగా జరుగుతన్న ఈటోర్నమెంట్‌లో ఇప్పటివరకు 13స్వర్ణాలు, 21వెండి ,21 కాంస్యలు సొంతం చేసుకుంది.
ఆదివారం ఒక్కరోజే భారత క్రీడాకారఉలు 15మెడల్స్ గెలుచుకోగా సోమవారం టేబుల్ టెన్నిస్‌లో ఉమెన్స్ డబుల్స్ విభాగంలో భారత్‌కు బ్రాంజ్ మెడల్ లబించింది. సుతీర్థ ముఖర్జి, ఐహిక ముఖర్జీ సోమవారం నాటి మ్యాచ్‌లో గెలుపొంది.
ఆసియా క్రీడల్లో టేబుల్ టెన్నిస్ డబుల్స్ విభాగంలో భారత్‌కు తొలిపతకం అందించారు. తద్వారా ముఖర్జీ సిస్టర్స్ సరికొత్త చరిత్ర సృష్టించారు.

**రోలర్ స్కేటింగ్‌లో ..** భారత్ స్కేటింగ్ రీలే టీమ్ కాంస్య పతకం సాధించింది. ఉమెన్స్ స్పీడ్ స్కేటింగ్ 3000మీ.లో భారత ప్లేయర్లు కార్తిక జగదీశ్వరన్ , హీరాల్ సధూ, ఆరతి కస్తూరి బ్రాంచ్‌మెడల్ సొంతం చేసుకున్నారు. సమన్వయంలో పానికి తావులేకుండా సమిష్టిగా రాణించి 4:34 నిమిషాల్లో లక్ష్యాన్ని చేరుకుని పతకం ఖాయం చేసుకున్నారు. అలాగే స్కేటింగ్‌లో అబ్బాయిలు సైతం అదరగొట్టారు. మెన్స్ స్పీడ్ స్కేటింగ్ రీలే టీం ఈవెంట్‌లో కాంస్య కైవసం చేసుకున్నారు. అర్యన్‌ఎపాల్, ఆనంద్ కుమార్, సిద్దాంత్, విక్రం కలిసి భారత్‌కు మరో పతకం అందించారు.

# సౌరాష్ట్రను దెబ్బకొట్టిన
# కావేరప్ప సౌరబ్ కుమార్

## రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు స్వల్ప ఆధిక్యం

## ఇరానీ ట్రోఫీ 2023



**న్యూఢిల్లీ:** ఇరానీ ట్రోఫీ 2023లో రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు స్వల్ప ఆధిక్యం దిశగాసాగుతుంది. ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రెస్ట్ ఆఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌట్ కాగా..రెండో రోజు ఆట ముగిసే సమయానికి సౌరాష్ట్ర జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 212 పరుగులు చేసింది. ప్రస్తుతం సౌరాష్ట్ర ..రెస్ట్ ఆఫ్ ఇండియా స్కోర్‌కు 96 పరుగులు వెనకబడింది.

**ఐదేసిన పార్థ్‌భట్ ..** ఈమ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన రెస్ట్‌ఆఫ్ ఇండియా ..సాయి సుదర్శన్ (72), మయాంక్ ఆగర్వాల్ (32) హనుమ విహారి ( 33), శ్రీకర్ భరత్ (36), షమ్స్ ములానీ (32), సౌరభ్ కమార్ (39) ఓ మోస్తారు స్కోర్లతో పర్యాలేదనిపించడంతో తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌటైంది.సౌరాష్ట్ర బౌలర్ పార్థ్ భట్ 5వికెట్లతో రెస్ట్ ఆఫ్ ఇండియాను దెబ్బకొట్టాడు. ధరేంద్ర జడేజా (3/,20) ,యువరాజ్ సింగ్ దోడియా (2/74)తో చేరో చేయి వేశారు.
అనంతరం తొలి ఇన్నింగ్ ప్రారంభించిన సౌరాష్ట్రను విద్వత్ కావేరప్ప (3/28), సౌరభ్ కుమార్ (3/64) దెబ్బకొట్టారు. వీరిద్దరికీ షమ్స్ ములానీ (2/46), పుల్కిత్ నారంగ్ (1/56) తోడవ్వడంతో సౌరాష్ట్ర తొలి ఇన్నింగ్‌లో 9వికెట్లు కోల్పోయి 212 పరుగులు చేసింది. హార్విక్ దేశాయి (0), చిరాగ్ జానీ (2), షెల్డన్ జాక్సన్ (13), జడేజా (11) విఫలం కాగా ..సమర్థ్ వ్యాస్ (29), చతేశ్వర్ పుజారా (29), ప్రేరక్ మన్కడ్ (29), పార్థ్‌భట్ (20) ఓమోస్తారు స్కోర్లు చేశారు. సౌరాష్ట్ర ఇన్నింగ్స్‌లో అర్పిత్ వసవద (54) ఒక్కడే అర్ధసెంచరీతో రాణించాడు. జడదేవ్ ఉనద్కత్ (17), దోడియా(0) క్రీజ్‌లో ఉన్నారు.



19వ ఆసియా గేమ్స్ (2022) క్రీడాకారులకు సోమవారం న్యూఢిల్లీలో నగదు బహుమతి అందజేస్తున్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

## వరల్డ్‌కప్‌లో అఫ్ఘాన్ టీం మెంటర్‌గా అజయ్ జడేజా



**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభం కానున్న వన్డే వరల్డ్‌కప్‌లో ఆఫ్ఘనిస్థాన్ క్రికెట్ టీం మెంటర్‌గా టీంఇండియా మాజీ కెప్టెన్ అజయ్ జడేజా వ్యవహరించనున్నాడు. ఈమేరకు ఆఫ్ఘనిస్తాన్ జట్టుజడేజాతో ఒప్పందం కుదుర్చుకుంది. 52ఏళ్ల జడేజా 1992-2000 మధ్యలో టీం ఇండియా తరపున 15టెస్టు మ్యాచ్‌లు, 196 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో అంతగా ప్రభావం చూపని ఈ గుజరాత్‌ఆల్‌రౌండర్,వన్డేల్లో అద్భుతంగా రాణించాడు. 15టెస్టుల్లో 4అర్ధసెంచరీల సాయంతో 576 పరుగులు చేసిన జడేజా ..196 వన్డేల్లో 6సెంచరీలు ,30 అర్ధ సెంచరీల సాయంతో 5359 పరుగులు చేశాడు. లోయర్ అర్డర్ బ్యాటింగ్‌కు వచ్చే జడేజా ధాటిగా ఆడటంలోసిద్దహస్తుడు. తమజమానాలో ఎంతటి బౌలింగ్‌లోనైనా ఆలవోకగా సిక్సర్లు బాదేవాడు. 1996వరల్డ్‌కప్‌లో పాక్‌తోజరిగిన క్వార్టర్ ఫైనల్‌లోజడేజా 25బంతుల్లో 45 పరుగులు చేసి, నాటిఅరివీర భయంకరుడైన ఫాస్ట్‌బౌలర్ వకార్‌యూనిస్‌కు ముచ్చెమటలు పట్టించారు.

# భారత్ చెస్ జట్ల గెలుపు

## ఇండోనేసియాపై మహిళలజట్టు, కజకిస్థాన్‌పై పురుషుల జట్టు విజయం

**బీజింగ్:** ఆసియా క్రీడల టీమ్ టెచ్ ఈవెంట్‌లో భారత పురుషుల, మహిళల జట్లు మూడో రౌండ్‌లో గెలుపొంగాయి.
ఇరిగేశి అర్జున్, ప్రజ్ఞానంద, గుకేశ్, పెంటేల హరికృష్ణతో కూడిన భారత జట్టు 3-1తో కజకిస్తాన్‌ను ఓడించింది. మరోవైపు ..కోనేరు హంపి ,ద్రోణవల్లి హారిక ,వంతిక అగర్వాల్, వైశాలిలతో కూడిన భారత జట్టు 3.5-0.5తో ఇండోనేషియాపై గెలిచింది. మూడోరౌండ్‌తర్వాత భారత మహిళ జట్టు ఆరుపాయింట్లతో టాప్ ర్యాంక్‌లో ఐదుపాయింట్లతో భారత పురుషుల జట్టు రెండో ర్యాంక్‌లో ఉన్నాయి.



**భారత్ -కొరియా మ్యాచ్ డ్రా ..**
ఆసియా క్రీడల మహిళల హాకీ ఈవెంట్‌లో భారత్ జట్టు తొలిడ్రా నమోదు చేసుకుంది. దక్షిణకొరియాతో జరిగిన పూల్ ఏ మూడో లీగ్ మ్యాచ్‌ను భారత్ 1-1 గోల్‌తో డ్రా చేసుకుంది. కొరియా తరుపున చో హైజిన్ (12వ నిమిషంలో) భారత్ తరపున నవ్‌నీత్ కౌర్ (44వ నిమిషంలో (ఒక్కోగోల్ చేశారు. ప్రస్తుతం మూడు మ్యాచ్‌ల తర్వాత భారత్ ,కొరియా ఏడు పాయింట్లతో సమానంగా ఉన్నా..మెరఉగైన గోల్స్ అంతరం కారణంగా భారత్ టాప్ ర్యాంకులో ,కొరియా రెండోర్యాంక్‌లో ఉంది. లీగ్ దశ తర్వాత టాప్ -2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. భారత్ తమ చివరి లీగ్ మ్యాచ్‌ను హాంకాంగ్‌తో మంగళవారం ఆడుతుంది.

## రోరల్ స్కేటింగ్‌లో మూడు బంగారు పతకాలు సాధించిన జాహ్నవి



**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం రోరల్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ 35వ ఇంటర్ డిస్ట్రిక్ట్ సెలక్షన్స్ సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 1 వరకు రామ్‌నగర్‌లోని మార్క్ రోరల్ స్కేటింగ్ గ్రౌండ్‌లో జరిగాయి. మార్క్ రోరల్ గ్రౌండ్‌లో రింక్ ఈవెంట్స్ జరిగాయి. అద్వైత టౌన్ షిప్ లోరోడ్ ఈవెంట్స్ జరిగాయి. ఈ పోటీల్లో అనంతపురం తాడిపత్రి విద్యార్థులు పాల్గొన్నారు.
ఈ పోటీల్లో పాల్గొన్న 100 మందిలో 25 మందిస్టేట్‌కి సెలెక్ట్ అయ్యారు. 14 నుంచి 17 ఇజిఇ విభాగంలో జాహ్నవి 3 గోల్డ్ మోడల్స్ సాధించింది.. స్టేట్‌కి సెలెక్ట్ కావడంపై కోచ్‌లు నాగేంద్ర అంజి అనిల్, హేమంత్, హేమాద్రి, హర్షం వ్యక్తం చేశారు.

# బిలియనీర్ కుటుంబంలో విషాదం..

**జింబాబ్వే, అక్టోబరు 2:** జింబాబ్వేలో జరిగిన విమాన ప్రమాదం భారత్‌కు చెందిన మైనింగ్ దిగ్గజం కుటుంబంలో తీవ్ర విషాదం నింపింది. నైరుతి జింబాబ్వేలోని వజ్రాల గని సమీపంలో వారి ప్రైవేట్ విమానం కూలిపోయింది. ఈ ప్రమాదంలో మరణించిన ఆరుగురు వ్యక్తులలో ఒక భారతీయ బిలియనీర్, ఆయన కుమారుడు ఉన్నట్లు స్థానిక మీడియా నివేదికలు వెల్లడించాయి. బంగారం, బొగ్గుతో పాటు నికెల్, రాగిని వెలికితీసి శుద్ధి చేసే 'రియోజిమ్' అనే డైవర్సిఫైడ్ మైనింగ్ కంపెనీ యజమాని హర్పాల్ రంధావా, ఆయన కొడుకుతో పాటు మరో నలుగురు మషావా, ఐహరారేలోని జ్వామహండే ప్రాంతంలో విమానం కూలిపోవడంతో మృతి చెందినట్లు జింబాబ్వేకు చెందిన ఓ వెబ్‌సైట్ వెల్లడించింది. రియోజిమ్ కంపెనీకి చెందిన 'సెస్నా 206' విమానం హరారే నుంచి మురోవా వజ్రాల గనికి వెళ్తుండగా ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. ఈ కంపెనీకి చెందిన మురోవా డైమండ్స్ గని సమీపంలోనే ఈ సింగిల్-ఇంజిన్ విమానం కూలిపోవడం విశేషం. జ్వామహండే ప్రాంతంలోని పీటర్‌ఫామ్‌లోకి దూసుకెళ్లేముందు విమానం సాంకేతిక లోపం తలెత్తినట్లుగా తెలుస్తోంది. గాల్లోనే విమానం పేలిపోయినట్లు భావిస్తున్నారు. ఈ ఘోర ప్రమాదంలో విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది అందరూ ప్రాణాలు కోల్పోయారని కూడా నివేదిక పేర్కొంది. మృతుల్లో నలుగురు విదేశీయులు కాగా, మిగిలిన ఇద్దరు జింబాబ్వే దేశీయులు అని పోలీసులను ఉటంకిస్తూ ప్రభుత్వ యాజమాన్యంలోని ఒక కథనం పేర్కొంది. మృతుల పేర్లను పోలీసులు ఇంకా విడుదల చేయలేదు.



# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, అక్టోబరు 2:** అమెరికా డాలర్ ధర పెరగడంతో బంగారం ధరలు రెండు నెలల కనిష్టానికి పడిపోయాయి. దాదాపు వారం రోజులుగా పసిడి ధరలు పడిపోతూనే ఉన్నాయి. 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.150మేర తగ్గింది. ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో రిటైల్ గోల్డ్ ధరలను గమనిస్తే, చెన్నైలో రూ.53,356, ముంబైలో రూ.53,200, ఢిల్లీలో రూ.53,350, కోల్‌కతాలో రూ.53,200,బెంగళూరులో రూ.53,200, కేరళలో 53,200 రూపాయలుగా, పుణెలో రూ.53,200, జైపూర్‌లో రూ.53,350, పాట్నాలో రూ.53,250, నాసిక్‌లో రూ.53,230, మైసూరులో రూ.53,200, గురుగావ్‌లో రూ.53,350, బళ్లారిలో రూ.53,200గా విక్రయించబడుతున్నాయి. ఇదే సమయంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.160 మేర తగ్గింది. చెన్నైలో 58,430 రూపాయలు, ముంబైలో రూ.58,040, ఢిల్లీలో రూ.58,190, కోల్‌కతాలో రూ.58,040, బెంగళూరులోరూ.58,040, కేరళలో రూ.58,040, పుణెలో 58,040 రూపాయలు, జైపూర్‌లో రూ.58,190, పాట్నాలో రూ.58,090, నాసిక్‌లో రూ.58,070, మైసూరులో రూ.58,040, గురుగావ్‌లో రూ.58,350, బళ్లారిలో రూ.58,040గా ఉన్నాయి. ఇక విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, తిరుపతి, కడప, అనంతపురం, విశాఖపట్నం, హైదరాబాద్, నిజాంబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్‌లలో 22క్యారెట్ల బంగారం ధర రూ.53,200గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్‌ధర రూ.58,040గాఉన్నాయి. ఇక వెండి ధరలను గమనిస్తే కేజీకి రూ.500 తగ్గి ఎపి, తెలంగాణవ్యాప్తంగా రూ.75,700 వద్ద కొనసాగుతోంది.



# వాణిజ్యం

## బైజూస్ ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, అక్టోబరు 2:** దేశంలోని టెక్ ఉద్యోగులు లాక్‌డౌన్ సమయంలో భారీగా 3-4 రెట్లు వేతన పెంపులను అందుకున్నారు. ఎక్కువగా ఉద్యోగ అవకాశాలతో పాటు మూన్ లైటింగ్, ఫ్రీలాన్సింగ్ వంటి ఇతర మార్గాల్లో భారీగా ఆర్జించారు. ఆర్థిక అనిశ్చితుల కారణంగా ఫండింగ్ నిలిచిపోవడంతో స్టార్టప్‌లతో పాటు టెక్ కంపెనీలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. 2022 నుంచి ఇప్పటివరకు, దేశంలోని 95 స్టార్టప్‌లు దాదాపు 31,965 మంది ఉద్యోగులను తొలగించాయని మార్కెట్ డేటా వెల్లడించింది. ఇటీవల దేశీయ ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ సైతం సంస్థ పునర్నిర్మాణంలో భాగంగా



3-4 వేల మంది ఉద్యోగులను తొలగించాలని చూస్తున్నట్లు వెల్లడైంది. లేఆఫ్స్ ద్వారా ఖర్చులను తగ్గించుకోవాలని, లాభాల బాటపట్టాలని అనేక స్టార్టప్ కంపెనీలు చూస్తున్నాయి. అలాగే ఫండింగ్ కొరత సమయంలో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగించుకుని తమ వ్యాపారాలను దివాలా తీయకుండా తప్పించుకోవాలని, వాటిని దివాలా నుంచి కాపాడేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నాయని చెప్పడం అతిశయోక్తి అస్సలు కాదు. గత కొన్ని నెలలుగా భారతీయ స్టార్టప్ మార్కెట్లో తొలగింపుల సంఖ్య తగ్గినప్పటికీ, కొత్త ఉద్యోగాల ఆశలు కనిపించడం లేదు. 2023లో కూడా తొలగింపులు కొనసాగుతూనే ఉన్నాయి. 2023లో 49 స్టార్టప్‌లు దాదాపు 13వేల మంది ఉద్యోగులను తొలగించాయి. అనేక స్టార్టప్ కంపెనీలు ఉద్యోగుల తొలగింపులను చాలా నిశ్శబ్దంగా ఉంచుతున్నందున తొలగింపుల వాస్తవ లెక్కలు బయటకురావడంలేదు. ఈ క్రమంలో 2022-23లో అత్యధిక తొలగింపులను ఎదుర్కొంటున్న కంపెనీల జాబితాలో బైజూస్ అగ్రస్థానంలో ఉంది. మరింతకాలం ఈ తొలగింపులు కొనసాగుతాయా లేదా కొత్త ఉద్యోగుల ఆశలుచిగురిస్తాయా అనే విషయం రానున్న కాలంలో వచ్చే పెట్టుబడుల ప్రవాహంపై ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# అల్ట్రాటెక్ సిమెంట్ ఉత్పత్తి భేష్!

**ముంబై, అక్టోబరు 2:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు త్రైమాసికానికి సంబంధించి సిమెంట్ తయారీ సంస్థ అల్ట్రాటెక్ సిమెంట్ అమ్మకాలు 15.54 శాతం పెరిగి 2.66 కోట్ల టన్నులకు చేరుకున్నాయని వెల్లడించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ 2.3 కోట్ల టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేసినట్లు ఆదిత్య బిర్లా తెలిపింది. సమీక్షించిన త్రైమాసికంలో కంపెనీ దేశీయ అమ్మకాలు మాత్రమే 15.37 శాతం పెరిగి 2.56 కోట్ల టన్నులకు చేరుకున్నాయి. ఎగుమతులు 21.64 శాతం పెరిగి 11.8 లక్షల టన్నులుగా నమోదయ్యాయి.
ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తి కంపెనీగా ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ యేటా 13.78 కోట్ల టన్నుల గ్రే సిమెంట్ తయారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. సంస్థకు 23 ఇంటిగ్రేటెడ్ తయారీ యూనిట్లు, 29 గ్రైండింగ్ యూనిట్లు, ఒక క్లింకరైజేషన్ యూనిట్, ఎనిమిది బల్క్ ప్యాకేజింగ్ టెర్మినల్స్ ఉన్నాయి.




# 74 లక్షల వాట్సాప్ అకౌంట్లు బ్యాన్!

**వాషింగ్టన్, అక్టోబరు 2:** మెటా యాజమాన్యంలోని ప్రముఖ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ భారత్‌లో ఒక్క నెలలో ఏకంగా 74 లక్షల అకౌంట్లు బ్యాన్ చేసింది. ఐటి నిబంధనలకు అనుగుణంగా ఆగస్టు నెలలో 74 లక్షల ఖాతాలను నిషేధించినట్లు వాట్సాప్ తాజాగా విడుదల చేసిన ఇండియా నెలవారీ నివేదిక పేర్కొంది. ఆగస్టు నెలలో మొత్తం 74లక్షల ఖాతాలను బ్యాన్ చేయగా వీటిలో 35 లక్షల అకౌంట్లపై యూజర్ల నుంచి ఫిర్యాదులు రాకముందే ముందస్తుగా చర్యలు తీసుకున్నారు. సంబంధిత అకౌంట్లపై యూజర్ల నుంచి అందిన ఫిర్యాదులు, వాటిపై తీసుకున్న చర్యలతో పాటు ప్లాట్‌ఫామ్‌లో దుర్వినియగాన్ని అరికట్టడానికి వాట్సాప్ సొంతంగా తీసుకున్న నివారణ చర్యల వివరాలు 'యూజర్ల-సేఫ్టీ రిపోర్ట్'లో ఉన్నాయి. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 31 మధ్య మొత్తం 74,20,748 వాట్సాప్ ఖాతాలను బ్యాన్ చేశామని, వీటిలో 3,506,905 ఖాతాలపై యూజర్ల నుంచి ఫిర్యాదులు రాకపోయినా ముందుస్తుగా చర్యలు తీసుకున్నట్లు వాట్సాప్ తెలిపింది.వాట్సాప్ గత జూన్ నెలలోనూ 66 లక్షలకుపైగా అకౌంట్లను బ్యాన్ చేసింది. 2023 జూన్ 1 నుంచి 30వ తేదీ మధ్య మొత్తం 6,611,700 వాట్సాప్ అకౌంట్లను బ్యాన్ చేసింది. ఇందులో 2,434,200 అకౌంట్లను ఫిర్యాదులతో సంబంధం లేకుండా ముందస్తుగా నిషేధించింది.




# 'నేచురల్' గ్యాస్ ధరల తగ్గింపు

**ముంబై, అక్టోబరు 2:** సాంప్రదాయ పెట్రోడీజిల్ వినియోగం నుంచిగ్యాస్, ఎలక్ట్రిక్ ఆధారిత ఇంధన యూసేజ్‌కు మారాలని కేంద్రం భావిస్తోంది. ఇందుకు సంబంధించి పలు చర్యలు తీసుకుంటోంది. తాజాగా దేశీయంగా ఉత్పత్తి చేయబడిన హై-ప్రెజర్ హై టెంపరేచర్ నేచురల్ గ్యాస్ ధరలను తగ్గించింది. తన దేశీయ పైప్డ్ నేచురల్ గ్యాస్, కంప్రెస్డ్ నేచురల్ గ్యాస్ ధరలను తగ్గిస్తున్నట్లు మహానగర గ్యాస్ లిమిటెడ్ (ఎంజిఎల్) ప్రకటించింది. ఈ ధరలు అక్టోబరు 1 నుంచి అమల్లో వచ్చినట్లు తెలిపింది. అయితే చమురు మంత్రిత్వ శాఖ సహజవాయు ధరలు సవరించిన వెంటనే ఎంజిఎల్ రేట్లు తగ్గించడం విశేషం. ఎంజిఎల్ సర్క్యులర్ ప్రకారం, ముంబై సహా చుట్టుపక్కల ప్రాంతాల్లో జిఎన్‌జి ధర కిలోకు రూ.3, డొమెస్టిక్ పిఎన్‌జి 2 రూపాయల చొప్పున తగ్గింది. కాగా సవరించిన సిఎన్‌జి ధరలు 76/కెజి, పిఎన్‌జి ధర 47/ఎస్‌సిఎం చొప్పున అక్టోబరు 1 అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. తాజా తగ్గింపుతో ముంబైలో ప్రస్తుత పెట్రోల్ ధరలతో పోలిస్తే 50 శాతం, డీజిల్‌తోచూస్తే 20శాతం తక్కువకే సిఎన్‌జి లభిస్తోంది. వంటింట్లో వినియోగించే ఎల్‌పిజి కంటే పిఎన్‌జి చౌక ధరలో అందుబాటులో ఉన్నట్లు ఎంజిఎల్ తెలిపింది. పొదుపుకు తోడు భద్రత, విశ్వసనీయత, పర్యావరణ అనుకూలతలు మరో ప్లస్‌గా పేర్కొంది. కేంద్రం ధరల తగ్గింపును ఎంజిఎల్ స్వాగతించింది. సహజ వాయువ వినియోగాన్ని ఇది మరింత ప్రోత్సహిస్తుందని అంచనా వేసింది. త్వరలోనే ఈ తగ్గింపు ధరలు దేశం మొత్తానికి అందుబాటులోకి వస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.